20 . 08. 2025

VELTHURU TELUGU DAILY

# వెలుతురు

బుధవారం | రంగారెడ్డి , నల్లగొండ

సంపుటి :07 సంచిక : 84 , పేజీలు : 12 వెల:రూ.5/-

SIMULANEOUSLY PUBLISHED FROM TELANGANA | ANDHRA PRADESH

తెలుగు దిన పత్రిక

www.velthuru.com

velthuru Newspaper




## ఫోటో ఎన్నో జ్ఞాపకాలను గుర్తు చేస్తుంది ఎమ్మెల్యే పాయల్ శంకర్

**ఆదిలాబాద్ వెలుతురు ఆగస్టు 19:**
ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవ పురస్కరించుకొని ఆదిలాబాద్‌లో జిల్లా ఫోటో వీడియో గ్రాఫర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొని ఫోటోగ్రాఫర్ సృష్టికర్త లూయిస్ డాగ్యురే చిత్రపటానికి పుష్పాంజలి




## బెట్టింగ్ యాప్‌లకు ముక్కుతాడు

- ఆన్‌లైన్ గేమింగ్ బిల్లుకు కేబినేట్ ఆమోదం
- నేడు పార్లమెంట్‌ముందుకు బిల్లు వచ్చే అవకాశం
- కోటా-బురిడీలో గ్రీన్‌ఫీల్డ్ ఎయిర్‌పోర్ట్ నిర్మాణం
- కటక్-భువనేశ్వర్ 6 లేన్ల రింగ్ రోడ్డు నిర్మాణానికి ఓకే
- కేంద్ర కేబినేట్ పలు కీలక నిర్ణయాలు

**న్యూఢిల్లీ,ఆగస్ట్19( వెలుతురు):**
ఆన్‌లైన్ బెట్టింగ్‌ను అరికట్టే దిశగా కేంద్రం కీలక నిర్ణయం తీసుకుంది. ఆన్‌లైన్‌లో బెట్టింగ్‌ను నేరంగా పరిగణిస్తూ 'ఆన్‌లైన్ గేమింగ్ బిల్లు'ను తీసుకురాబోతోంది. దీనికి ప్రధాని మోదీ నేతృత్వంలో మంగళవారం జరిగిన మంత్రివర్గ సమావేశంలో ఆమోదముద్ర వేసినట్లు- సంబంధిత వర్గాలు పేర్కొన్నాయి. ఈ

## తెలుగు వాడిని ఉపరాష్ట్రపతిగా ఎన్నుకుందాం

- పార్టీలకతతీంగా ఎన్టీఆర్ స్ఫూర్తితో ఓటేద్దాం
- రాజ్యాంగ పరిరక్షణకు ఈ ఎన్నిక ఎంతో ముఖ్యం
- తెలుగు రాష్ట్రాల పార్టీల నేతలకు సిఎం రేవంత్ వినతి

**హైదరాబాద్, ఆగస్టు19(వెలుతురు):**
పార్టీలకు అతీతంగా తెలుగవాడైన జస్టిస్ బి.సుదర్శన్ రెడ్డిని ఉపరాష్ట్రపతిగా ఎన్నుకోవాలని సిఎం రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. ఆయనను కాంగ్రెస్ అభ్యర్థిగా ఎంపిక చేయలేదని, ఇండియా కూటమి అభ్యర్తిగా మాత్రమే ఎంపిక చేశారని అన్నారు. పివిని నంద్యాల నుంచి ఎన్నుకునే సమయంలో ఆనాడు ఎన్టీఆర్ ఏకగ్రీవ ఎన్నికకు పిలుపునిచ్చారని, ఆయన స్పూర్తితో మనమంతా తెలుగువాడైన సుదర్శన్ రెడ్డిని గెలిపించుకుందామని అన్నారు. దేశంలో రాజ్యాంగ వ్యవస్థలను ఎన్డీయే దుర్వినియోగం చేస్తోందని రేవంత్‌రెడ్డి విమర్శించారు. జూబ్లీహిల్స్‌లోని నివాసంలో ఏర్పాటు- చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రజాస్వామ్యాన్ని, ఎన్నికల వ్యవస్థలను ఎన్డీయే అపహాస్యం చేస్తోంది. రాజ్యాంగ రక్షణ కోసం పోరాడుతున్న కూటమి ఒక వైపు.. రాజ్యాంగాన్నే రద్దు చేయాలని చూస్తున్న కూటమి మరో వైపు. పీవీ నరసింహారావు తర్వాత తెలుగువాడిని కీలక పదవిలో కూర్చోబెట్టే అవకాశం మనకు వచ్చింది. తెలుగు రాష్ట్రాలకు చెందిన లోక్‌సభ, రాజ్యసభ సభ్యులు

### తెలంగాణ రైతులకు అన్యాయం చేయొద్దు

**తోణమే యూరియా కోటా విడుదల చేయండి**

**కేంద్రానికి సిఎం రేవంత్ రెడ్డి వినతి**



## టీటీడీ అన్నదాన సత్రంలో సామాన్య భక్తురాలిగా భోజనం చేసిన తెలంగాణ రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ



**తిరుపతి వెలుతురు ఆగస్టు 19:**
టీటీడీ అన్నదాన సత్రంలో సామాన్య భక్తురాలిగా భోజనం చేసిన తెలంగాణ రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి శ్రీమతి కొండా సురేఖ, అన్నదానానికి సంబంధించి పూర్తి వివరాలు అడిగి తెలుసుకున్న రాష్ట్ర మంత్రి. టీటీడీ తరహాలోనే తెలంగాణలోని యాదగిరిగుట్ట దేవస్థానంలో కూడా నిత్యాన్నదాన కార్యక్రమం చేపడుతున్నామని అక్కడి భక్తులకు తెలిపిన మంత్రి సురేఖ.

## విద్యా ఉద్యోగాల్లోనే రిజర్వేషన్లు

- రాజకీయ రిజర్వేషన్ల అవసరం లేదు
- ఉద్యోగులకు జీతాలు కూడా చెల్లించడం లేదు
- కాంగ్రెస్, బిఆర్ఎస్‌లకు బిజెపి ప్రత్యామ్నాయం
- వకారాబాద్ పర్యటనలో బిజెపి అధ్యక్షుడు రాంచంద్రరావు



## ఇండియా కూటమి పోటీ అభ్యర్థి

- ఉపరాష్ట్రపతి అభ్యర్థిగా జస్టిస్ బి. సుదర్శన్ రెడ్డి
- ఉదయం సమావేశమై ఖరారు చేసిన విపక్ష నేతలు



**న్యూఢిల్లీ, ఆగస్ట్19(వెలుతురు):**
ఉప రాష్ట్రపతి ఎన్నికల్లో తమ అభ్యర్థిని పోటీకి నిలపాలని ఇండియా కూటమి నిర్ణయించింది. ఈ మేరకు ఉప రాష్ట్రపతి అభ్యర్థిగా తెలంగాణకు చెందిన విశ్రాంత జస్టిస్ బి. సుదర్శన్‌రెడ్డి పేరును ఇండియా కూటమి మంగళవారం ఖరారు చేసింది. జస్టిస్ బి. సుదర్శన్‌రెడ్డి.. గతంలో సుప్రీంకోర్టు న్యాయమూర్తిగా పని చేశారు. 2007

## 40 అంతస్థుల భారీ రాకెట్ నిర్మాణం

- ఇస్రో ఛైర్మన్ నారాయణన్ వెల్లడి


**హైదరాబాద్,ఆగస్టు19( వెలుతురు):**



భారత అంతరిక్ష పరిశోధన సంస్థ ఇస్రో కీలక ముందడుగు వేసేందుకు సన్నాహాలు చేస్తోంది. ఏకంగా 40 అంతస్తుల భవనమంత భారీ రాకెట్ నిర్మించే పనిలో నిమగ్నమైనట్లు- ఆ సంస్థ ఛైర్మన్ వి.నారాయణన్ వెల్లడించారు. హైదరాబాద్‌లోని ఉస్మానియా విశ్వవిద్యాలయ స్నాతకోత్సవం లో ఆయన

## ప్రధానితో చైనా విదేశాంగ మంత్రి వాంగ్ యీ భేటీ

- ఇరు దేశాల మధ్య సంబంధాలపై చర్చ
- సానుకూల సమావేశంగా ప్రధాని మోడీ వెల్లడి



## భవిష్యత్ అంతా హార్టికల్చర్‌దే

- శ్రమిస్తే ఐటి రంగంకన్నా మిన్నగా ఉద్యోగాలు
- వ్యవసాయశాఖమంత్రి తుమ్మల నాగేశ్వరరావు



**హైదరాబాద్, ఆగస్టు19( వెలుతురు):**
కొండా లక్ష్మణ్ బాపూజీ హార్టికల్చర్ యూనివర్సిటీలో అక్షయ డైనింగ్ హాలును మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ప్రారంభించారు. భారతదేశంలోనే అన్ని సౌకర్యాలతో హార్టికల్చర్ యూనివర్సిటీని ఏర్పాటు- చేయడానికి ప్రయత్నం చేస్తున్నామని అన్నారు. మిగతా అన్ని రంగాల కంటే

## మహిళా భద్రతపై కేంద్రం ప్రత్యేక దృష్టి

- రూ.2,840 కోట్ల నిర్భయ నిధితో ప్రత్యేక సౌకర్యాల కల్పన
- మెట్రో నగరాల్లో 33వేల సీసీటీవీలు, పింక్ టాయిలెట్లు, కౌన్సెలింగ్ సెంటర్ల ఏర్పాటు
- హై సెక్యూరిటీ జైళ్ల నిర్మాణంతోపాటు పేద ఖైదీలకు సహాయ పథకాలను అమలు
- మానవ అక్రమ రవాణ నిరోధించేందుకు విదేశాలతో అంతర్జాతీయ ఒప్పందాలు
- కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ వెల్లడి
- మహిళా భద్రతపై కేంద్ర అధికారులతో బండి సంజయ్ సమీక్ష



**న్యూఢిల్లీ వెలుతురు ఆగస్టు 19:**
ఢిల్లీ, ముంబై, చెన్నై, హైదరాబాద్, బెంగళూరుసహా 8 నగరాల్లో సేఫ్ సిటీ ప్రాజెక్టు కింద మహిళల భద్రత కోసం పలు సౌకర్యాలను కల్పిస్తున్నట్లు కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ తెలిపారు. ఈ ప్రాజెక్టు కింద ఆయా రాష్ట్రాల్లో 33 వేల సీసీటీవీల ఏర్పాటుతోపాటు పింక్ టాయిలెట్లు, మహిళా పెట్రోల్ యూనిట్లు, కౌన్సిలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నట్లు పేర్కొన్నారు. అందుకోసం నిర్భయ నిధి కింద రూ.2,840 కోట్లను ఖర్చు చేస్తున్నట్లు చెప్పారు. వచ్చే ఏడాది మార్చ్ నాటికి ఆయా సౌకర్యాలన్నింటినీ కల్పించాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలిపారు. మంగళవారం రోజున న్యూఢిల్లీలోని నార్త్ బ్లాక్ లో మహిళా భద్రతా విభాగం అధికారులతో

## బీసీ పట్ల కాంగ్రెస్‌కు చిత్తశుద్ధి తేటతెల్లమైంది...

- ఉప రాష్ట్రపతి అభ్యర్థిగా కనీసం ఒక బీసీ అభ్యర్థిని కూడా రెఫర్ చేయలేని దుస్థితిలో కాంగ్రెస్ పార్టీ
- బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాసం వెంకటేశ్వర్లు...



## తెలంగాణ కోటా యూరియాను ఇవ్వండి

- రైతులను ఇబ్బందులు పడకుండా చూడండి
- బిజెపి, బిఆర్ఎస్ కుట్రలు మానితే మంచిది
- పిసిసి చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్

**హైదరాబాద్,ఆగస్టు19( వెలుతురు):**



తెలంగాణ రాష్ట్రానికి రావాల్సిన యూరియా ఇవ్వకుండా కేంద్రం దోబూచులాడుతోందని టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ మండిపడ్డారు. తద్వారా తెలంగాణ రాష్ట్రాన్ని బద్నాం చేసే ప్రయత్నం కేంద్రం ప్రభుత్వం చేస్తుందని విమర్శించారు. తెలంగాణకు రావాల్సిన యూరియా వాటాపై హైదరాబాద్‌లోని గాంధీ భవన్ వేదికగా టీ-పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ విలేకర్లతో మాట్లాడుతూ.. కాంగ్రెస్ పాలిత రాష్ట్రాలపై కేంద్రం సవితి తల్లిలా వ్యవహరిస్తోందంటూ ఆరోపించారు. తెలంగాణకు రావాల్సిన

## పేదరిక నిర్మూలనే పి-4 లక్ష్యం

- సమాజానికి తిరిగి ఇవ్వాలన్నదే ఆకాంక్ష
- గివ్ బ్యాక్ అన్నది సమాజ నినాదం కావాలి
- ఎదిగిన వారు పేదలను పైకి తీసుకురావాలన్న కార్యక్రమం ఇది
- మంగళగిరిలో పి-4 కార్యక్రమాన్నిప్రారంభించిన సిఎం చంద్రబాబు



**అమరావతి,ఆగస్టు19( వెలుతురు):**



పేదరికాన్ని సమూలంగా, శాశ్వతంగా నిర్మూలించాలనే బలమైన లక్ష్యంతో పీ4 విధానానికి రాష్ట్ర ప్రభుత్వం రూపకల్పన చేసిందని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. పీ4ను ఏపీ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకుంది. తొలిదశలో 15 లక్షల బంగారు కుటుంబాల

## ఫోటో ఎన్నో జ్ఞాపకాలను గుర్తు చేస్తుంది ఎమ్మెల్యే పాయల్ శంకర్

ఘటించారు. అనంతరం ఉత్తమ ఫోటోగ్రాఫర్లకు బహుమతులు అందజేశారు. మెగా రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఫోటోగ్రాఫర్లు తీసే చిత్రాలు పదిలంగా నిలిచిపోతాయని, ఎప్పటికీ గుర్తుండిపోయేలా, అందంగా కనిపించేలా వీడియోలు తీయడం వారికే సాధ్యమని అన్నారు. సంఘం అభివృద్ధికి తనవంతు కృషి చేస్తానని పేర్కొన్నారు.. కార్యక్రమంలో ఫోటో వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు మహేష్, విజయ్ కుమార్, జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు దొడ అశోక్, హరికృష్ణ, ఉపాధ్యక్షుడు ప్రవీణ్, జిల్లా గౌరవ సలహదారులు అనిల్ దేశ్పాండే, గౌరవ అధ్యక్షుడు మురళీధర్, కోశాధికారి సంతోష్, విశాల్ తదితరులు పాల్గొన్నారు.

# ఇండియా కూటమి పోటీ అభ్యర్థి

నుంచి 2011 మధ్య సుప్రీంకోర్టు న్యాయమూర్తిగా జస్టిస్ బి. సుదర్శన్ రెడ్డి విధులు నిర్వహించారు. ఆ తర్వాత గోవా లోకాయుక్తగా సైతం ఆయన పని చేశారు. జస్టిస్ సుదర్శన్ రెడ్డి స్వస్థలం తెలంగాణలోని రంగారెడ్డి జిల్లా ఆకుల మైలారం గ్రామం. ఉప రాష్ట్రపతి ఎన్నిక ఏకగ్రీవం చేయాలని మోదీ ప్రభుత్వంలోని పలువురు కేంద్ర మంత్రులు పిలుపునివ్వగా, ఇండియా కూటమి నీళ్లు చల్లింది. ఆ క్రమంలో ఉపరాష్ట్రపతి అభ్యర్థిగా సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ బి సుదర్శన్ రెడ్డి పేరును తెరపైకి తీసుకువచ్చింది. ఉప రాష్ట్రపతి ఎన్నికల్లో దక్షిణాదికి ప్రాతినిధ్యం కల్పిస్తున్నట్లు సీపీ రాధాకృష్ణన్‌ను తమ అభ్యర్థిగా బీజేపీ ఇప్పటికే ప్రకటించింది. ఇండియా కూటమి సైతం ఈ ఎన్నికల్లో తమ అభ్యర్థిగా దక్షిణాదికి చెందిన వ్యక్తినే ఎంపిక చేయాలని భావించింది. అందులోభాగంగా తెలంగాణకు చెందిన జస్టిస్ బి సుదర్శన్ రెడ్డి పేరును ఎవరూ ఊహించని విధంగా తెరపైకి తీసుకు వచ్చింది. మంగళవారం న్యూఢిల్లీలో ఇండియా కూటమిలోని భాగస్వామ్య పక్షాల పార్టీల నేతలు సమావేశమయ్యారు. ఈ ఎన్నికల్లో అభ్యర్థిని నిలపాలని కీలక నిర్ణయం తీసుకున్నారు. మరోవైపు ఇండియా కూటమి నుంచి డీఎంకే ఎంపీ తిరుచ్చి శివను రంగంలోకి దింపుతారంటూ ఊహాగానాలు ఊపందుకున్నాయి. ఉప రాష్ట్రపతి పదవికి జగదీప్ దన్‌ఖడ్ అకస్మాతుగా రాజీనామా చేశారు. అనారోగ్య కారణంగానే తాను ఈ పదవి నుంచి తప్పుకుంటున్నట్లు- ఆయన ప్రకటించారు. కానీ ఆయనకు ఇంకా రెండేళ్లకు పైగా పదవి కాలం ఉన్నప్పటికీ ఎందుకు రాజీనామా చేశారంటూ మోదీ ప్రభుత్వంపై ఇండియా కూటమిలోని పలు రాజకీయ పార్టీల నేతలు విమర్శలు సంధించారు. ఇక జగదీప్ దన్‌ఖడ్ రాజీనామా చేయడంతో ఆ పదవికి ఎన్నిక అనివార్యమైంది. ఇక ఎన్డీయే కూటమి అభ్యర్థిగా బరిలో దిగుతారంటూ.. పలువురి పేర్లు తెరపైకి వచ్చాయి. అయినా చివరకు ఆ పదవి ప్రస్తుత మహారాష్ట్ర గవర్నర్ సీపీ రాధాకృష్ణన్ వరించింది. దీంతో ఆయన ఉప రాష్ట్రపతి పదవికి నామినేషన్ దాఖలు చేయనున్నారు. అయితే ప్రభుత్వంలో అత్యున్నత స్థాయి పదవులకు వివిధ రాష్ట్రాల గవర్నర్లను ఎన్డీయే ఎంపిక చేస్తున్న సంగతి తెలిసిందే. ఇప్పటికే రాష్ట్రపతిగా ద్రౌపది ముర్మతోపాటు- ఇటీవల ఉప రాష్ట్రపతి పదవికి రాజీనామా చేసిన జగదీప్ దన్‌ఖన్ సైతం ఈ పదవి చేపట్టేముందు గవర్నర్‌గా విధులు నిర్వహించిన సంగతి తెలిసిందే. అలాగే సీపీ రాధాకృష్ణను సైతం మహారాష్ట్ర గవర్నర్ పదవి నుంచి ఉప రాష్ట్రపతి అభ్యర్థిగా ఎంపిక చేశారు. ఈ క్రమంలో దక్షిణ్యాదికే చెందిన మాజీ సుప్రీం న్యాయమూర్తి జస్టిస్ బి. సుదర్శన్ రెడ్డిని ఎంపిక చేయడం ద్వారా ఇండియా కూటమి అధికారెన్‌డిఎకు షాక్ ఇచ్చింది.

# 40 అంతస్థుల భారీ రాకెట్ నిర్మాణం

మాట్లాడుతూ ఈ విషయాన్ని వెల్లడించారు. ఈ ఏడాది నావిక్ ఉపగ్రహం, ఎన్1 రాకెట్ ప్రయోగం, అమెరికాకు చెందిన 6,500 కిలోల బరువైన కమ్యునికేషన్ శాటిలైట్‌ను కక్ష్యలోకి చేర్చడం వంటి ప్రాజెక్టులు చేపట్టనుందన్నారు. అబ్దుల్ కలామ్ జీ తయారు చేసిన తొలిరాకెట్ 17 టన్నుల లిఫ్టఆఫ్ బరువుతో.. 35 కిలోల ఉపగ్రహాన్ని దిగువ భూకక్ష్యకు చేర్చింది. కానీ, నేడు 75,000 కిలోల బరువైన పేలోడ్‌ను దిగువ భూకక్ష్యకు చేర్చడంపై పనిచేస్తున్నాం. అందుకు అవసరమైన రాకెట్ 40 అంతస్తుల భవనం అంత ఎత్తు ఉంటుందని పేర్కొన్నారు. ప్రస్తుతం భారత్‌కు కక్ష్యలో 55 ఉపగ్రహాలు ఉన్నాయని చెప్పారు. వచ్చే మూడు లేదా నాలుగేళ్లలో వీటి సంఖ్య మూడు లేదా నాలుగు రెట్లు- పెరగనుందన్నారు. ఇస్రో ప్రస్తుతం టెక్నాలజీ డెమానిస్ట్రేషన్ శాటిలైట్ (టీడీఎస్), నౌకాదళం కోసం సిద్ధం చేసిన జీశాట్-7ఆర్ ప్రయోగించనుంది. ఇది ఇప్పటికే కక్ష్యలో ఉన్న జీశాట్-7 (రుక్మిణి) స్థానాన్ని భర్తీ చేయనుంది. ఉస్మానియాలో జరిగిన స్నాతకోత్సవంలో నారాయణన్‌కు గౌరవ డాక్టరేట్‌ను అందజేశారు. భారత అంతరిక్ష కార్యక్రమానికి ఆయన చేసిన సేవలకు గాను ఈ పురస్కారం లభించింది. రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ చేతుల మీదుగా దీనిని అందుకొన్నారు.

## ప్రధానితో చైనా విదేశాంగ మంత్రి వాంగ్ యీ భేటీ

**న్యూఢిల్లీ,ఆగస్టు19( వెలుతురు):**
భారత్-చైనా సంబంధాలలో ఒక ఆసక్తికర పరిణామం చోటుచేసుకుంది. భారత్, చైనా మధ్య సంబంధాలు స్థిరమైన పురోగతిని సాధించాయని ప్రధాని నరేంద్ర మోదీ తెలిపారు. గత ఏడాది రష్యాలోని కజాన్‌లో చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్‌తో తన భేటీ- అనంతరం పరిస్థితుల్లో సానుకూల మార్పు వచ్చిందన్నారు. భారత పర్యటనలో ఉన్న చైనా విదేశాంగశాఖ మంత్రి వాంగ్ యీ మంగళవారం ప్రధాని మోదీతో భేటీ- అయ్యారు. అనంతరం ప్రధాని ఈ మేరకు ట్వీట్ చేశారు.వాంగ్ యీని కలవడం ఆనందంగా ఉంది. గతేడాది కజాన్‌లో జిన్‌పింగ్‌తో సమావేశమైనప్పటినుంచి.. ఇరుదేశాల సంబంధాలు స్థిరమైన పురోగతిని సాధించాయి. పరస్పర ప్రయోజనాలు, సున్నిత అంశాలను గౌరవించడం ద్వారా ఇది సాధ్యమైంది. చైనాలోని తియాంజిన్‌లో నిర్వహించనున్న 'షాంఘై సహకార సంస్థ' శిఖరాగ్ర సదస్సు సమయంలో జిన్‌పింగ్‌తో సమావేశం కోసం ఎదురు చూస్తున్నాను. భారత్, చైనాల మధ్య స్థిరమైన, నిర్మాణాత్మక సంబంధాలు.. ప్రాంతీయ, ప్రపంచ శాంతికి, అభివృద్ధికి దోహదపడతాయని ప్రధాని మోదీ'ఎక్స్' వేదికగా పేర్కొన్నారు. రెండు రోజుల భారత పర్యటనలో భాగంగా భారత విదేశాంగశాఖ మంత్రి జైశంకర్, జాతీయ భద్రతా సలహాదారు అజిత్ దొభాల్ తదితరులతో వాంగ్ యీ సమావేశమైన విషయం తెలిసిందే. పరస్పర గౌరవం, సున్నితత్వం, ప్రయోజనాల ఆధారంగా ఇరుదేశాల సంబంధాలు ముందుకు సాగాలని జైశంకర్ ఆకాంక్షించారు. చైనాలో ఆగస్టు 31, సెప్టెంబర్ 1వ తేదీల్లో జరిగే ఎస్‌సీవో సదస్సుకు ప్రధాని మోదీ హాజరవుతున్నారని అజిత్ దొభాల్ అధికారికంగా ప్రకటించారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తన అధికారిక నివాసం 7 లోక్ కల్యాణ్ మార్గ్‌లో చైనా విదేశాంగ మంత్రి వాంగ్ యీని సాదరంగా ఆహ్వానించారు. ఇది కేవలం ఒక సాధారణ టీ- సమావేశం మాత్రమే కాదు. అత్యంత కీలకమైన దౌత్య సమావేశమని చెప్పవచ్చు. రెండు దేశాల మధ్య గత కొన్ని సంవత్సరాలుగా కొనసాగుతున్న ఉద్రిక్తతల నేపథ్యంలో ఈ భేటీ-కి చాలా ప్రాధాన్యం సంతరించుకుంది. ప్రధానంగా 2020లో లడఖ్ గాల్వాన్ లోయ వద్ద జరిగిన ఘర్షణ తర్వాత భారత్-చైనా సంబంధాలు మరింత ఉద్రిక్తంగా మారాయి. అలాంటి సమయంలో ఇద్దరు ప్రముఖ నేతలు ఒకే టేబుల్ వద్ద కలవడం ఆసక్తికరంగా మారింది. వాంగ్ యీ మూడు రోజుల పర్యటన కోసం భారత్ వచ్చారు. ఇది భారత్-చైనా సంబంధాలలో పురోగతి సాధించే విషయమని చెప్పొచ్చు. ఈ సమావేశం సైనిక, దౌత్యపరమైన చర్చలను ముందుకు తీసుకెళ్లడం పై దృష్టి సారించింది. 2020 నుంచి రెండు వైపులా లైన్ ఆఫ్ యాక్చువల్ కంట్రోల్ వెంబడి ఉద్రిక్తతలను తగ్గించడానికి ఇరు దేశాలు కష్టపడుతున్నాయి. మోదీ, వాంగ్ యీ ఈ సమ్మిట్ కోసం ఎజెండాను నిర్ణయించనున్నారు. దీంతోపాటు- రెండు దేశాల మధ్య సహకారాన్ని ఎలా బలోపేతం చేయడం, ఇటీ-వలి ద్వైపాక్షిక సంబంధాల గురించి కూడా చర్చించే అవకాశం ఉంది. ఉద్రిక్తతలను తగ్గించడానికి, సంబంధాలను బలోపేతం చేయడానికి నిర్ణయాలు తీసుకునే అవకాశం ఉంది.

# కలచివేస్తున్న వరుస ఘటనలు

**- నగరంలో శాంతిభద్రతలపై కెటిఆర్ ఆందోళన**

**హైదరాబాద్,ఆగస్ట్19( వెలుతురు):**



హైదరాబాద్‌లో శాంతిభద్రతలపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆందోళన వ్యక్తం చేశారు. కేవలం వారం రోజుల్లోనే రెండు పెద్ద సంఘటనలు చోటు- చేసుకోవడం పట్ల ధ్వజమెత్తారు. పగటిపూట నగరంలోని జ్యువెలరీ షాపులో గన్‌పాయింట్ దోపిడీ జరగడం, కూకట్‌పల్లిలో 12 ఏండ్ల బాలికను దారుణంగా హత్య చేయడం ప్రజలలో భయాందోళనలు కలిగించాయన్నారు. కాంగ్రెస్ పాలనలో ప్రజా భద్రతకు ముప్పు పొంచి ఉందని.. శాంతిభద్రతలపై ప్రభుత్వం కనీస దృష్టి సారించడం లేదంటూ మండిపడ్డారు. సమర్థవంతమైన తెలంగాణ పోలీసులను రాజకీయ కక్ష సాధింపులకు వాడుకోవడం వల్లే ఈ దుస్థితి వచ్చిందని విమర్శించారు. ప్రజలకు భద్రత కావాలి కానీ భయం కాదన్నారు.

## తెలుగు వాడిని ఉపరాష్ట్రపతిగా ఎన్నుకుందాం

ఏకతాటి మీదకు రావాలి. తెదేపా, వైకాపా, భారత రాష్ట్ర సమితి, ఎంఐఎం సహా అన్ని పార్టీలు.. ఇండియా కూటమి ఉప రాష్ట్రపతి అభ్యర్థి జస్టిస్ సుదర్శన్‌రెడ్డికి మద్దతు తెలపాలి. చంద్రబాబు, కేసీఆర్, జగన్, పవన్ కల్యాణ్‌కు విజ్ఞప్తి చేస్తున్నా. రాజకీయాలకు అతీతంగా తెలుగు రాష్ట్రాల నేతలంతా కలిసి రావాలి. ఆనాడు ప్రధాని పీవీ నరసింహారావుకు ఎన్టీఆర్ మద్దతు ఇచ్చారు. నంద్యాల ఉప ఎన్నికలో పీవీపై పోటీ- పెట్టకుండా గెలిపించారు. తెలుగువాడు అత్యున్నత స్థానంలో ఉండాలనే భావనతో సహకరించారు. ఇప్పుడు మరోసారి తెలుగు నేతలంతా ఎన్టీఆర్ స్ఫూర్తితో సహకరించాలి. జస్టిస్ సుదర్శన్‌రెడ్డి రైతు కుటుంబం నుంచి వచ్చారు. న్యాయమూర్తిగా, లోకాయుక్తగా దేశానికి సేవలందించారని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. పార్టీలకతీతంగా జస్టిస్ సుదర్శన్ రెడ్డిని ఉపరాష్ట్రపతిగా గెలిపించాలని పిలుపునిచ్చారు. జస్టిస్ సుదర్శన్ రెడ్డిని ఇండియా కూటమి ఉపరాష్ట్రపతి అభ్యర్థిగా ప్రకటించడం తెలంగాణ ప్రజలకు గర్వ కారణమని అన్నారు. కేసీఆర్, చంద్రబాబు, జగన్, ఒవైసీ ఒకే మాటపై నిలబడి పార్టీలకతీతంగా జస్టిస్ సుదర్శన్ రెడ్డిని గెలిపించాలని పిలుపునిచ్చారు. దేశంలో రాజ్యాంగాన్ని మార్చే కుట్ర జరుగుతోందని.. ఓట్ల చోరీతో దేశాన్ని పరిపాలించాలని చూస్తున్నారని అన్నారు సీఎం రేవంత్. రాజ్యాంగాన్ని రక్షించడం అందరి బాధ్యత అని.. రాజ్యాంగ సంస్థలను రక్షించుకోవడం ఇప్పుడు అవసరమని అన్నారు. రాజ్యాంగాన్ని రద్దు చేయాలని చేస్తున్నవారిని ఓడించాలని.. రైతు కుటుంబంలో జన్మించిన సుదర్శన్ రెడ్డిని గెలిపించాలని అన్నారు. రాజ్యాంగాన్ని రక్షించడమే కాకుండా.. రాజ్యాంగ నిపుణుడిగా సుదర్శన్ రెడ్డికి పేరు ఉందని అన్నారు. జస్టిస్ సుదర్శన్ రెడ్డిని ఉపరాష్ట్రపతి అభ్యర్థిగా ప్రకటించినందుకు ఇండియా కూటమికి తెలంగాణ తరపున ధన్యవాదాలు తెలుపుతున్నానని అన్నారు సీఎం రేవంత్. తెలుగు రాష్ట్రాల ఎంపీలంతా ఒకతాటిపైకి వచ్చి సుదర్శన్ రెడ్డిని గెలిపించాలని సీఎం రేవంత్ పిలుపునిచ్చారు. మీడియా సమావేశంలో మంత్రులు భట్టి, శ్రీధర్ బాబు, పొంగులేటి, పొన్నం ప్రభాకర్, పిసిసి చీఫ్ మహేశ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ రైతులకు అన్యాయం చేయొద్దు

తెలంగాణ రైతాంగానికి అవసరం మేరకు యూరియాను తక్షణం సరఫరా చేయాలని కేంద్ర ప్రభుత్వన్ని సీఎం రేవంత్ రెడ్డి కోరారు. తెలంగాణపై వివక్ష చూపించొద్దని అన్నారు. కేటాయించిన వాటా మేరకు రాష్ట్రానికి యూరియా సరఫరా చేయకపోవడంతో తలెత్తుతున్న సమస్యలను తెలంగాణ కాంగ్రెస్ ఎంపీలు కేంద్ర మంత్రులకు వివరించిన విషయాన్ని సీఎం గుర్తు చేశారు. ప్రస్తుత ఖరీఫ్ సీజన్‌లో తెలంగాణ రాష్ట్రానికి 8.30 లక్షల మెట్రిక్ టన్నుల యూరియాను కేటాయించినప్పటికీ, ఇప్పటివరకు 5.32 లక్షల మెట్రిక్ టన్నులు మాత్రమే సరఫరా చేయడం వల్ల ఇబ్బందులు రైతాంగానికి తలెత్తాయని పేర్కొన్నారు. ఈ విషయంలో పార్లమెంట్ సభ్యులు కేంద్ర ఎరువులు, రసాయనాల శాఖ మంత్రి జేపీ నడ్డాకి సమర్పించిన వినతిపత్రంలో పేర్కొన్నారు. యూరియా సరఫరా విషయంలో సీఎం రేవంత్ స్వయంగా కేంద్ర మంత్రికి వివరించడమే కాకుండా రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పలు దఫాలుగా లేఖలు రాసిన విషయాన్ని ప్రస్తావించారు. కానీ రాష్ట్ర అవసరాల మేరకు యూరియా సరఫరా చేయకుండా కేంద్రం వివక్ష చూపుతోందని అన్నారు. రైతుల సమస్యలపై పార్లమెంట్ వేదికగా ఎంపీలు ఆందోళన సాగిస్తున్నప్పటికీ కోటా మేరకు యూరియా విడుదల చేయకుండా నిర్లక్ష్యం ప్రదర్శిస్తున్నారని ఆక్షేపించారు. అవసరమైన మేరకు తక్షణం యూరియా సరఫరా చేయాలని సీఎం రేవంత్ రెడ్డి కోరారు.

## బెట్టింగ్ యాప్‌లకు ముకుతాడు

బిల్లును బుధవారం లోక్‌సభలో ప్రవేశపెట్టే అవకాశం ఉంది. ప్రధాని మోడీ అధ్యక్షతన మంగళవారం ఢిల్లీలో కేంద్ర కేబినెట్ భేటీ- అయ్యింది. ఈ సమావేశంలో పలు కీలక నిర్ణయాలకు మంత్రి మండలి ఆమోద ముద్ర వేసింది. భేటీ- అనంతరం కేబినెట్ నిర్ణయాలను మంత్రి అశ్వినీ వైష్ణవ్ మీడియాకు వెల్లడించారు. ఆన్ లైన్ బెట్టింగ్‌ను ఇకపై తీవ్ర నేరంగా పరిగణించాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించింది. డిజిటల్ ప్లాట్‌ఫామ్స్ వేదికగా బెట్టింగ్‌కు పాల్పడితే శిక్ష తప్పదని, భారీ జరిమానాలు విధించే విధంగా ఆన్ లైన్ గేమింగ్ బిల్లును రూపొందించినట్లు- కేంద్రం తెలిపింది. ఇకపై ఆన్ లైన్ గేమింగ్ ఫ్లాట్‌ఫామ్స్‌పై కేంద్రమే నేరుగా నిఘా పెట్టనుంది. ఆన్ లైన్ బెట్టింగ్ యాప్స్, వెబ్‌సైట్స్ ఆగడాలకు మన దేశంలో వందల మంది ప్రాణాలు కోల్పోయారు. చేపకు గాలం వేసినట్టు- కొత్త కస్టమర్లకు మొదట్లో రూ. వందకు రూ. రెండొందలు.. రూ. వెయ్యికి రెండు వేలు, మూడు వేలు ఇస్తూ మెల్లిగా ఊబిలోకి లాగుతున్నారు. ఈజీ మనీ కోసం అత్యాశతో కొందరు, వ్యసనాల బారిన పడి ఇంకొందరు.. పగలు, రాత్రి తేడా లేకుండా 24 గంటలు మునిగి తేలుతున్నారు. గతంలో ఈ వ్యసనం కొంతమంది యువత వరకే పరిమితమవగా..ఇప్పుడది ప్రభుత్వ ఉద్యోగులు, పోలీసులు, సాఫ్ట్వేర్ ఇంజినీర్లు, బ్యాంకర్లు..అనే తేడా లేకుండా ప్రతి రంగానికి చేరింది. ప్రతి వంద మందిలో దాదాపు 95 శాతం మంది చేతులు కాల్చుకుని, ఆర్థికంగా చితికిపోతున్నారు. డబ్బుల కోసం కొందరు అడ్డదారి తొక్కుతుండగా.. అవమానంగా భావించేవారు తమ ప్రాణాలతోపాటు కుటుంబ సభ్యుల ప్రాణాలు బలి తీసుకుంటున్నారు. కేంద్ర ప్రభుత్వం ఇకపై ఈ ఆన్ లైన్ బెట్టింగ్ ఆగడాలకు అడ్డుకట్ట వేయడమే లక్ష్యంగా ఆన్ లైన్ గేమింగ్ బిల్లుకు ఆమోదం తెలిపింది. ఏదైనా పెద్ద ఘటన.. లేదంటే కుటుంబ సభ్యులు వీటి బారినపడి బలైన చోట మాత్రమే ఫిర్యాదు ఆధారంగా పోలీసులు స్పందిస్తున్నారు. లేదంటే ఇది తమ పనికాదన్నట్టు- లైట్ తీసుకుంటు-న్నారనే విమర్శలున్నాయి. పలువురు సినీ, క్రీడా ప్రముఖులు ఈ యాప్‌లను ప్రమోట్ చేసినందుకు దర్యాప్తు సంస్థల నుంచి విచారణ ఎదుర్కొంటున్నారు. ఇప్పటికే పలు రాష్ట్రాల్లో ఈ యాప్స్‌పై నిషేధం ఉంది. అయిన ప్పటికీ నిఘా వ్యవస్థల కళ్లుగప్పి కొందరు వీటిని వినియోగిస్తున్నారు. ఈ నేపథ్యంలో బెట్టింగ్ యాప్స్‌పై చర్యలకు కేంద్రం సిద్ధమైనట్లు- తెలుస్తోంది. ఇకపోతే రాజస్థాన్‌లోని కోటా- బుందిలో రూ.1507 కోట్లతో కొత్త విమానాశ్రయ నిర్మాణానికి కేబినేట్ ఆమోదం తెలిపింది. రూ.8307.74 కోట్లతో హైబ్రిడ్ యాన్యుటీ- మోడ్‌లో భువనేశ్వర్ బైపాస్ నిర్మించేందుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది.రాజస్థాన్‌లోని కోటా-బురిడీలో గ్రీన్‌ఫీల్డ్ ఎయిర్‌పోర్ట్ నిర్మాణానికి కేంద్ర కేబినెట్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. కోటా ఎయిర్‌పోర్ట్‌కు 440.06 హెక్టార్ల భూమి, రూ.1507 కోట్ల మంజూరుకు మంత్రి మండలి ఆమోదం తెలిపింది. అలాగే.. ఒడిశాలో కటక్-భువనేశ్వర్ 6 లేన్ల రింగ్ రోడ్డు నిర్మాణానికి కేబినెట్ ఆమోద ముద్ర వేసింది. రూ.8307 కోట్ల వ్యయంతో భువనేశ్వర్ రింగ్‌రోడ్డు నిర్మాణం చేపట్టానున్నారు. కోట-బుంది గ్రీన్ ఫీల్డ్ విమానాశ్రయాన్ని రూ.1507.00 కోట్ల అంచనా వ్యయంతో అభివృద్ధి చేయడానికి ఎయిర్‌పోర్ట్స్ అథారిటీ- ఆఫ్ ఇండియా చేసిన ప్రతిపాదనను కేబినెట్ ఆమోదించిందని తెలిపారు. భారీగా పెరిగిన వాహనాల రద్దీని క్రమబద్ధీకరించడానికి ఒడిశాలో కటక్-భువనేశ్వర్ మధ్య 6 లేన్ల రింగ్ రోడ్డు నిర్మాణానికి కేబినెట్ అప్రూవల్ తెలిపిందన్నారు. ఈ ప్రాజెక్ట్ కటక్, భువనేశ్వర్, ఖోర్ధా నగరాల నుండి ట్రాఫిక్‌ను మళ్లించడం ద్వారా ఒడిశా, ఇతర తూర్పు రాష్ట్రాలకు గణనీయమైన ప్రయోజనాన్ని అందిస్తుందని తెలిపారు. ఈ ప్రాజెక్ట్ సరుకు రవాణా సామర్థ్యాన్ని మరింత పెంచుతుందని.. అలాగే ఈ ప్రాంతంలో సామాజిక-ఆర్థిక వృద్ధిని పెంచుతుందని పేర్కొన్నారు.

## విద్యా ఉద్యోగాల్లోనే రిజర్వేషన్లు

**వికారాబాద్, ఆగస్టు19( వెలుతురు):**
కాంగ్రెస్ ప్రభుత్వం ఉద్యోగులను సైతం మోసం చేస్తోందని బీజేపీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్ రావు ఆరోపించారు. రాబోయే ఏ ఎన్నికలు అయినా బీజేపీ అభ్యర్థులే గెలుస్తారని ధీమా వ్యక్తం చేశారు. మంగళవారం వికారాబాద్ జిల్లాలో పర్యటించారు. బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడుగా ఎన్నికైన తర్వాత మొదటిసారి వికారాబాద్ జిల్లాకు రాంచందర్ రావు వచ్చారు. జిల్లా పార్టీ అధ్యక్షులు రాజశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో రాంచందర్ రావుకు ఘనస్వాగతం పలికారు. ఆయనను బీజేపీ శ్రేణులు గజమాలతో సన్మానించారు. తేజ ఫంక్షన్ హాల్లో కార్యకర్తల సమావేశంలో పాల్గొని రాంచందర్ రావు ప్రసంగించారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ రెండు పార్టీలు ప్రజలను మోసం చేశాయని రాంచందర్ రావు ధ్వజమెత్తారు. విద్య, ఉద్యోగాల్లో మాత్రమే రిజర్వేషన్లు ఉండాలని.. రాజకీయాల్లో అవసరం లేదని అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42శాతం రిజర్వేషన్లు ఇవ్వాలన్న చిత్తశుద్ధి కాంగ్రెస్ పార్టీకి లేదని... నిజంగా చిత్తశుద్ధి ఉంటే, బీసీల జాబితాలో ముస్లింలను ఎందుకు చేరుస్తున్నారని అన్నారు. బీసీలకు ఇప్పటికే బీసీ-బీ, బీసీ-ఈ, ఈబీసీ కింద రిజర్వేషన్లు అమలులో ఉన్నాయని... రిజర్వేషన్లు విద్య, ఉద్యోగాల్లో మాత్రమే ఉండాలని... రాజకీయాల్లో మాత్రం ఇది సరైన పద్ధతి కాదని అన్నారు. మతం ఆధారంగా రిజర్వేషన్లకు బీజేపీ వ్యతిరేకమని స్పష్టం చేశారు. ప్రత్యామ్నాయంగా తెలంగాణలోని ప్రజలు నమ్మకంతో బీజేపీ వైపు చూస్తున్నారని చెప్పుకొచ్చారు. రాష్ట్రంలో ఏ ఎన్నిక జరిగినా బీజేపీని గెలిపించేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని జోస్యం చెప్పారు రాంచందర్ రావు. రైతు బంధు నిధులు ఇవ్వకుండా కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను మోసం చేసిందని ఆరోపించారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ లక్షలాది మంది రైతులకు ఏ ఒక్కసారి ఆపకుండా పీఎం కిసాన్ యోజన నిధులు జమ చేస్తున్నారని స్పష్టం చేశారు. రిటైర్‌మెంట్ డబ్బులు కూడా ఇవ్వకుండా ఉద్యోగులను ఇబ్బందులకు గురిచేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజలు, ఉద్యోగులు నేడు బీజేపీ వైపు చూస్తున్నారని చెప్పుకొచ్చారు. దేశవ్యాప్తంగా నరేంద్ర మోదీ పాలన వైపు చూస్తున్నారని వెల్లడించారు. కార్యకర్తలు కలిసి కట్టుగా పనిచేసి స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థులను గెలిపించాలని రాంచందర్ రావు దిశానిర్దేశర చేశారు. వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కేంద్రం యూరియా ఇవ్వడం లేదు అని అబద్ధపు ప్రచారం చేస్తున్నారని.. రైతుల ఇబ్బందులకు నిజమైన కారణం రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యమేనని అన్నారు. మార్క్‌ఫెడ్ ద్వారా యూరియా సరఫరా సరిగ్గా జరగడం లేదని... ఎరువుల దుకాణాల్లో యూరియా దొరక్కపోవడానికి రాష్ట్ర ప్రభుత్వమే బాధ్యత వహించాలని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలను కేంద్రంపై నెట్టడం సిగ్గుచేటని అన్నారు రామచందర్ రావు.రాబోయే రోజుల్లో ఏ శక్తి అడ్డొచ్చినా, తెలంగాణలో బీజేపీ అధికారంలోకి రావడం తథ్యమని అన్నారు. బీజేపీ అధికారంలోకి వచ్చిన వెంటనే వికారాబాద్ జిల్లా పేరును అనంతగిరి జిల్లాగా మారుస్తామని.. అనంతగిరి పర్యాటక కేంద్రంగా దక్షిణ ఊటీగా ప్రసిద్ధి చెందిందని, అనంత పద్మనాభస్వామి ఆశీర్వాదంతో రానున్న రోజుల్లో వికారాబాద్‌లో బీజేపీ మూడు అసెంబ్లీ స్థానాలు గెలుస్తుందని అన్నారు రామచందర్ రావు. స్థానిక సంస్థల ఎన్నికల్లో కూడా బీజేపీని గెలిపించేలా ప్రతి కార్యకర్త పనిచేయాలని పిలుపునిచ్చారు. తెలంగాణలో ప్రజలు ఇప్పుడు బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలకు ప్రత్యామ్నాయంగా బీజేపీని చూస్తున్నారని.. గత బీఆర్ఎస్,ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వాలు రెండూ ఒకే తీరుగా పాలనలో వైఫల్యం చెందాయని అన్నారు. బీఆర్ఎస్ పార్టీ దళితబంధు, రైతుబంధు అంటూ మాయమాటలు చెప్పి, సరిగ్గా అమలు చేయక మోసం చేసిందని... అందుకే ప్రజలు వారిని ఇంటికి పంపారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ రైతుభరోసా కింద ప్రతి రైతుకి 15 వేలు ఆర్థిక సాయం ఇస్తామని హామీ ఇచ్చింది కానీ.. వాస్తవానికి రెండు విడతల్లో కేవలం రూ.6 వేలు మాత్రమే ఇచ్చారని.. ఇది రైతులను మోసం చేయడమేనని అన్నారు. వికారాబాద్‌లో రాబోయే మున్సిపాలిటీ- ఎన్నికల్లో కూడా బీజేపీ గెలుపు ఖాయమని.. విద్యావంతులు, రైతులు, విద్యార్థులు, నిరుద్యోగులు, మహిళలు అన్ని వర్గాల ప్రజలు ఇప్పుడు కాంగ్రెస్, బీఆర్ఎస్ మోసాన్ని గుర్తించారని అన్నారు. నరేంద్ర మోదీ ప్రభుత్వం తెలంగాణ అభివృద్ధి కోసం ఇప్పటికే 12 లక్షల కోట్లను కేటాయించిందని.. తెలంగాణ అభివృద్ధి కోసం డబుల్ ఇంజిన్ సర్కారు అవసరమని అన్నారు.ప్రతి కార్యకర్త, నాయకుడు ప్రజల ఇళ్లకు వెళ్లి కేంద్రం చేస్తున్న అభివృద్ధి పనులు వివరించాలని అన్నారు.

## మహిళా భద్రతపై కేంద్రం ప్రత్యేక దృష్టి

సమావేశమయ్యారు. క్రిమినల్ న్యాయవ్యవస్థలోని అన్ని ప్రధాన విభాగాలను (పోలీస్, జైలు, ఫోరెన్సిక్, ప్రాసిక్యూషన్, కోర్టులు) ఒకే డిజిటల్ వేదికపైకి తీసుకువచ్చి సమగ్ర సమాచార మార్పిడి జరగడానికి రూపొందించిన సమగ్ర వ్యవస్థ ఇంటర్-ఆపరబుల్ క్రిమినల్ జస్టిస్ సిస్టమ్ (ICJS) 2.0 తోపాటు, ఫోరెన్సిక్ సామర్థ్యాల ఆధునికీకరణ (SMFC/MoFC), నేషనల్ ఫోరెన్సిక్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఎన్ హాన్స్‌మెంట్ స్కీమ్ (NFIES), జైళ్ల ఆధునికీకరణ (MoP), సేఫ్ సిటీ ప్రాజెక్టులు, "మహిళల భద్రత" కింద అంబ్రెల్లా స్కీమ్, మహిళా సహాయక డెస్కులు (WHDs), ఎమర్జెన్సీ రెస్పాన్స్ సపోర్ట్ సిస్టమ్ (ERSS) వ్యవస్థల పనితీరు, కార్యక్రమాల అమలులో ఎదురవుతున్న ఇబ్బందులు, సాధించిన విజయాలను అడిగి తెలుసుకున్నారు. దేశవ్యాప్తంగా మహిళల భద్రత, సురక్షిత వాతావరణం కోసం అమలు చేస్తున్న పథకాలను, రూపొందించిన ప్రణాళికలను వివరిస్తూ పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ఇచ్చారు. మహిళా భద్రత చర్యల్లో భాగంగా మెట్రో నగరాల్లో CCTVలు, పింక్ టాయిలెట్లు, కౌన్సెలింగ్ సెంటర్ల ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. మహిళల కోసం అత్యవసర ప్రతిస్పందన వ్యవస్థ (ERSS)లను ఏర్పాటు చేయడంతోపాటు ఏఐ, వాట్సాప్, చాటా బాట్ మొదలైన మల్టీ చానల్ సపోర్టు తీసుకుంటున్నట్లు తెలిపారు. మహిళల కోసం ప్రత్యేకంగా జాతీయ అత్యవసర నంబర్ – "112" ను ఏర్పాటు చేసినట్లు తెలిపారు.. జైలు సంస్కరణల్లో భాగంగా హై సెక్యూరిటీ జైళ్ల నిర్మాణంతోపాటు పేద ఖైదీలకు సహాయ పథకాలను అమలు చేస్తున్నట్లు వివరించారు. హై-సెక్యూరిటీ జైళ్ల నిర్మాణం కసం కేంద్రం రూ.950 కోట్లను కేటాయించినట్లు పేర్కొన్నారు. సీసీటీవీలు, జామర్లు, స్కానర్లు వంటి అధునాతన సాంకేతికత సౌకర్యాలను ఆయా జైళ్లకు కల్పించడంతోపాటు పేద ఖైదీల సంక్షేమ పథకం కింద ఏటా రూ.20 కోట్లు ఖర్చు చేస్తున్నట్లు వివరించారు.. దేశంలోని అన్ని జిల్లాల్లోనూ మానవ అక్రమ రవాణా నిరోధించేందుకు యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ యూనిట్లను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. అందుకోసం బంగ్లాదేశ్, యూఏఈ, కంబోడియా,



మయన్మార్‌సహా పలు దేశాలతో అంతర్జాతీయంగా ఒప్పందాలు చేసుకుంటున్నట్లు పేర్కొన్నారు. ఎస్సీ, ఎస్టీ మహిళల రక్షణ, సాయం కోసం పలు కార్యక్రమాలు చేపట్టినట్లు చెప్పారు. యాసిడ్ అటాక్ బాధితులకు రూ.1 లక్ష ప్రత్యేక సహాయం అందిస్తున్నామని తెలిపారు. ఇందుకోసం కేంద్రం రూ.200 కోట్లను కేటాయించినట్లు పేర్కొన్నారు. దేశవ్యాప్తంగా 14,653 పోలీస్ స్టేషన్లలో మహిళా సహాయక డెస్క్‌లను ఏర్పాటు చేశామని, దాదాపు 13,006 మహిళా అధికారిణులు ఈ సహాయ డెస్క్ లను నడిపిస్తున్నట్లు వివరించారు. ఢిల్లీ, ముంబై, చెన్నై, హైదరాబాద్, బెంగళూరుసహా 8 నగరాల్లో సేఫ్ సిటీ ప్రాజెక్టు కింద పలు సౌకర్యాలను కల్పిస్తున్నట్లు తెలిపారు. ఆయా ప్రాంతాల్లో 33 వేల సీసీటీవీల ఏర్పాటుతోపాటు పింక్ టాయిలెట్లు, మహిళా పెట్రోల్ యూనిట్లు, కౌన్సిలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. అందుకోసం నిర్భయ నిధి కింద రూ.2,840 కోట్లను కేటాయించినట్లు తెలిపారు. వచ్చే ఏడాది మార్చ్ నాటికి ఆయా సౌకర్యాలన్నింటినీ కల్పించాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలిపారు. భారతీయ న్యాయ సంహిత-2023, భారతీయ నాగరిక సురక్షా సంహిత-2023, భారతీయ సాక్ష్య అధినియమ్-2023 వంటి కొత్త క్రిమినల్ చట్టాల అమలు స్థితిపైనా కేంద్ర మంత్రి బండి సంజయ్ సమగ్రంగా సమీక్షించారు. ఇప్పటివరకు సాధించిన పురోగతి, ఎదురవుతున్న సవాళ్లు, భవిష్యత్తు కార్యాచరణపై విస్తృత చర్చ జరిగింది. కొత్త క్రిమినల్ చట్టాల అమలుకు సంబంధించి 18 రాష్ట్రాల్లో శిక్షణా కార్యక్రమాలు పూర్తయ్యాయని, ఆయా రాష్ట్రాల్లో వేగవంతమైన చర్యలు ప్రారంభమయ్యాయని ఈ సందర్భంగా అధికారులు మంత్రికి వివరించారు. ఇప్పటి వరకు వేగంగా చార్జ్‌షీట్ దాఖలు చేయడంలో కేరళ, గుజరాత్, యూపీ, హర్యానా రాష్ట్రాలు ముందున్నాయని తెలిపారు. నేరస్థుల డేటాబేస్ ను డిజిటైలైజ్ చేయడంతోపాటు, డిజిటల్ న్యాయ వ్యవస్థను మరింత బలోపేతం చేసే దిశగా చర్యలు ప్రారంభమైనట్లు తెలిపారు. అట్లాగే ఫోరెన్సిక్ సేవల అభివృద్ధిలో కొత్త CFSLల ఏర్పాటుతోపాటు NFSUల విస్తరణ కార్యక్రమాలు కొనసాగుతున్నాయని పేర్కొన్నారు. ప్రస్తుతం దేశంలో 7 సెంట్రల్ ఫోరెన్సిక్ సైన్స్ లాబోరేటరీలు (CFSL) ఉన్నాయని, త్వరలో వీటిని 15 లాబోరేటరీలుగా విస్తరించనున్నట్లు పేర్కొన్నారు. జమ్మూ , కాశ్మీర్ లోని సాంబా ప్రాంతంలో ఇప్పటికే ఒక సీఎఫ్ఎస్ఎల్ ను ఏర్పాటు చేసినట్లు వివరించారు. అనంతరం కేంద్ర మంత్రి బండి సంజయ్ మాట్లాడుతూ మహిళా భద్రతా కోసం అధికారులు తీసుకుంటున్న చర్యలను అభినందించారు. సమర్థమైన అమలు, పర్యవేక్షణ, కొలిచే ఫలితాలపై దృష్టి నిలుపుకోవాలని పిలుపునిచ్చారు. నిర్దిష్ట సమయానికి, సమర్థవంతంగా లబ్ధిదారులకు ప్రయోజనాలు చేరేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. అదేవిధంగా ప్రజల్లో విస్తృత స్థాయిలో అవగాహన పెంచేందుకు ప్రాంతీయ వర్క్‌షాప్‌లు నిర్వహించాలని సూచించారు.

# గదరాజు చందు కి గౌరవ డాక్టరేట్



**హైదరాబాద్ వెలుతురు ఆగస్టు 19:**
ప్రపంచంలోని ప్రముఖ ఉస్మానియా విశ్వవిద్యాలయం నుండి "84వ స్నాతకోత్సవం" సందర్భంగా ఓయూ ఠాగూర్ అడిటోరియంలో జరిగిన స్నాతకోత్సవంలో "ఓయూ కులపతి(Chancellor), రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ, ఇస్రో చైర్మన్ డాక్టర్.నారాయణ్, వీసీ కుమార్ మొగుళం" గారి చేతుల మీదుగా తెలుగు విభాగంలో గౌరవ డాక్టరేట్ చేర్యాల మండలం కడవేరుగు గ్రామానికి చెందిన గదరాజు చందు కి గౌరవ డాక్టరేట్ అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన్ని పలువురు ప్రొఫెసర్స్, స్నేహితులు, అభినందించారు.

# హరీష్‌రావు హావభావాలకు మంత్రి పొంగులేటి క్యాప్షన్!



**హైదరాబాద్ వెలుతురు ఆగస్టు 19:**
ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం సందర్భంగా ఓ ఆసక్తికర సంఘటన చోటుచేసుకుంది. ఒక ఫోటో వేయి పదాలకు సమానం అన్నట్లుగా మంగళవారం ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం సందర్భంగా సమాచార పౌరసంబంధాల శాఖ హైదరాబాద్‌లో నిర్వహించిన ఫోటో ఎగ్జిబిషన్‌లో ఓ ఛాయాచిత్రం ముఖ్యఅతిధిగా పాల్గొన్న రాష్ట్ర సమాచార, పౌరసంబంధాలు, రెవెన్యూ, హౌసింగ్ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి గారిని విపరీతంగా ఆకర్షించింది. ఆఫోటో ఎవరిదోకాదు.. ప్రతిపక్షానికి చెందిన మాజీ మంత్రి హరీష్‌రావుది కావడం గమనార్హం! మాజీ మంత్రి తన్నీరు హరీష్‌రావు ఓ సందర్భంలో వ్యక్తం చేసిన హావభావాలను హైదరాబాద్‌కు చెందిన కె. దుర్గా నరసింహారావు అనే ఫోటోగ్రాఫర్ ఒడిసిపట్టారు. సరిగ్గా అదే సమయంలో కెమెరాను క్లిక్ మనిపించి ఫోటోను ఎగ్జిబిషన్ పోటీలకు పంపించి ప్రత్యేక కన్సోలేషన్ బహుమతి పట్టేశారు. ఫోటో ఎగ్జిబిషన్‌ను తిలకిస్తున్న సమయంలో ఆ ఫోటో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి గారిని మరీ ఎక్కువగా ఆకర్షించింది. అందుకే ఆయన తన ప్రసంగంలో ఈ ఫోటో గురించి ప్రస్తావిస్తూ ఆ ఫోటోకు తనదైన శైలిలో క్యాప్షన్ పెట్టారు. ఇంకేముంది ..అంతా అయిపోయింది అంటూ హరీష్‌రావులో నెలకొన్న నైరాశ్యాన్ని ఈ ఫోటో ప్రపంచానికి పరిచయం చేసిందని పొంగులేటి వ్యాఖ్యానించారు. సాక్షాత్తూ సమాచార శాఖ మంత్రి పొంగులేటి కళ్లను ఆకర్షించిన ఈ కెమెరామెన్ పనితనం చూస్తే.. ఇది కదా ఫోటో అని అనిపిస్తోంది



## కొండా సురేఖమ్మ కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన భీమ లక్ష్మణ్

**హైదరాబాద్ వెలుతురు ఆగస్టు 19:**
మంగళవారం రోజున శంషాబాద్ ఎయిర్పోర్టులో తెలంగాణ ప్రజలందరి హృదయాల్లో "అమ్మ"గా నిలిచిన రాష్ట్ర మంత్రివర్యులు కొండా సురేఖమ్మ ని వ్యక్తిగతంగా కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. భీమ లక్ష్మణ్, టీపీసీసీ సభ్యుడు & కాంగ్రెస్ పార్టీ 2018 ఎమ్మెల్యే అభ్యర్థి

# రాష్ట్ర మంత్రి వాకటి శ్రీహరిని మర్యాద పూర్వకంగా కలిసిన భీమ లక్ష్మణ్

**హైదరాబాద్ వెలుతురు ఆగస్టు 19:**



మంగళవారం రోజున మంత్రివర్యులు, మన జాతిరత్నం మాన్యశ్రీ వాకటి శ్రీహరి అన్న గారిని మర్యాదపూర్వకంగా కలిసి, మన కుల సమస్యలపై విస్తృతంగా చర్చించిన భీమ లక్ష్మణ్, ఈ సందర్భంగా వారు ఎంతో సానుకూలంగా స్పందించి, నేను ఎల్లప్పుడూ మీకు అండగా ఉంటాను, ఎప్పుడైనా నన్ను నిరభ్యంతరంగా కలవవచ్చు అని హామీ ఇచ్చారు. అనంతరం వారికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశాను.

# నగరంలో వరుస విద్యుత్ ప్రమాదాలు

**- కరెంట్ స్తంభాలకు వేలాడుతున్న కేబుళ్ల తొలగింపు**

**హైదరాబాద్,ఆగస్ట్19( వెలుతురు):**
నగరంలో రెండు రోజుల వ్యవధిలో వరస విద్యుత్ ప్రమాదాలు జరిగి పలువురు ప్రాణాలు కోల్పోవడంతో విద్యుత్ శాఖ అప్రమత్తం అయ్యింది. రామంతపూర్, పాతబస్తీలోని బండ్లగూడలో విద్యుత్ ప్రమాదాల కారణంగా ఎనిమిది మంది మృతి చెందారు. ఈ నేపథ్యంలో విద్యుత్ అధికారులు నివారణ చర్యలు చేపట్టారు. విద్యుత్ శాఖ సిఎండి ముషారఫ్ అలీ ఆదేశాల ప్రకారం.. మంగళవారం పీర్జాదిగూడ, మేడిపల్లి, బోడుప్పల్ తదితర ప్రాంతాల్లో పర్యటించిన విద్యుత్ శాఖ అధికారులు కరెంటు స్తంభాలకు ఏర్పాటు-చేసిన కేబుల్ వైర్లను, సెటప్ బాక్స్ లను తొలగించారు. వీటితోపాటు తీగలకు అడ్డుగా ఉన్న చెట్ల కొమ్మలను సైతం తొలగిస్తున్నారు. విద్యుత్తు ప్రమాదాలు జరగకుండా నివారించే చర్యల్లో భాగంగా కరెంటు- స్తంభాలకు ఏర్పాటు చేసిన కేబుల్ వైర్లను తొలగిస్తున్నామని డిఇ లింగయ్య గౌడ్ ఈ సందర్భంగా తెలిపారు. ఈ పర్యటనలో ఎడిఇ విజయ్ కుమార్ రెడ్డి, ఎఇ హరినాథ్ సిబ్బంది పాల్గొన్నారు.



# శ్రీవారిని దర్శించుకోని స్వామివారి ఆశీస్సులు తీసుకున్న మంత్రి కొండా సురేఖ

**తిరుపతి వెలుతురు ఆగస్టు 19:**
మంగళవారం రోజున నా పుట్టినరోజు సందర్భంగా తిరుమల తిరుపతి దేవస్థానం శ్రీవారిని దర్శించుకోని స్వామివారి ఆశీస్సులు కుటుంబ సమేతంగా వచ్చి తీసుకోవడం జరిగింది. స్వామి ఆశీర్వాదంతో తెలంగాణలో మా ప్రజా ప్రభుత్వం చేస్తున్న మంచి పనికి మరింత తోడ్పాటు, దీవెనలు అందించాలని శ్రీవారిని ప్రార్థించాను. రేవంతన్న నేతృత్వంలోని కాంగ్రెస్ సర్కారు చేపట్టే కార్యక్రమాలు ప్రజల్లోకి వెళ్ళాలని మా ప్రభుత్వం చేపడుతున్న ప్రతి పని పేద ప్రజలకు అందేలా స్వామివారు ఆశీర్వదించాలని కోరాను.

# భవిష్యత్ అంతా హార్టికల్చర్‌దే

వ్యవసాయరంగానికే అత్యంత ప్రాధాన్యం ఉంది. భవిష్యత్తు అంతా వ్యవసాయానిదే. గత 4 సంవత్సరాల క్రితం కరోనా సమయంలో అన్ని వ్యవస్థలు మూతపడినా, నాగలి ఆగలేదు. రైతు శ్రమ ఆగలేదు. ఇంకా ఎక్కువ మొత్తంలో దిగుబడులు సాధించడం జరిగింది. హార్టికల్చర్ విద్యార్థుల భవిష్యత్తు ఉజ్వలంగా ఉటుందని, విద్యార్థులుగా ప్రావీణ్యతను పెంచుకుంటే, సాఫ్ట్ వేర్ ఉద్యోగుల కన్నా, మీకు ఎక్కువ డిమాండ్ ఉంటుందని మంత్రి పేర్కొన్నారు. విద్యార్థులు మొత్తం కోర్సులో సగానికి కన్నా ఎక్కువ రోజులు పొలాల్లో ఉండి, వ్యవసాయంలో ప్రావీణ్యం సంపాదించుకోవాలని, రైతు చేసే వ్యవసాయ విధానాలను పరిశీలించాలని తెలిపారు. హార్టికల్చర్ పంటలను అభివృద్ధి చేస్తే, అనేక సమస్యలకు పరిష్కారం లభిస్తుందని, దేశంలో లక్ష కోట్లతో పామాయిల్ దిగుమతి చేసుకోవడం జరుగుతుందని, పామాయిల్ దిగుమతి తగ్గించాలంటే, ఇప్పుడు దేశవ్యాప్తంగా ఉన్న 13 లక్షల ఎకరాలలో ఉన్న పామాయిల్ పంటను 70 లక్షల ఎకరాలకి విస్తరించినట్లయితే, డిమాండ్ ను అధిగమించడానికి అవకాశం ఉంటు-ందన్నారు. రాష్ట్రంలో ప్రస్తుతం 2.65 లక్షల ఎకరాలలో ఆయిల్ పామ్ సాగు చేయడం జరుగుతుందని, ఆయిల్ పథకాన్ని అమలు చేయడంలో రాష్ట్రం దేశంలోనే మొదటి స్థానంలోఉందని, రానున్న 4 సంవత్సరాలలో రాష్ట్రంలో పామాయిల్ పంటను 10 లక్షల ఎకరాలకు రాష్ట్రంలో విస్తరించడానికి ప్రణాళిక చేయడం జరిగిందన్నారు. కూరగాయలు, పండ్ల తోటలతో పాటు-గా జాజి, వక్క, మెకడమియా లాంటి అన్ని పంటలను పండించడానికి తెలంగాణ నేలలు అనుకూలంగా ఉన్నాయని అన్నారు. భవిష్యత్తు అంతా హార్టికల్చర్ దే అని నేను భావిస్తున్నానని పేర్కొన్నారు. రైతుల ఆదాయం పెరగడానికి ఉద్యానపంటలు ఒక గ్రోత్ ఇంజన్ గా నిలుస్తున్నాయని మంత్రిగారు పేర్కొన్నారు. హార్టికల్చర్ శాస్త్రవేత్తలు, రైతులు హార్టికల్చర్ పంటలు సాగుచేయడానికి అవసరమైన పరిశోధనలను విస్తృతం చేసి, సూచనలు సలహాలు అందించాలని మంత్రిగారు పేర్కొన్నారు. యూనివర్సిటీ-లో పరిశోధన, సాంకేతిక పరిజ్ఞానం, ఆధునిక బోధన విషయాలలో పూర్తి స్థాయిలో రాష్ట్ర ప్రభుత్వం సహకరిస్తుందని మంత్రిగారు తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయకమిషన్ చైర్మన్ శ్రీ కోదండ రెడ్డి గారు, వైస్ చాన్స్ లర్ రాజిరెడ్డి గారు, వ్యవసాయశాఖ సెక్రటరి శ్రీ రఘునందన్ రావు గారు, వ్యవసాయ కమిషన్ సభ్యులు మరియు యూనివర్సిటి ప్రొఫెసర్లు పాల్గొన్నారు.



మంగళవారం రోజున ఉస్మానియా విశ్వవిద్యాలయంలోని ఠాగూర్ అడిటోరియంలో జరిగిన 84 వ స్నాతకోత్సవంలో Chancellor & గవర్నర్ శ్రీ జిష్ణుదేవ్ వర్మ గారు, ప్రత్యేక అతిథి & ఇస్రో చైర్మన్ Dr.నారాయణన్, ఓయూ వీసీ కుమార్ మొగుళం గారి చేతుల మీదుగా BOTANY లో "Phytochemical Investigation and Biological Exploration of Selected Indian Medicinal Plants Of Rubiaceae Family " అనే అంశంలో Ph.D డిగ్రీ ని అందుకున్నానని మీకు తెలుపుటకు చాలా సంతోషిస్తున్నాను.

**హైదరాబాద్ వెలుతురు ఆగస్టు 19:**

# తెలంగాణ కోటా యూరియాను ఇవ్వండి

యూరియా కోసం తమ పార్టీ ఎంపీలు పార్లమెంట్ వద్ద ఆందోళన చేస్తున్నారన్నారు. పార్టీ ఎంపీల ఆందోళనకు ప్రియాంక గాంధీ కూడా మద్దతు పలికారని గుర్తు చేశారు. యూరియా కోసం రైతులు రహదారి పైకి వచ్చి ఆందోళన చేస్తున్నారని గుర్తు చేశారు.

తెలంగాణ రాష్ట్రానికి రావాల్సిన యూరియా వాటా ఇవ్వాల్సిందిగా ఈ సందర్భంగా కేంద్రానికి ఆయన విజ్ఞప్తి చేశారు.రాష్ట్రానికి రావాల్సిన యూరియాను కేంద్రం తక్షణమే ఇవ్వాలని డిమాండ్ చేశారు. యూరియా కోసం రైతులు ఆందోళన చేస్తుంటే బిజెపి కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ఢిల్లీలో ఉన్నారని విమర్శించారు.

కిషన్ రెడ్డి బండి సంజయ్ కి ఇది మంచి పద్ధతి కాదని సూచించారు. యూరియా కోసం సిఎం రేవంత్ రెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు కేంద్రానికి లేఖ రాశారని తెలియజేశారు.

బిజెపి, బిఆర్ఎస్ లోపాయపాకారి ఒప్పందంతో యూరియాను అడ్డుకుంటున్నాయని, కాంగ్రెస్ అభాసుపాలు చేయాలని బిజెపి, బిఆర్ఎస్ కుట్రలు చేస్తున్నారని ధ్వజమెత్తారు.

ప్రజాస్వామ్యంలో ఇది మంచి పద్ధతి కాదని మహేశ్ కుమార్ గౌడ్ హెచ్చరించారు.

# పేదరిక నిర్మూలనే పి-4 లక్ష్యం

ఎంపికపై ప్రభుత్వం ఫోకస్ పెట్టింది. పీ4 (4) (పబ్లిక్, ప్రైవేట్, పీపుల్, పార్టనర్‌షిప్) కార్యక్రమాన్ని మంగళగిరిలో చంద్రబాబు నాయుడు మంగళవారం ప్రారంభించారు. మార్గదర్శుల ఎంపికపై అధికారులు, ప్రజాప్రతినిధులు ప్రత్యేక దృష్టి సారించారు. పీ4 సంబంధిత మార్గదర్శులతో ఇప్పటికే సీఎం చంద్రబాబు ప్రత్యేక భేటీలు నిర్వహించిన విషయం తెలిసిందే. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. గివ్ బ్యాక్ అనేది మన సమాజ నినాదం కావాలని దిశానిర్దేశం చేశారు. సమాజం వల్ల పైకి వచ్చిన వారు తిరిగి సమాజానికి ఎంతో కొంత తిరిగి చేయాలని కోరారు. సంపద ప్రజలకు మెరుగైన జీవనం కలిగేలా ఉపయోగపడాలని సూచించారు.పీ4 చాలామంది జీవితాల్లో గొప్పమార్పు అవుతుందని ఉద్ఘాటించారు. ఇంటర్ పాస్ అయిన అమ్మాయికి రెండు నెలల్లో ట్రైనింగ్ ఇచ్చి నెలలో ఉద్యోగం ఇచ్చి ఉపాధి కల్పించామని చెప్పుకొచ్చారు. ఆ అమ్మాయి భవిష్యత్తులో మార్గదర్శి కావాలని కోరుకుంటుందని సీఎం చంద్రబాబు తెలిపారు. పీ4పై శక్తి ఉండే ప్రతి వ్యక్తి అండగా ఉండాలని సీఎం చంద్రబాబు సూచించారు. ఉగాది రోజు పీ4 కార్యక్రమం గురించి మొదటిసారిగా చెప్పానని.. నేడు ప్రారంభించానని గుర్తుచేశారు. 13,40,600 బంగారు కుటు-ంబాలను ఇప్పుడు మార్గదర్శులు దత్తతు తీసుకొంటున్నారని తెలిపారు. పీ4లో 15 లక్షలు కుటు-ంబాలను టార్గెట్‌గా పెట్టు-కున్నామని... ఇది మానవతా దృక్పథంతో చేసే స్వచ్ఛంద కార్యక్రమమని ఉద్ఘాటించారు. పీ4లో చేరాలని ఎవరినీ ఎలాంటి బలవంతం చేయడం లేదని... మీరు ఈ కార్యక్రమంలో పాల్గొంటే మీకు గొప్ప సంతృప్తి కలుగుతుందని చెప్పుకొచ్చారు. 250 కుటుంబాలను తానే దత్తతు తీసుకొని వారిని స్వయంగా మానిటర్ చేస్తున్నానని వివరించారు. ఇకపై ప్రభుత్వ పాలసీలు పేదలకు అనుకూలంగానే ఉంటాయని.. అదే సమయంలో సంపద సృష్టించాలని అన్నారు. ఏమాత్రం మనస్సున్నా పీ4 ఆచరణ సాధ్యమేనని పేర్కొన్నారు సీఎం చంద్రబాబు. సమాజమే దేవాలయం ప్రజలే దేవుళ్లని ఎన్టీఆర్ అన్నారు. అప్పట్లో వెలుగు అనే కార్యక్రమాన్ని తీసుకొచ్చాం. పేదరిక నిర్మూలనే లక్ష్యంగా వెలుగు కార్యక్రమం నడిచింది. ప్రపంచంలోనే అతిపెద్ద ఆర్థిక వ్యవస్థల్లో భారత్ నాల్గోస్థానానికి వచ్చింది. రాబోయే రోజుల్లో ప్రధానమంత్రి నరేంద్రమోదీ నాయకత్వంలో మూడో స్థానానికి రానుంది. చరిత్రలో ఎప్పుడూ లేనివిధంగా 64 లక్షల మందికి పెన్షన్లు అందిస్తున్నాం. ప్రతీ ఏడాది రైతులకు రూ.20 వేలచొప్పున పెట్టుబడి సహాయం చేస్తున్నాం. కుటు-ంబంలో ఎంతమంది పిల్లలు ఉంటే అంతమందికి తల్లికి వందనం ఇస్తున్నాం. ఆడబిడ్డలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం కల్పిస్తున్నాం. గ్యాస్ ధరలు పెరిగాయని మళ్లీ కొందరు క-÷-టటె-ల పొయ్యి వాడారు. అందుకే మహిళల కోసం ఉచితంగా గ్యాస్ సిలిండర్లు అందిస్తున్నాం. ఒకప్పుడు ఆడబిడ్డలను చదివించే వారు కాదు. కాలేజీలు, ఉద్యోగాల్లో ఆడబిడ్డలకు రిజర్వేషన్లు కల్పించాం. ఫలితంగా చదువుకునే ఆడవారి సంఖ్య పెరిగింది. ఇప్పుడు భర్తల కంటే భార్యలే ఎక్కువగా సంపాదిస్తున్నారు' అని సీఎం చంద్రబాబు వెలడించారు.

## బీసీ పట్ల కాంగ్రెస్‌కు చిత్తశుద్ధి తేటతెల్లమైంది...

**హైదరాబాద్ వెలుతురు ఆగస్టు 19:**
బీసీల పట్ల కాంగ్రెస్ పార్టీకి ఉన్న చిత్తశుద్ధి తేటతెల్లమైందని , ఉప రాష్ట్రపతి అభ్యర్థిగా కనీసం ఒక బీసీ అభ్యర్థిని కూడా రెఫర్ చేయలేని దుస్థితిలో కాంగ్రెస్ పార్టీ ఉందని బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాసం వెంకటేశ్వర్లు ఘాటుగా విమర్శించారు .బిజెపి తెలంగాణ రాష్ట్ర కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డా. కాసం వెంకటేశ్వర్లు మాట్లాడిన ముఖ్యాంశాలు:
ఇవాళ ఇండీ కూటమి నేతల సమావేశం జరిగింది. అందులో ఉప రాష్ట్రపతి అభ్యర్థిని ప్రకటించారు. కాంగ్రెస్ నేతృత్వంలోని కూటమి, తెలంగాణకు చెందిన రిటైర్డ్ సుప్రీం కోర్టు న్యాయమూర్తి జస్టిస్ సుదర్శన్ రెడ్డి పేరును అభ్యర్థిగా ప్రకటించారు. ఈ సందర్భంగా వారికి అభినందనలు.ఏ రాజకీయ పార్టీకైనా, ఏ కూటమికైనా వారి ఇష్టానుసారం అభ్యర్థిని ప్రకటించుకోవచ్చు. దీనిపై ఎవరికి అభ్యంతరం లేదు.అయితే, కాంగ్రెస్ పార్టీ చెప్పేది వేరు, చేసేది వేరు. ఆచరణలో చెప్పింది కనిపించడం లేదు. సమతుల్యత ఏమీ పాటించడం లేదు.కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి దేశ రాజకీయాలు, రాహుల్ గాంధీ రాజకీయాలు, ప్రత్యేకంగా కాంగ్రెస్ రాజకీయాలు తెలంగాణ చుట్టే తిరుగుతున్నాయి.దనిత్యం కాంగ్రెస్ పార్టీ బీసీ జపమే చేస్తోంది. కానీ అభ్యర్థుల ఎంపికలో మాత్రం ఈ రాష్ట్రంలో గాని, దేశంలో గాని ఒక్క ఓబీసీ అభ్యర్థి కూడా దొరకకపోవడం కాంగ్రెస్ పార్టీ దుస్థితిని బయటపెట్టింది. రాహుల్ గాంధీ తానే ఓబీసీల ఉద్ధారకుడని చెప్పుకుంటున్నాడు. ఆయన తర్వాత రేవంత్ రెడ్డి తెలంగాణనే రోల్ మోడల్ అంటున్నాడు. కానీ వీరి మాటలు, మాయమాటలే తప్ప ఆచరణలో ఏదీ జరగడం లేదు. కులగణన చేశామని గొప్పలు చెప్పుకుంటూ ఢిల్లీలో పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. కానీ ఉప రాష్ట్రపతి అభ్యర్థిగా బీసీ వర్గానికి చెందిన వ్యక్తిని కూడా నిలబెట్టలేకపోవడం కాంగ్రెస్ పార్టీ అసలు స్వరూపాన్ని చూపిస్తోంది. స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం బీసీ రిజర్వేషన్లు ఇస్తామని చెప్పిన కాంగ్రెస్ పార్టీ, నిజానికి బీసీ వ్యతిరేక ధోరణి ప్రదర్శిస్తోంది. ఉప రాష్ట్రపతి అభ్యర్థిగా కనీసం ఒక బీసీ అభ్యర్థిని కూడా రెఫర్ చేయలేని దుస్థితిలో కాంగ్రెస్ పార్టీ పడింది. తెలంగాణలో ఎమ్మెల్యే టికెట్ల విషయంలో కూడా బీసీలకు న్యాయం చేయలేకపోయారు. ఏఐసీసీ ఉదయ్‌పూర్ డిక్లరేషన్ ప్రకారం ప్రతి పార్లమెంటు నియోజకవర్గంలో కనీసం రెండు అసెంబ్లీ స్థానాలు బీసీలకు కేటాయిస్తామని చెప్పినా, అది అమలు కాలేదు. చివరికి ఓడిపోతామని తెలిసినా.. ఉపరాష్ట్రపతి అభ్యర్థిగా కాంగ్రెస్ పార్టీ బీసీని నిలబెట్టలేకపోయింది. కాంగ్రెస్ పార్టీ బీసీలకు ద్రోహం చేస్తూ, దొంగజపం చేస్తోంది. కామారెడ్డి బీసీ డిక్లరేషన్‌లో ఇచ్చిన హామీలన్నీ బోగస్ అని మరోసారి తేలిపోయింది. టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ నిన్న రేవంత్ రెడ్డిని "రేవంత్ గౌడ్" అంటూ సంబోధించారు. మరి 24 గంటలు కూడా దాటకముందే ఉపరాష్ట్రపతి అభ్యర్థిగా బీసీ అభ్యర్థిని రెఫర్ చేయలేని ఆలోచన రేవంత్ రెడ్డిది. అలాంటి రేవంత్ రెడ్డి బీసీల పట్ల చూపిస్తున్న కపటప్రేమ, అతని నిజస్వరూపాన్ని బయటపెట్టింది. కాంగ్రెస్ సీనియర్ నాయకుడు వి. హన్మంతరావు పేరు కూడా గుర్తురాలేదా? బీసీ అభ్యర్థిని నిలబెట్టేందుకు కాంగ్రెస్ పార్టీలో అభ్యర్థులే లేరా? "మీరెంతో - మీకు అంత" అనే రాహుల్ గాంధీ నినాదం ఎక్కడికి పోయింది? కాంగ్రెస్ పార్టీ హయాంలో ఒక్క బీసీ అయినా, బడుగు బలహీన వర్గాలకు చెందిన అభ్యర్థి అయినా ఆ పార్టీకి కనపడలేదు. కానీ భారతీయ జనతా పార్టీ అధికారంలోకి వచ్చిన ప్రతిసారి సామాజిక న్యాయం సాధించింది. మొదటి అవకాశంలో శాస్త్రవేత్త, మైనారిటీ వర్గానికి చెందిన డా. ఏ.పి.జె. అబ్దుల్ కలాం గారిని రాష్ట్రపతిగా చేసింది. రెండోసారి అవకాశం వచ్చినప్పుడు ప్రముఖ న్యాయవాది, దళిత వర్గానికి చెందిన రామ్ నాథ్ కోవింద్ ని రాష్ట్రపతిగా చేసింది. మూడోసారి అవకాశం వచ్చినప్పుడు గిరిజన మహిళ, ఆదివాసీ బిడ్డ ద్రౌపది ముర్ముగారిని రాష్ట్రపతిగా చేసింది. కానీ కాంగ్రెస్ పార్టీ మాత్రం ఒక్కరిని కూడా చేయలేకపోయింది. తెలంగాణ కాంగ్రెస్ నాయకులు మాత్రం ప్రతిరోజూ "మోదీ, కిషన్ రెడ్డి, బండి సంజయ్ బీసీలకు వ్యతిరేకం" అంటూ, రేవంత్ రెడ్డి రాసిన స్క్రిప్ట్ చదువుతూనే ఉంటారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ఏర్పడిన నాటి నుంచి 2025 వరకు ముఖ్యమంత్రులలో ఎక్కువసార్లు పాలన చేసినది కాంగ్రెస్ పార్టీ. ఆ తర్వాత టీడీపీ, బీఆర్ఎస్... ఇప్పుడు మళ్లీ కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉంది. ఈ దీర్ఘకాల పాలనలో ఒక్క దామోదరం సంజీవయ్య గారు రెండు నెలల పాటు ముఖ్యమంత్రిగా చేసిన సందర్భం తప్పితే, ఏ ఒక్క బీసీ అభ్యర్థి ముఖ్యమంత్రి కాలేదు. కానీ తెలంగాణలో మాత్రం కాంగ్రెస్ పార్టీ నాయకులు బీసీ జపం చేస్తూ, బీజేపీని విమర్శిస్తూ కాలం గడుపుతున్నారు తప్పితే... బీసీలకు ఒరగబెట్టినది మాత్రం శూన్యం. ఇప్పటికైనా కాంగ్రెస్ పార్టీ బీసీల సంక్షేమం, రిజర్వేషన్లపై రెండు నాలుకల ధోరణి మానుకోవాలి. ప్రజలకు వాస్తవాలు చెప్పాలి. ఫక్తు బీసీలను మోసం చేసే రాజకీయాలు చేయాలనే ఆలోచనను వదలాలని మా హితవు. భారతీయ జనతా పార్టీ మాత్రం మోస్ట్ బ్యాక్‌వర్డ్ క్లాస్‌కు చెందిన అభ్యర్థిని ఉపరాష్ట్రపతి అభ్యర్థిగా సీపీ రాధాకృష్ణన్ ని ప్రకటించింది. అంత్యోదయ సిద్ధాంతం ప్రకారం - చిట్టచివరి వ్యక్తి వరకు అధికార ఫలాలు అందించడమే బీజేపీ లక్ష్యం. సమాజాన్ని ఐక్యతతో ఉంచి, అట్టడుగు వ్యక్తులకు అధికార ఫలాలు అందించేలా బీజేపీ పనిచేస్తుంది. తెలంగాణ ప్రజలారా%ౌ% ఆలోచించండి. ఎవరు బీసీ వ్యతిరేకులో, ఎవరు బీసీ అనుకూలురో? ఉపరాష్ట్రపతి అభ్యర్థి ఎంపిక ద్వారా మీరే నిర్ణయించండి. దేశ ప్రజలారా ఆలోచించండి. ఓబీసీల పట్ల రాహుల్ గాంధీ కపటనాటకం.. కాంగ్రెస్ పార్టీ నిజమైన వైఖరిఏంటో ఆలోచించండి. కనీసం ఓడిపోయే అభ్యర్థిని కూడా బీసీ అభ్యర్థిగా నిలబెట్టలేని దుస్థితిలో కాంగ్రెస్ పార్టీ ఉంది. ఎస్సీ, ఎస్టీ, బీసీ, అలాగే ఆర్థికంగా వెనుకబడిన ఓసీలకు అండగా ఉండేది బిజెపి మాత్రమే.

# సంపాదకీయం.. కేంద్రం యూరియా రాజకీయం !




యూరియా కొరత,సరఫరాపై కేంద్రం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోంది. బిజెపినేతలు కూడా సమస్యను పరిష్కరించేందుకు సాయం చేయకుండా ఎదురుదాడి చేస్తున్నారు.ఉభయ తెలుగు రాష్ట్రాల్లో రైతులు పొలాలు వదిలి క్యూలో నిలబడి పోరాటం చేస్తున్నారు. చాలాకాలం తరవాత మళ్లీ యూరియా కోసం క్యూలు కడుతున్నారు. ఇది స్థానిక బిజెపి నేతలకు కనిపించక పోవడం దారుణం. సమస్యలను తెలుసుకుని వారధిగా నిలవాల్సిన స్థానిక బిజెపి నేతలు రాజకీయ విమర్శలకు ప్రాధాన్యం ఇస్తున్నారు.వీరు ప్రజలకోసం పాలిస్తున్నారా లేక,విపక్ష పార్టీలను వేధించేందుకు పాలిస్తున్నారా అన్న అనుమానం కలుగుతోంది. పార్లమెంట్ వేదికగా ఆందోళన చేస్తున్నా పట్టించుకోక పోవడం రైతుల పట్ల తీవ్ర నిర్లక్ష్యంగానే చూడాలి. యూరియా కోసం పార్లమెంట్ ఎదుట రైతులు ఆందోళన చేస్తున్నా పట్టించుకోని కేంద్రం తీరు క్షంతవ్యం కాదు. ఇది రైతులను మోసించడమే తప్ప మరోటి కాదు. వ్యవసాయరంగంపై సరైన అవగాహన లేని పాలకుల తీరుకారణంగా రైతులు ఆందోళన చెందుతున్నారు. యూరియా ఎంత ఇచ్చాం..ఎంత అవసరం అన్నది కూడా తెలియకుండా విమర్శలతో కాలం గడిపితే నష్టపోయేది రైతులే అని తెలుసుకోవాలి. రైతులకు అసవరమైన ఎరువులు,పురుగుమందులు, విత్తనాల కోసం రోడ్డెక్కకుండా చూడడం ప్రథమం. ఇవి కూడా చేయకుండా కల్లబొల్లి కబుర్లతో కాలం గడిపస్తున్నారు. ప్రకృతి సేద్యం, సేంద్రియ సాగు, జీవ ఎరువుల ముసుగులో రాష్ట్రాల ఎరువుల కేటాయింపులకు కోతలు విధించిందని ఆరోపిస్తున్నారు. ఏటేటా ఐదు నుంచి పది శాతం ఎరువుల వినియోగం పెరుగుతున్నది. దీనిని తగ్గించడానికి ముందు కార్యాచరణ అవసరం. రైతుల్లో చైతన్యం తీసుకుని రావాలి. అలాగే రైతులకు అవసరమైన సేంద్రియ ఎరువులను సిద్ధం చేయాలి. అలాగే సేంద్రియ ఎరువుల ఉత్పత్తిని పెద్ద ఎత్తున చేపట్టాలి. ఇవేవీ చేయకుండా యూరియా కోటాను ఈ మేరకు కుదించడం సరికాదు. కేంద్రం కేటాయింపులు పెంచాల్సిందిపోయి కుదించడటం సేద్యాన్ని, రైతులను ఉద్దేశపూర్వకంగా నిర్లక్ష్యం చేయడమే కాగలదు. ఖరీఫ్ రైతుకు అదనకు అవసరమైన యూరియా పుట్టని దుస్థితి దాపురించడం ప్రభుత్వ నిర్లక్ష్యానికి తార్కాణం. మరోవైపు ఎరువులపై రైతులకు ఇచ్చే సబ్సిడీని భారంగా భావించిన కేంద్ర బిజెపి ప్రభుత్వం బడ్జెట్‌లో నిధులను తగ్గిస్తూ వస్తోంది. పర్యావరణం, ప్రజల ఆరోగ్యం కూడా ముఖ్యమే. ఇందుకు ఎరువుల వాడకాన్ని తగ్గించాలి. కానీ అందుకు తగినకార్యాచర ఒకటి తయారు కావాలి. రైతులకు సేంద్రియ ఎరువులు అందుబాటులోకి తీసుకుని రావాలి. ఇవేవి చేయకుండా అమ్మకాలపై ఆంక్షలు పెట్టడం సరికాదు. గతేడాది పదిశాతం కేటాయింపులు తగ్గించిందని ఏపి రైతులు వాపోతున్నారు. ఆంధ్రా రాష్ట్రంలో నిరుడు 39 లక్షల టన్నుల అమ్మకాలు జరగ్గా 35 లక్షల టన్నులకు ఈ ఏడాది కేటాయింపులు కుదించబడ్డాయి. నాలుగు లక్షల టన్నులు తగ్గిపోయాయి. కేంద్రం ఎరువుల కేటాయింపులను తగ్గిస్తే మారు మాట్లాడకుండా కూటమి నేతలు భారాన్ని రైతులపైకి నెట్టేసారు. కేంద్ర మంత్రులు, ఎన్‌డిఎ ఎంపిలు ప్రధాని మోడీని మాటమాత్రం అడగడం లేదు. వ్యవసాయ రాష్ట్రాలైన తెలంగాణ,ఆంధ్రప్రదేశ్‌కు, ఇక్కడి రైతాంగానికి మోడీ ప్రభుత్వం అన్యాయం తలపెట్టినా కూటమి నేతలు, బిజెపి నేతలు, కేంద్రమంత్రులు చోద్యంచూస్తున్నారు. 2024 ఖరీఫ్‌లో ఏ.పి. యూరియా వినియోగం 6.32 లక్షల టన్నులు కాగా 2025లో 6.22 లక్షల టన్నులకు కేటాయింపు తగ్గింది. నెలనెలా కేటాయింపులు, వచ్చినది చూస్తే కోత ఇంకా ఎక్కువే.ఉదాహరణకు జులైలో 3.05 లక్షల టన్నుల యూరియా రావాల్సి ఉండగా 2.85 లక్షల టన్నులే వచ్చాయి. ఈ కోతలు ఒక వైపు కొనసాగుతుండగా, గతేడాది ఖరీఫ్‌లో ఎప్పటి కంటే నైరుతి రుతుపవనాలు ఈ మారు మే 26న రాష్ట్రంలోకి ప్రవేశించడంతో సీజన్ నెల రోజులు ముందుకొచ్చింది. రాయలసీమ, మరికొన్ని ప్రాంతాల్లో రైతులు ముందస్తుగా పంటలు సాగు చేయడంతో ఒక్కసారిగా యూరియాకు డిమాండ్ వచ్చింది. ధరలు, తెగుళ్లు, నీటి సదుపాయం ఇత్యాది కారణాలతో రైతులు పంటలను మారుస్తున్నారు. యూరియా డిమాండ్‌కు పంటల సరళిలో చోటు- చేసుకున్న మార్పులు కొంత వరకు కారణం. కేంద్రం కోతలను మేనేజ్ చేసే పనిలో వ్యవసాయశాఖ తలమునకలై ఈ పరిస్థితులను అంచనా వేయలేకపోయింది. ఇవన్నీ కలిసి ఖరీఫ్ రైతును ఎరువుల కోసం రోడ్డెక్కేలా చేన్నాయి. ఎరువులు అందుబాటులో ఉన్నాయని కొరత లేదని ప్రభుత్వం ఎంతగా మభ్యపెట్టాలని ప్రయత్నించినా ఆ ప్రచారంలో నిజం లేదనడానికి పెద్ద పెద్ద క్యూలైన్లలో గంటల కొలది పడిగాపులు పడుతున్న అన్నదాత అవస్థలు కళ్లకుకడుతున్నాయి. సగం జిల్లాల్లో యూరియా, డిఎపి లభ్యత అవసరం కంటే తక్కువగా ఉందని ప్రభుత్వ గణాంకాలే వెల్లడిస్తున్నాయి. ప్రభుత్వ లెక్కల్లో పొంతన లేకుండా మాట్లాడుతోంది. మార్క్‌ఫెడ్ వద్ద బఫర్ స్టాక్ అంటున్నా ఎటు తరలుతున్నాయో తెలీదు. ఇదే అదనుగా ప్రైవేటు డీలర్లు బ్లాక్ చేసి అధిక ధరలకు అమ్ముతున్నారు. వేరే ఎరువుకు లింక్ పెట్టి సొమ్ము చేసుకుంటున్నారు. కేంద్ర ప్రభుత్వమే పెద్ద ఎత్తున నానో ఎరువులను అంటగట్టడంతో వాటిని వదిలించు కునేందుకు తంటాలు పడుతున్నారు. క్షణాల్లో సమాచారం అందించే ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, వాట్సాప్, రియల్ -టైం గవర్నెన్స్‌లు, డాష్ బోర్డులు రైతుల యూరియా కష్టాలను ఎందుకు పసిగట్టలేకపోతున్నాయో ముఖ్యమంత్రికి, ప్రభుత్వానికే తెలియాలి. రైతులకు మేలు చేసే విధంగా వ్యవసాయశాఖతో పని చేయించాలి. తెలంగాణకు మొత్తం 9 లక్షల టన్నుల యూరియా రావాల్సి ఉండగా 3 నుంచి 4 లక్షల టన్నుల యూరియా మాత్రమే ఇచ్చినట్లు ఎంపిలు ఆరోపించారు. ఫెర్టిలైజర్స్ పార్లమెంటరీ కమిటీ- ఛైర్మన్ క్రితీ ఆజాద్‌ను సోమవారం ఎంపీలు అంతా కలిసి ఈ అంశంపై వివరించినట్లు- చెప్పారు.కూటమి ప్రభుత్వాలున్న రాష్ట్రాలకు యూరియా పంపుతూ.. విపక్ష పార్టీల పాలనలో ఉన్న రాష్ట్రాలపై వివక్ష చూపిస్తున్నట్లు ఆరోపించారు.

## అమెరికా చట్టాల ఉల్లంఘన ఆరోపణలు

**- ఆరువేల విద్యార్థి వీసాల రద్దు**

**వాషింగ్టన్,ఆగస్ట్19( వెలుతురు):**
సుమారు 6,000కు పైగా విద్యార్థుల వీసాలను అమెరికా విదేశాంగశాఖ రద్దు చేసినట్లు సీనియర్ అధికారి ఒకరు తెలిపారు. వలసచట్టం అమలు మరియు జాతీయ భద్రతా ఇబ్బందులను తగ్గించడం వంటి ప్రయత్నాల్లో భాగంగా వీసా రద్దు చర్యలు తీసుకున్నట్లు- పేర్కొన్నారు. తీవ్రమైన నేరాలు, ఉగ్రవాద సంబంధిత కార్యకలాపాలు సహా అమెరికా చట్టాలను ఉల్లంఘించడం, ఎక్కువకాలం దేశంలో ఉండటం వంటి కారణాలతో ఈ వీసాలను తిరస్కరించినట్లు- సమాచారం. ఫాక్స్ న్యూస్ కథనం ప్రకారం.. స్టేట్ డిపార్ట్‌మెంట్ 6,000 కంటే ఎక్కువ మంది విద్యార్థుల వీసాలను రద్దు చేసిందని ఫాక్స్ న్యూస్ కథనాన్ని మేము ధృవీకరించాము. వాటిలో అధిక భాగం దాడి, దోపిడీ, మద్యం లేదా మాదకద్రవ్యాలను వినియోగించి వాహనాలు నడపడం (డియుఐ), ఉగ్రవాదానికి మద్దతు ఇవ్వడం వంటివి ఉన్నాయి' అని ఆ అధికారి చెప్పారు. మొత్తం ర్దదైన వీసాల్లో మూడింట రెండొంతులు నేరాలకు సంబంధించినవని అన్నారు. ఆ 6,000 వీసాల్లో సుమారు 4,000 సందర్శకుల చట్టాన్ని ఉల్లంఘించాయని ఆ అధికారి తెలిపారు. ఉగ్రవాదం మరియు భద్రతా కారణాలకు సంబంధించిన ఇమ్మిగ్రేషన్ మరియు జాతీయ భద్రతా చట్టంలోని విభాగాన్ని ఉటంకిస్తూ.. స్వల్ప సంఖ్య అయినప్పటికీ గణనీయంగా 200 నుండి 300 మధ్య వీసాలు ఐఎన్‌ఎ 3బి కింద రద్దు చేసినట్లు- తెలిపారు. వీసాలు రద్దు చేయబడిన విద్యార్థులు ఏ దేశాలకు చెందినవారు, వారు ఇప్పటికీ అమెరికాలోనే ఉన్నారా అన్న వివరాలను ఆ అధికారి వెల్లడించలేదు.

## కాంగోలో తిరుగబాటు దారుల కిరాతకం

**- కత్తులు, గొడ్డళ్లతో 52మంది నరికివేత**

**కాంగో,ఆగస్ట్19( వెలుతురు):**
ఆఫ్రికా దేశమైన కాంగోలో ఇస్లామిక్ స్టేట్ మద్దతు కలిగిన తిరుగుబాటు-దారులు రెచ్చిపోయారు. కత్తులు, గొడ్డళ్లతో 52 మందిని నరికి చంపేశారు. ఈవిషయాన్ని స్థానిక అధికారులు తెలిపారు. కాంగో దళాల చేతిలో ఓటమి పాలవడంతో రగిలిపోయిన అలైట్ డెమొక్రటిక్ ఫోర్సెస్ (ఏడీఎఫ్) సభ్యులు ఈ ఘాతుకానికి పాల్పడ్డారని అక్కడి అధికారి తెలిపారు. బెని, లుబెరో ప్రాంతాల్లోని పౌరులపై ఏడీఎఫ్ తిరుగుబాటుదారులు దాడికి పాల్పడినట్లు వెల్లడించారు. నిద్రపోతున్న ప్రజలను లేపి.. తాళ్లతో చేతులు కట్టి కత్తులు, గొడ్డళ్లతో అతికిరాతకంగా నరికి చంపారన్నారు. మెలియా గ్రామంలోనే దాదాపు 30 మంది ప్రాణాలు తీశారన్నారు. ఎనిమిది మంది మహిళలు, ఇద్దరు చిన్నారులతో సహా మొత్తం 52 మంది ప్రాణాలు కోల్పోయినట్లు- వివరించారు. ఇళ్లకు కూడా నిప్పంటించారని, మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉందన్నారు. ఇటీవల ఓ క్యాథలిక్ చర్చి ప్రాంగణంలో తిరుగుబాటు దారులు కాల్పులు జరిపారు. ఈ ఘటనలో 38 మంది ప్రాణాలు కోల్పోయారు. ఇస్లామిక్ స్టేట్‌తో ముడిపడి ఉన్న తిరుగుబాటు- సంస్థ ఏడీఎఫ్. ఈ సంస్థ ఉగాండా, డెమోక్రటిక్ రిపబ్లిక్ ఆఫ్ కాంగో సరిహద్దు ప్రాంతాల్లో కార్యకలాపాలను నిర్వహిస్తోంది. పౌరులే లక్ష్యంగా కొన్నేళ్లుగా దాడులకు పాల్పడుతోంది. 2013 నుంచి ఇప్పటివరకు దాదాపు 6వేల మందికి పైగా బలిగొన్నట్లు- నివేదికలు ఉన్నాయి. ఏడీఎఫ్‌పై అమెరికా, ఐరాస భద్రతామండలిలు ఆంక్షలు విధించాయి.



## ఒక ఛాయాచిత్రం వేయి భావాల నేత్రం

**- వేల కథనాలకు సరిసాటి ఓ చిత్రం**

**- ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవంలో ఆలపాటి**



**విజయవాడ,ఆగస్టు19( వెలుతురు):**
ఒక ఛాయాచిత్రం వేయి భావాల నేత్రమని.. వేల కథనాలకు సరిసాటి అని.. చరిత్రలో ఎన్నో చిత్రాలు ఇప్పటికీ మన మనసుల్లో పదిలంగా ఒదిగాయని, ఫొటో జర్నలిస్టులు భావితరాలకు ఫొటోల రూపంలో విలువైన విజ్ఞానాన్ని అందించే కార్యసాధకులని ఆంధ్రప్రదేశ్ సీఆర్ మీడియా అకాడమీ ఛైర్మన్ ఆలపాటి సురేష్ కుమార్ అన్నారు. 186వ ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవం సందర్భంగా ఆంధప్రదేశ్ ఫొటో జర్నలిస్టుల అసోసియేషన్ (ఏపీపీజేఏ) ఆధ్వర్యంలో నగరంలోని గాంధీనగర్ ప్రెస్ క్లబ్‌లో ప్రత్యేక కార్యక్రమం జరిగింది. ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవ వేడుకలు సందర్భంగా నిర్వహించిన ఫొటోగ్రఫీ పోటీ-లకు మొత్తం తొమ్మిది రాష్ట్రాల నుంచి స్పాట్ న్యూస్, జనరల్ కేటగిరీలో 552 ఫొటోలు రాగా 50 ఫొటోలకు బహుమతులు లభించాయి. వీటికి సంబంధించిన ఫొటోగ్రాఫర్లకు సీఆర్ మీడియా అకాడమీ ఛైర్మన్ ఆలపాటి సురేష్ కుమార్, కలెక్టర్ డా. జి.లక్ష్మీశ.. జర్నలిస్టు, ఫొటో జర్నలిస్టు అసోసియేషన్ల ప్రతినిధులతో కలిసి అవార్డులు ప్రదానం చేశారు. ఈ సందర్భంగా మీడియా అకాడమీ ఛైర్మన్ ఆలపాటి సురేష్‌కుమార్ మాట్లాడుతూ తన బాల్యం నుంచి ఫొటోగ్రఫీ అంటే ప్రత్యేక ఆసక్తి అని.. ఫొటోగ్రఫీ పోటీ-ల్లో గెలుపొందిన ప్రతి చిత్రం స్ఫూర్తిదాయకం, సందేశాత్మకమని పేర్కొన్నారు. ప్రతి సందర్భంలోనూ ఓ ప్రత్యేక కోణం తారసపడుతుందని.. ఆ సందర్భాన్ని పదునైన ఆలోచనలతో పట్టు-కొని దృశ్య రూపం ఇవ్వడంలోనే ఫొటోగ్రాఫర్ల చతురత ఉంటు-ందన్నారు. ది టెర్రర్ ఆఫ్ ది వార్, ది వల్చర్ అండ్ ది లిటిల్ గర్ల్ వంటి ఫొటోలు సృష్టించిన సంచలనాన్ని వివరించారు. ఫొటోగ్రఫీ పోటీ-ల్లో విజేతలుగా నిలిచిన వారికి అభినందనలు తెలియజేస్తున్నట్లు- తెలిపారు. ప్రపంచ వ్యాప్త ఫొటోగ్రాఫర్ల ఐక్యతను, వారి ప్రతిభను ప్రోత్సహించే లక్ష్యంతో ఏటా జరుపుకుంటు-న్న ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవం దోహదం చేస్తోందని సురేష్‌కుమార్ అన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు, కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లడం లోనూ.. లోటుపాట్లు- ఉంటే సరిదిద్దడంలోనూ ఫొటో జర్నలిస్టులు ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా నిలుస్తున్నారని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అన్నారు. వికసిత్ భారత్, స్వర్ణాంధ్ర సాకారానికి ఎన్నో వర్గాలు భాగస్వాములవుతున్నాయని.. ఈ క్రమంలో ఫొటో జర్నలిస్టులు కూడా కీలక భాగస్వాములే అని పేర్కొన్నారు. ఎంతో ఓపికతో నిబద్ధతతో ఫొటోగ్రాఫర్లు తీసిన చిత్రాలు మనిషి మెదళ్లను కదిలిస్తాయని, అంతటి మహత్తర శక్తి చిత్రానికి ఉంటు-ందని కలెక్టర్ లక్ష్మీశ పేర్కొన్నారు. ప్రపంచ ఫొటోగ్రఫీ పోటీ-ల్లో విజేతలుగా నిలిచిన ప్రతిఒక్కరికీ అభినందనలు తెలియజేస్తున్నట్లు- కలెక్టర్ లక్ష్మీశ తెలిపారు. ప్రపంచ ఫొటోగ్రఫీ పోటీలకు న్యాయనిర్ణేతలుగా వ్యవహరించిన సీనియర్ జర్నలిస్టు పీవీ కృష్ణారావు, సీనియర్ ఫొటో జర్నలిస్టులు సీహెచ్‌వీ మస్తాన్, సీహెచ్ నారాయణరావు, ఐ అండ్ పీఆర్ శాఖలో సీనియర్ ఫొటోగ్రాఫర్‌గా సుదీర్ఘకాలంగా సేవలందిస్తున్న వీవీ ప్రసాద్‌లను సత్కరించారు.

## వాయుగుండం ప్రభావంతో భారీ వర్షాలు

**- మత్స్యకారులు వేటకు వెళ్లవద్దు**

**- విశాఖ వాతావరణ కేంద్రం హెచ్చరిక**

**విశాఖపట్నం,ఆగస్టు19( వెలుతురు):**
వాతావరణ పరిస్థితిపై విశాక తుపాను హెచ్చరిక కేంద్రం అధికారి కుమార్ కీలక సమాచారం ఇచ్చారు. బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం వాయుగుండంగా మారిందని చెప్పారు. మంగళవారం నాడు మీడియాతో మాట్లాడిన ఆయన.. మత్స్యకారులు సముద్రంలో వేటకి వెళ్లొద్దని హితవు చెప్పారు.వాయుగుండం ప్రభావంతో ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా భారీ వర్షం కురిసే అవకాశం ఉందని జగన్నాథ్ కుమార్ తెలిపారు పార్వతీపురం మన్యం, అల్లూరి సీతారామరాజు, ఏలూరు జిల్లాలకు ఎల్లో అలెర్ట్ జారీ చేశారు. అన్ని పోర్టులలోనూ మూడో ప్రమాద హెచ్చరిక కొనసాగుతోందన్నారాయన. కోస్తా తీరం వెంబడి 45 నుంచి 55 కిలోమీటర్ల వేగంతో ఈదురు గాలులు వీస్తాయని.. మత్స్యకారులు వేటకు వెళ్లవొద్దని వాతావరణ శాఖ అధికారులు సూచించారు. ఒరిస్సాలోని భవానీ పట్నానికి 90 కిలోమీటర్ల దూరంలో వాయుగుండం కేంద్రీకృతమై ఉందన్నారు. ఈ వాయుగుండం దక్షిణ ఒరిస్సా, దక్షిణం చత్తీస్‌ఘడ్ మీదుగా ప్రయాణించి అల్ప పీడనముగా బలహీనపడే అవకాశం ఉందన్నారు. దీని ప్రభావంతో ఆంధప్రదేశ్ రాష్ట్రంలో పలుచోట్ల తేలికపాటి నుంచి భారీ వర్షాలు పడే అవకాశం ఉందని జగన్నాథ్ తెలిపారు. భారీ వర్ష సూచన నేపథ్యంలో ప్రజలు తగు జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులు సూచించారు. ముఖ్యంగా లోతట్టు- ప్రాంతాల ప్రజలు సురక్షితమైన ప్రాంతాలకు తరలి వెళ్లాలని సూచించారు. పిడుగులు పడే అవకాశం ఉన్న నేపథ్యంలో.. ప్రజలు బహిరంగ ప్రదేశాల్లో ఉండకూడదన్నారు. వ్యవసాయ పనులకు వెళ్లిన వారు చెట్ల కింద తలదాచుకోవద్దని సూచించారు. సురక్షితమైన ప్రాంతాల్లో ఉండాలన్నారు.

## బ్రిటన్‌లో జాత్యహంకార దాడి

**- ఇద్దరు సిక్కుల ఊచకోత**

**లండన్,ఆగస్ట్19( వెలుతురు):**
బ్రిటన్‌లో ఇద్దరు వ్యక్తులపై జాత్యహంకార దాడి ఘటన తీవ్ర కలకలం రేపుతోంది. ఈ ఘటనకు పాల్పడిన ముగ్గురు యువకులను పోలీసులు అరెస్టు చేశారు. ఈ దాడులకు సంబంధించిన దృశ్యాలు సామాజిక మాధ్యమాల్లో వైరల్ అవుతున్నాయి. శిరోమణి అకాలీదళ్‌కు నాయకత్వం వహిస్తున్న సుఖ్‌బీర్ సింగ్ బాదల్ తెలిపిన వివరాల ప్రకారం.. యూకేలోని వోల్వర్‌హాంప్టన్ రైల్వేస్టేషన్ వద్ద ఈనెల 15న ఈ ఘటన జరిగింది. ఇద్దరు సిక్కు వ్యక్తులపై ముగ్గురు యువకులు దాడి చేశారు. ఈ జాత్యహంకార దాడిని తాను పూర్తిగా ఖండిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈసందర్భంగా యూకేలోని సిక్కు ప్రవాసుల భద్రత గురించి అధికార ప్రభుత్వం వద్ద లేవనెత్తాలని విదేశాంగ మంత్రి జైశంకర్‌ను ఆయన కోరారు. బాధితులకు న్యాయం చేయాలని అక్కడి పోలీసులను అభ్యర్థించారు. ఇలాంటి ప్రవర్తనను సహించేది లేదని పోలీసులు హెచ్చరించారు. ఈ ఘటనకు సంబంధించిన ముగ్గురు యువకులను అదుపులోకి తీసుకున్నామని, దీనిపై విచారణ కొనసాగుతుందన్నారు. అయితే, ఆ తర్వాత బెయిల్‌పై నిందితులు విడుదలైనట్లు- తెలుస్తోంది. యూకే ఎంపీ సురీనా బ్రాకెన్‌రిడ్జ్ కూడా ఈ దాడిని ఖండించారు. ఘటనకు సంబంధించిన నివేదికలను తనకు అందజేయాలని పోలీసులను ఆదేశించారు. ఈసందర్భంగా వోల్వర్‌హాంప్టన్‌లోని ప్రజలంతా ఐక్యంగా ఉండాలని ఎంపీ పిలుపునిచ్చారు.

## మరాఠా యోధుడి ఖడ్గం సేకరణ



**ముంబయి,ఆగస్ట్19( వెలుతురు):**
17-18 శతాబ్దాల మధ్యకాలంలో మరాఠా సామ్రాజ్యాన్ని దేశంలోని ఇతర ప్రాంతాలకు విస్తరించిన యోధుడు ఒకటో రఘుజి భోంస్లేకి చెందిన ఖడ్గాన్ని మహారాష్ట్ర ప్రభుత్వం సేకరించింది. లండన్‌లో జరిగిన ఒక వేలంపాటలో చేజిక్కించుకున్న ఈ ఖడ్గాన్ని ముంబయికి తీసుకొచ్చారు. ఇది దేశ వారసత్వ సంపదను పునరుద్ధరించేందుకు ఉద్దేశించిన చర్య అని ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడణవీస్ అన్నారు. ఖడ్గాన్ని పి.ఎల్.దేశ్‌పాండే అకాడమీలో భద్రపరిచామని, సాంస్కృతిక శాఖ మంత్రి అశీశ్ షెలార్ అన్నారు. ఈ ఖడ్గాన్ని ఊరేగింపుగా తీసుకెళ్లేందుకు ఒక బైక్ ర్యాలీ నిర్వహించాలని ముందు నిర్ణయించారు కానీ భారీ వర్షాల కారణంగా దాన్ని రద్దు చేశారు. ఛత్రపతి షాహు మహారాజ్‌కు సేనాపతిగా పనిచేసిన రఘుజీ భోంస్లే నాగ్‌పూర్ సామ్రాజ్య స్థాపకునిగా ప్రసిద్ధుడు. ఆయన మరాఠా సామ్రాజ్యాన్ని బెంగాల్, ఒడిశా తదితర ప్రాంతాలకు విస్తరించారు.

## మండప నిర్వహాకులు

# భద్రతా చర్యలు పాటించాలి

**- ఈస్ట్ జోన్ డీసీపీ డాక్టర్ బి.బాలస్వామి ఐపిఎస్**




**హైదరాబాద్, వెలుతురు ఆగస్టు 19:**
వినాయక చవితి ఉత్సవాలను భక్తి భావంతో శాంతియుత వాతావరణంలో జరుపుకోవాలని ఈస్ట్ జోన్ డీసీపీ డాక్టర్ బి. బాలస్వామి ఐపిఎస్ సూచించారు. సెంట్రల్ పీస్ కమిటీ, ఈస్ట్ జోన్ పోలీసులు మంగళవారం అడికెమెట్, లలితానగర్ కమ్యూనిటీ హాల్లో మండప నిర్వహాకులతో ఏర్పాటు చేసిన సమావేశంలో డీసీపీ బాలస్వామి మాట్లాడారు. స్నేహ బంధం. ఐక్యత పెంపొందించడానికి నాడు బాలగంగాధర్ తిలక్ గణేష్ ఉత్సవాలను ప్రారంభించారని. అదే లక్ష్యం సంపూర్ణంగా పూర్తి చేయడానికి అందరూ కృషి చేయాలన్నారు. శాంతి భద్రతలకు విఘాతం కలగకుండా పండుగలు జరుపుకోవడానికి తీసుకోవాల్సిన జాగ్రత్తలపై సూచనలు చేశారు. పబ్లిక్ ప్రదేశాల్లో వినాయక విగ్రహాన్ని ప్రతిష్ఠించడానికి సంబంధిత శాఖల అనుమతి తప్పని సరిగా తీసుకోవాలన్నారు. వినాయక విగ్రహాన్ని ప్రతిష్ఠించిన వ్యక్తుల ఫోన్ నెంబర్లు, పేర్లను అధికారులకు తప్పనిసరిగా అందజేయాలన్నారు. గణపతి ఉత్సవ నిర్వహాకులు మండపాల ఏర్పాటులో భద్రతా చర్యలు పాటించాలని సూచించారు. విద్యుత్ కేబుల్స్ వాడాలని, టేపులను ఉపయోగించాలని, గౌజేస్ ధరించాలని, అవసరమైన సేఫ్టీ ప్రికాషన్స్ తీసుకోవాలనన్నారు. మండపాల వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ జె.నర్సయ్య, ఏసీపీలు ఎం.మట్టయ్య. హరీష్ కుమార్, శశాంక్ రెడ్డి. వివిధ పోలీస్ స్టేషన్ల సీఐలు, ఎస్ఐలు, పోలీసు సిబ్బంది. సెంట్రల్ పీస్ కమిటీ ఈస్ట్ జోన్ అధ్యక్షుడు ఎస్. నారాయణరెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ ఎన్.శరత్ శ్యామ్, డాక్టర్ యూసుఫ్ హామీది, మధుసూదన్ సోమాని, ఫరీదుద్దీన్, డాక్టర్ మజారోద్దీన్, కాలీద్ షా, బసంతి కౌర్, శ్రీలత, తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీలో

# సామాజిక న్యాయమెక్కడ ??

**- తెలుగువారికి ఇవ్వదలుచుకుంటే ఉపరాష్ట్రపతి అభ్యర్థిగా బీసీలు లేరా**

**- కాంగ్రెస్ పార్టీని ప్రశ్నించిన బీసీ నేత జాజుల లింగంగౌడ్**



**హైదరాబాద్ వెలుతురు ఆగస్టు 19:**
ఉపరాష్ట్రపతి అభ్యర్థి ఎంపిక విషయంలో కాంగ్రెస్ పార్టీ సామాజిక న్యాయాన్ని తుంగలో తొక్కిందని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతిరోజు సామాజిక న్యాయం గురించి మాట్లాడే కాంగ్రెస్ పార్టీ ఆచరణలో మాత్రం అగ్రకులాలకే ప్రాధాన్యత ఇస్తుందని అన్నారు. ఉపరాష్ట్రపతి అభ్యర్థిగా తెలుగువారినే నియమించదల్చుకుంటే బీసీలు పనికిరారా అని కాంగ్రెస్ పార్టీ అధినాయకత్వాన్ని ప్రశ్నిస్తున్నాం. ఇండియా కూటమిలో పెద్దన్న పాత్ర పోషిస్తున్న కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే ఎంపీ సీట్ల కేటాయింపుల్లో వివక్షత చూపినట్టే ఉప రాష్ట్రపతి అభ్యర్థి విషయంలో కూడా వివక్ష చూపారని లింగంగౌడ్ అన్నారు. విద్యార్థి యువజన పరిషత్ రాష్ట్ర అధ్యక్షులు బూర శ్రీనివాస్ గౌడ్ బీసీ విద్యార్థి సంఘం ఓయూ ఇన్చార్జి గోదా రవీందర్ పాల్గొన్నారు

# ఏం.రాజా రమణారెడ్డి ని శాలువాతో సత్కరించిన ఎంబీ కృష్ణ యాదవ్



**హైదరాబాద్ వెలుతురు ఆగస్టు 19:**
మంగళవారం రోజున అరణ్య భవన్ లో ఏం.రాజ రమణారెడ్డి అసిస్టెంట్ కన్జర్వేటివ్ ఫారెస్ట్ ఆఫీసర్ గారికి డిప్యూటీ కన్జర్వేటివ్ ఫారెస్ట్ ఆఫీసర్గా పదోన్నతి వచ్చిన సందర్భంగా శాలువాతో సత్కరించి రాజా రమణారెడ్డి ఫారెస్ట్ డిపార్ట్మెంట్ చేస్తున్న సేవలను ఇంకా ముందు ఉన్నత శిఖరాల్లో వెళ్లాలని చెప్పి టి జి ఓ హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు ఎంబి కృష్ణ యాదవ్. శ్రవణ్ కుమార్ గౌడ్. ఎండి భాష.తదితరులు పాల్గొన్నారు.

## విరిగిన ఇనుప గడ్డర్... రాకపోకలకు అంతరాయం...

**ఇనుప గడ్డర్ ను మరమ్మత్తు చేసి వాహనదారులకు ఇబ్బంది కలగకుండా చూడాలి...కార్పొరేటర్ రోజా దేవి రంగారావు**



**కూకట్ పల్లి ఆగస్ట్ 19 వెలుతురు:**
శేర్లింగంపల్లి నియోజకవర్గం వివేకానంద నగర్ డివిజన్ లోగల వడ్డేపల్లి ఎంక్లేవ్ సమీపంలో నాలా మీదుగా మాధవరం నగర్ కాలనీకి ఏర్పాటుచేసిన లింక్ రోడ్ పైన ఇనుప గడ్డర్ ను ఒక ఆటో డీ కొట్టడంతో గడ్డర్ వంగిపోయి పడిపోయే ప్రమాద స్థితిలో ఉన్న నేపథ్యంలో ఏ. ఈ నిఖిల్ తో కలిసి డివిజన్ కార్పొరేటర్ మాధవరం రోజా దేవి రంగారావు మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ ప్రస్తుతం కురుస్తున్న వర్షాల నేపథ్యంలో ఇనుప గడ్డర్ ఏ క్షణానైనా పడిపోయే ప్రమాదం ఉన్నందున ముందస్తు చర్యలుగా అక్కడి రోడ్డు పైన రాకపోకలు నిలిపివేశామని అన్నారు. వెంటనే వీలైనంత త్వరగా ఇనుప గడ్డర్ మరమ్మత్తు పనులు చేపట్టి వాహనదారుల రాకపోకలకు ఇబ్బంది కలగకుండా చూడాలని అధికారులను కోరారు.

## ప్రభుత్వం ఏర్పడి రెండు సంవత్సరాలు కావొస్తున్న

# ఉద్యోగుల సమస్యాలు పరిష్కారం కావడం లేదు

**- తెలంగాణ ఉద్యోగుల జేఏసీ జంగ్ సైరన్ కు పిలుపు**

**- అక్టోబర్ 12న చలో హైద్రాబాద్ కు ఉద్యోగుల పిలుపు**

**- ఉద్యోగుల జేఏసీ చైర్మన్ మారం జగదీశ్వర్, జనరల్ సెక్రెటరీ ఏలూరి శ్రీనివాస్ రావు**




**హైదరాబాద్ బషీర్బాగ్ వెలుతురు ఆగస్టు 19:**
ఉద్యోగుల డిమాండ్లపై రాష్ట్ర ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరిని నిరసిస్తూ తెలంగాణ ఉద్యోగుల జేఏసీ లక్ష మందితో జంగ్ సైరన్ కు పిలుపునిచ్చింది. ఇమేరకు మంగళవారం నాంపల్లి, టీఎన్జీఓ కేంద్ర కార్యాలయంలో ఉద్యోగ,ఉపాధ్యాయ, గెజిటెడ్ అధికారుల, కార్మిక, పెన్షనర్ ఐక్య కార్యాచరణ కమిటీ చైర్మన్ మారం జగదీశ్వర్, జనరల్ సెక్రెటరీ ఏలూరి శ్రీనివాస్ రావు లు సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా మారం జగదీశ్వర్ మాట్లాడుతూ మేము ప్రభుత్వ ఉద్యోగులమా లేక అడ్డ మీద కూలీలమా అనే విధంగా ప్రభుత్వం వ్యవహరిస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు.రాష్ట్ర ప్రభుత్వానికి తమ రాజ్యాంగ కల్పించిన హక్కుల సాధనకై అనేకమార్లు విన్నపాలు విజ్ఞప్తులు చేసినా కూడా మమ్మల్ని పట్టించుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు.క్రింది స్థాయి ఉద్యోగులు ఎదుర్కొంటున్న అనేక సమస్యలపై వారి ఒత్తిడి మేరకు జేఏసీ ఉద్యోగుల జంగ్ సైరన్ కు పిలుపునిచ్చామని పేర్కొన్నారు.ఇటీవల ఇద్దరు క్యాన్సర్ ఉద్యోగులు సెలైన్ బాటిల్లతో డబ్బుల కోసం మా టీఎన్జీఓ కార్యాలయానికి వచ్చారని వాళ్ళ బాధ చూడలేక మేము కన్నీళ్లు పెట్టుకున్నాం అని అన్నారు. పీఆర్సీ కమిటీ ప్రకటించి రెండు ఏండ్లు అవుతున్న ఇప్పటి వరకు కమిటీ నివేదిక ఇవ్వలేదని,దేశంలో ఎక్కడ లేని విధంగా మన రాష్ట్రంలో ఐదు డీఏలు పెండింగ్ లో ఉన్నాయన్నారు. ఉద్యోగ సంఘాలకు కొందరు మంత్రులు సమయం కూడా ఇవ్వకపోవడం తో పాటు ఉద్యోగ సంఘాల నాయకులను గుర్తు పట్టని మంత్రులు ఉండడం దురదృష్టం అన్నారు. ఉచిత పథకాల పేరుతో ప్రభుత్వాలు ప్రజాధనాన్ని విచ్చలవిడిగా ఖర్చు చేస్తున్నారుని విమర్శించారు.మా వెనుక ఏ పార్టీ లు లేవు మా సమస్య మా బాధ మేము చెప్పుకుంటున్నాము తప్ప మరేమీ లేదన్నారు. సెప్టెంబర్ 8వ తేదీ సెప్టెంబర్ 19వ తేదీ వరకు తెలంగాణ వ్యాప్తంగా బస్ యాత్ర ఉంటుందని అక్టోబర్ 12 న ఛలో హైదరాబాద్ కార్యక్రమం తీసుకున్నామని ఈ కార్యక్రమంలో రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ఉద్యోగులందరు పెద్ద ఎత్తున పాల్గొనాలని మారం జగదీశ్వర్ పిలుపునిచ్చారు. ఉద్యోగ జేఏసీ జనరల్ సెక్రటరీ ఏలూరి శ్రీనివాస్ రావు మాట్లాడుతూ మా ఉద్యోగులకు ఉన్న 63 డిమాండ్ లు పరిష్కారం చేయాలని, సంఘాల నాయకులు ప్రభుత్వానికి అమ్ముడు పోయామని మమ్ములను తిడుతున్నారుని వాపోయారు. మా సమస్యల పరిష్కారం కోసం సెప్టెంబర్ నుండి 15లక్షల మంది ఉద్యోగుల నిరసన గళంను ప్రభుత్వంకు వినిపించడానికి కార్యాచరణ ప్రకటించామని తెలిపారు. ఈకార్యక్రమంలో ముజీబ్ హుసేన్, సత్యనారాయణ, కస్తూరి వెంకటేష్, పర్వతాలు, సత్యనారాయణ గౌడ్, శ్రీనివాస్, శ్రీకాంత్, ఉమాదేవి తదితరులు పాల్గొన్నారు.

# సంప్రదాయ వేడుకలతో పాటు ప్రభుత్వ మొండి వైఖరికి ప్రతిస్పందనగా హక్కుల కోసం ఉద్యమ కార్యాచరణ పిలుపు









**మేడ్చల్ జిల్లా వెలుతురు ఆగస్టు 19:**
తెలంగాణ జాయింట్ యాక్షన్ కమిటీ చైర్మన్, తెలంగాణ నాన్ గజిటెడ్ ఆఫీసర్స్ యూనియన్ మెడ్చల్ మల్కాజిగిరి జిల్లా అధ్యక్షులు బి. రవి ప్రకాశ్ గారి ఆధ్వర్యంలో కలెక్టర్రేట్ ఐడిఓ కాంప్లెక్స్, అంటైపల్లి వద్ద జిల్లా కార్యవర్గ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో జిల్లా బాడీ పదాధికారులు, యూనిట్ మరియు ఫోరం అధ్యక్షులు, కార్యదర్శులు పాల్గొన్నారు. సభలో మాట్లాడుతూ రవి ప్రకాశ్ 2025 సభ్యత్వ నమోదు సమయానికి పూర్తి చేసి సంఘ బలం మరింతగా పెంచుకోవాలని పిలుపునిచ్చారు. కలెక్టర్రేట్ బోనాలు (ఆగస్టు 21) మరియు వినాయక చవితి (ఆగస్టు 27) వేడుకలను ఉద్యోగులు, కుటుంబ సభ్యులు అందరూ కలసికట్టుగా పాల్గొని, సంప్రదాయాన్ని నిలబెట్టుకోవాలని, భక్తి శ్రద్ధలతో ఘనంగా నిర్వహించాలని సూచించారు. ఇందుకోసం వేడుకల సమన్వయ కమిటీని ఏర్పాటు చేసి, ప్రతి కార్యక్రమం విజయవంతం అయ్యేలా సమష్టిగా పనిచేయాలని ఆయన అన్నారు. ఉద్యోగుల సమస్యల పరిష్కారంపై మాట్లాడుతూ, ప్రభుత్వం ఇచ్చిన మాట నిలబెట్టుకోకపోవడం, మొండి వైఖరి ప్రదర్శించడం వల్ల ఉద్యమ కార్యాచరణ తప్పనిసరి అయిందని ఆయన స్పష్టం చేశారు. ఉద్యోగులు%-%ఉపాధ్యాయులు%-%పెన్షనర్ల హక్కుల సాధన కోసం జిల్లా స్థాయిలో చైతన్య సదస్సులు నిర్వహించనున్నట్టు, అలాగే రాష్ట్ర స్థాయిలో అక్టోబర్ 12న హైదరాబాదులో "చలో హైదరాబాద్" పేరిట లక్ష మంది ఉద్యోగులు, ఉపాధ్యాయులు, పెన్షనర్లు పాల్గొనే భారీ "జంగ్ సైరన్" సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. యీ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి భరత్ కుమార్ కోశాధికారి శేషసాయి గిరికాంత్ వివిధ యూనిట్ల అధ్యక్ష కార్యదర్శులు కార్తీక్, అక్షయ్, నజీమా, వేణు గోపాల్, భాస్కర్ , మాణిక్యం తదితరులు పాల్గొన్నారు.

## రాజన్న ప్యామిలీ రెస్టారెంట్ ను ప్రారంభించిన ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం,

**కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర యువజన నాయకుడు మల్ రెడ్డి అభిషేక్ రెడ్డి**



**ఇబ్రహీంపట్నం వెలుతురు ఆగస్టు19:**
ఇబ్రహీంపట్నం మున్సిపాలిట ఖానాపూర్ గేట్ దగ్గర రాజన్న ప్యామిలీ రెస్టారెంట్ ప్రారంభోత్సవంలో ముఖ్యఅతిథులు గా పాల్గొన్న ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి తనయుడు మల్ రెడ్డి అభిషేక్ రెడ్డి, ఇబ్రహీంపట్నం మార్కెట్ కమిటీ చైర్మన్ కంబాలపల్లి గురునాథ్ రెడ్డి ఈ సందర్భంగా ప్యామిలీ రెస్టారెంట్ యజమానులు నీల శివరాజ్, గౌడ్. నాగరాజు కలిసి ముఖ్యఅతిథులను శాలువాతో ఘనంగా సన్మానించారు ఈ కార్యక్రమంలో జెనిగే వెంకటేష్ యాదవ్, కావాలి బుగ్గరాములు ముదిరాజ్ ఎద్మ నరేందర్ రెడ్డి. కావాలి శ్రీనివాస్ ముదిరాజ్, మాధగోని జంగయ్య గౌడ్, నీల లింగంగౌడ్, లొంగరి యాదగిరి పాలగుర్ల శేఖర్ గౌడ్ తాళ్ళ శ్రీనివాస్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు



## ఘనంగా ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవ వేడుకలు..

**కూకట్ పల్లి ఆగస్ట్ 19 వెలుతురు:**
జగద్గిరిగుట్ట ఫోటో అండ్ వీడియో గ్రాఫర్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో 186వ ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా అసోసియేషన్ అధ్యక్షులు కమ్మరి రామకృష్ణ చారి, రమేష్ రావు హాజరయ్యారు. ఈ సందర్భంగా రామకృష్ణ చారి మాట్లాడుతూ అసోసియేషన్ సభ్యులకు ఈఎస్ఐ కుటుంబ హెల్త్ కార్డు త్వరలోనే అందజేస్తామని ప్రకటించారు. అనంతరం రమేష్ రావు మాట్లాడుతూ ప్రపంచానికి తెలియాలంటే ఛాయా చిత్రమే ప్రత్యక్ష సాక్షి అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ ఫోటోగ్రాఫర్లు బాదం ఉమా శంకర్, ప్రభాకర్ రెడ్డి, మురళి, రాజేందర్, శ్రీనివాస్ సాగర్, విజయసాగర్, అంజయ్య సాగర్, చంద్రశేఖర్ చారి, నరసింహ చారి, రాఘవేంద్ర చారి, లక్ష్మణ్ నేత, లక్ష్మణ్, రాజు, జర్నలిస్టు గోపాల్, నాగేష్, కందుల ప్రసాద్, కళ్యాణ్, సురేష్, గోపి, రాజ్, వీరేష్ తదితరులు పాల్గొన్నారు.

# నాయిని బ్రాహ్మణ సంఘంకు స్థలం కేటాయించాలి

**నాయిని బ్రాహ్మణ సంఘం మంచాల మండలం అధ్యక్షుడు ఆశ్వాల బాల్ రాజు**



**మంచాల వెలుతురు ఆగస్టు19:**
మంచాల మండలం నాయిబ్రాహ్మణ సంఘంకు స్థలం కేటాయించాలి అని కోరుతూ మండలం నాయిని బ్రాహ్మణ సంఘం అధ్యక్షుడు అశ్వాల బాల్ రాజు ఆధ్వర్యంలో సంఘం నాయకులతో కలిసి మంచాల మండలం తహసీల్దార్ వెంకటప్రసాద్ కు విన తిపత్రం సమర్పించారు ఈసందర్భంగా మండలం సంఘం అధ్యక్షుడు బాల్ రాజు మాట్లాడుతూ మంచాల మండలంలో దాదాపు ఐదువందల నాయిని బ్రాహ్మణ కుటుంబాలు ఉంటాయి మాకు సంఘంకు మంచాల మండలం కేంద్రంలో నాయిని బ్రాహ్మణ సంఘంకు స్థలం కేటాయించాలని కొద్దిరోజుల క్రితం ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి కి తన నివాసానికి వెళ్లి సంఘం పెద్దలు అందరూ కలిసి వినతి పత్రం సమర్పించాటం జరిగింది వెంటనే స్పందించిన ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి ఎంపిడిఓ కి ఫోన్ చేసి నాయిని బ్రాహ్మణ సంఘనికి స్థలం చూపించాడి అని చెప్పటం జరిగింది వెంటనే వెళ్ళి ఎంపిడిఓ అధికారి బాలశంకర్ ని సంప్రదిస్తే తహసిల్దార్ ని కలవండి అని చెప్పటంతో మంగళవారం రోజున తహసిల్దార్ వెంకట ప్రసాద్ గారిని కలిసి మాకు వెంటనే నాయిని బ్రాహ్మణ సంఘంకు స్థలం కేటాయించాలి అని కొరటం జరిగింది అన్నారు వెంటనే ప్రభుత్వం స్పందించి నాయిని బ్రాహ్మణ సంఘంకు మంచాల మండలం కేంద్రంలోస్థలం కేటాయించాలని, కోరుతున్నాము ఈకార్యక్రమంలో మంచాల మండలం నాయి బ్రాహ్మణ సంఘం నాయకులు గౌరవ అధ్యక్షుడు ఎన్నిధుల సురేష్ ప్రధాన కార్యదర్శి అశ్వల వెంకటేష్ కోశాధికారి దేవరకొండ రమేష్ ఉపాధ్యక్షులు ఆమంచ జగన్ మండల చైర్ పర్సన్, మడుపు వెంకటేష్, అశ్వాల నరసింహ సహాయ కార్యదర్శి ఆమంచ సురేష్ సలహాదారులు ఎన్నుదు మహేష్ అశ్వాల ముత్యాలు అశ్వాల యాదగిరి అశ్వల రఘు అశ్వాల రాజు అశ్వాల మడుపు బాలరాజ్ అశ్వల శీను ఆమంచ రాజు అశ్వల జగన్ ఆమంచ రంజిత్ ఆమంచ రాములు దేవరకొండ ఆంజనేయులు అశ్వాల బాలరాజ్ రాచకొండ సురేష్ దేవరకొండ బాలరాజ్ అశ్వల జంగయ్య జంపాల శంకర్ దేవరకొండ నితిన్ ఆమంచ మల్లయ్య సంతోష్ తదితరులు పాల్గొన్నారు

## సెప్టెంబర్ 13న జాతీయ లోక్ అదాలత్ నిర్వహణ

- ఏర్పాట్లు చేసి, సమన్వయం చేసుకోవాలి.

- సమావేశంలో సీనియర్ సివిల్ కోర్టు జడ్జి జి.సబిత





**రామన్నపేట వెలుతురు న్యూస్ ఆగష్టు 19**

సెప్టెంబర్ 13 జాతీయ లోక్ అదాలత్ ను నిర్వహించి సత్వర పరిష్కార మార్గం చూపాలని రామన్నపేట సర్కిల్ పరిధిలోని పోలీసు అధికారులతో సీనియర్ సివిల్ కోర్టు జడ్జి జి.సబిత సమన్వయ సమావేశం నిరహించారు. ఈ సమావేశంలో జడ్జి మాట్లాడుతూ పెండింగ్ లో ఉన్న కేసులు వేగవంతంగా పరిష్కారం అయ్యేలా అన్ని విభాగాల అధికారులు, న్యాయవాదులు, సంబంధిత సిబ్బంది సమన్వయం తో పని చేయాలని సూచించారు. లోక్ అదాలత్ లో కేసులు పరిష్కరించుకోవడానికి కక్షిదారులకి అవగాహన కల్పించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో రామన్నపేట సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎన్.వెంకటేశ్వర్లు, మోత్కూరు సర్కిల్ ఇన్స్పెక్టర్ వెంకటేష్, రామన్నపేట, వలిగొండ, అడ్డగుడూరు ఎస్ఐ లు నాగరాజు, యుగేందర్ గౌడ్, వెంకట్ రెడ్డి, కోర్టు సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి నల్గొండ జిల్లా పదాధికారులకు జిల్లా అధ్యక్షులు నాగం వర్షిత్ రెడ్డి చేతుల మీదుగా నియామక పత్రం




**రామన్నపేట వెలుతురు న్యూస్ ఆగష్టు 19**

ఇటీవలే నూతనముగా ఏర్పడిన బిజెపి నల్గొండ జిల్లా పదాధికారులకు జిల్లా అధ్యక్షులు నాగం వర్షిత్ రెడ్డి వీరికి నియామక పత్రం అందజేసిన సందర్భంగా రామన్నపేట బిజెపి మండల అధ్యక్షులు బండ మధుకర్ రెడ్డి వీరికి సన్మానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు మాట్లాడుతూ జిల్లా కమిటీలో అన్ని సామాజిక వర్గాలకు అవకాశం కల్పించడం జరిగింది. అలాగే అందరూ సమిష్టిగా పార్టీ బలోపేతానికి కృషి చేయగలరని అలాగే కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్నటువంటి పథకాలని చిట్టచివరి పేదల వరకు చేరేలా జిల్లా పదాధికారులందరూ కృషి చేయాలని సూచన చేయడం జరిగింది.

## డాక్టరేట్ అందుకున్న వీరమల్ల రామ్ నరసింహ గౌడ్



**రామన్నపేట వెలుతురు న్యూస్ ఆగష్టు 19**

ప్రపంచంలోని ప్రముఖ ఉస్మానియా విశ్వవిద్యాలయం నుండి "84వ స్నాతకోత్సవం" సందర్బంగా" ఓయూ ఠాగూర్ అడిటోరియంలో" జరిగిన స్నాతకోత్సవంలో "ఓయూ కులపతి ఛాన్సలర్ రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ , ఇస్రో చైర్మన్ డాక్టర్ .నారాయణ్ , వీసీ కుమార్ మొగుళం" చేతుల మీదుగా "గౌరవ డాక్టరేట్" న్యాయ విభాగంలో (ఎల్ ఏ డబుల్యు ) అందుకున్న "భారస పార్టీ రాష్ట్ర నాయకులు,గడ్డిఅన్నారం వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ డాక్టర్ వీరమళ్ళ రామ్ నరసింహ గౌడ్.

## రామన్నపేటలో ప్రపంచ ఫోటో గ్రాఫి దినోత్సవం.



**రామన్నపేట వెలుతురు న్యూస్ ఆగష్టు 19**

మండల ఫోటోగ్రాఫర్స్ నేషనల్ ఫోటోగ్రఫీ డే సందర్భంగా లూయిస్ డాగురె చిత్రపటానికి పూలమాలలు అర్పించి తదుపరి కేక్ కటింగ్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో రామన్నపేట ఫోటో అండ్ వీడియోగ్రాఫర్స్ మండల అధ్యక్షులు మెడబోయిన ఉపేందర్. ప్రధాన కార్యదర్శి నామిని అశోక్ బాబు. జిల్లా ప్రచార కార్యదర్శి భాష మల్ల సంతోష్ కుమార్. జిల్లా సహాయ కార్యదర్శి జినుక స్వామి. మండల అధ్యక్షులు రుద్ర గణేష్, సలహాదారులు నాగటి యాదయ్య, మాజీ అధ్యక్షులు మొగిలి రమేష్, నకిరేకంటి మహేష్, నాగటి రవి, చిన్నగోని సైదులు తదితరులు పాల్గొన్నారు.

## రామన్నపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మొదటి సంవత్సరం విద్యార్థులకు ఎన్ సి సి ప్రవేశాలకు ఎంపిక కార్యక్రమం.

**రామన్నపేట వెలుతురు న్యూస్ ఆగష్టు 19**

స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల రామన్నపేట నందు ఈరోజు మొదటి సంవత్సరం విద్యార్థులకు ఎన్ సి సి లో ప్రవేశాలకు ఎంపిక కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఇందులో భాగంగా ఎన్ సి సి లో చేరే విద్యార్థులకు వివిధ శారీరక ధారుఢ్య పరీక్షలు, లిఖిత పరీక్షలు నిర్వహించి ఎంపిక చేయడం జరిగింది. డిగ్రీ కళాశాల రామన్నపేట ఎన్ సి సి ఆఫీసర్ డాక్టర్ రాచమల్ల శ్రీను ఆధ్వర్యంలో జరిగిన ఈకార్యక్రమంలో 31(టీ) బెటాలియన్ ఎన్ సి సి నల్గొండ కల్నల్ టి.లక్ష్మారెడ్డి హాజరై మాట్లాడుతూ విద్యార్థులు ఎన్ సి సి లో చేరడం ద్వారా విద్యార్థుల్లో దేశభక్తి, క్రమశిక్షణ, సత్ప్రవర్తన, సేవా దృక్పదాలు అలవాడతాయని చెప్పడం జరిగింది. కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ డాక్టర్ రహత్ ఖానం మాట్లాడుతూ విద్యార్థులు ఎన్ సి సి శిక్షణ పొంది మంచి పౌరులుగా మారాలని , దేశ సేవలో భాగస్వాములు కావాలని కోరారు. కళాశాల ఎన్సిసి ఆఫీసర్ డాక్టర్ రాచమల్ల శ్రీను మాట్లాడుతూ ఎన్సిసి లో శిక్షణ పొందిన విద్యార్థులకు భవిష్యత్తులో ఉన్నత చదువులు చదువుకోవడానికి, వివిధ ఉద్యోగాలు పొందడంలో రిజర్వేషన్లు ఉంటాయని, ముఖ్యంగా ఆర్మీ, పోలీస్ ఉద్యోగాలలో వీరికి ప్రత్యేక రిజర్వేషన్లు, వయో సడలింపులు ఉంటాయని చెప్పారు. ఈకార్యక్రమంలో 31(టీ) బెటాలియన్ ఎన్ సి సి నల్గొండ సుబేదార్ మేజర్ మాధవరావు, సుబేదార్ కొమ్ము మల్లయ్య, హవల్దార్ సురేష్, హవల్దార్ అజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.




## జేపల్లిలో ఘనంగా రేణుక ఎల్లమ్మ బోనాల వేడుకలు





**వెలుతురు, చారకొండ ఆగస్టు 19:**

చారకొండ మండలంలోని జేపల్లి గ్రా మంలో రేణుక ఎల్లమ్మ అమ్మవారి బోనాలు మంగళవారం రాత్రి ఘనం గా నిర్వహించారు. గ్రామ ప్రజలంద రూ గ్రామ దేవతల దేవాలయాలను అందంగా అలంకరించి దర్శించు కొని ప్రత్యేక పూజలు ని ర్వహించా రు. గ్రామంలో మహిళలందరూ ఉపవాసం ఉండి అమ్మవారిని దర్శించు కుని మొక్కులు తీర్చుకు న్నారు. ఈ సందర్భంగా సాయంత్రం మహిళలు, ఆడప డుచులు గ్రామ వీధుల్లో బోనాలు ఎత్తు కొని ఊరే గింపుగా బయలుదేరి డప్పుచ ప్పులతో నృత్యాలు చేస్తూ దీప, దూపనై వేద్యాలు సమర్పించి, కోరిన కోర్కెలు తీర్చాలని అమ్మ వారికి మొక్కులు సమ ర్పించుకు న్నారు. ఈ వేడుకల్లో భక్తులు, గ్రామప్రజలు, పలువురు నాయ కులు పెద్ద ఎత్తున పాల్గొని రేణుక ఎల్లమ్మ అమ్మవారికి భక్తిశ్రద్దలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. పంటలు సమృద్ధిగా పండాలని, ప్రజలు సుఖ సంతోషాలతో ఉండా లని అమ్మవారిని వేడుకున్నారు. అంతక ముందు గ్రామప్రజలు.. గ్రామదేవతలకు ప్ర త్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్ర మంలో గ్రామపెద్దలు, ప్రజ లు, చిన్నారులు, మహిళలు, యువకులు పెద్ద ఎత్తు న పాల్గొన్నారు.

## పదవి లేకున్నా ప్రజల్లో ఉండే వ్యక్తి కూసుకుంట్ల

### బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు మందుల సత్యం.




**మునుగోడు, ఆగస్ట్ 19 ( వెలుతురు):**

పదవి లేకున్నా నిరంతరం ప్రజల్లో ఉండే వ్యక్తి కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి అని అలాంటి నాయకుని కాంగ్రెస్ నాయకులు విమర్శిస్తే ఊరుకునేది లేదని బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు మందుల సత్యం,బిఆర్ఎస్ నాయకులు హెచ్చరించారు. మంగళవారం మండల కేంద్రంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మందుల సత్యం మాట్లాడారు. ఎప్పుడు ఏ పార్టీలో ఉంటాడో తెలియని నాయకుడు రాజగోపాల్ రెడ్డి అని విమర్శించారు. మునుగోడు ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డిది మన నియోజకవర్గం కాదని కనీసం నియోజకవర్గంలోని గ్రామాలు తెలువవని ఎద్దేవా చేశారు. అతనికి సొంత నియోజకవర్గం కాని మునుగోడు పై సవతి తల్లి ప్రేమే ఉంటుందని పేర్కొన్నారు. నిత్యం నియోజకవర్గాన్ని సొంత నిధులతో అభివృద్ధి చేస్తున్నానంటూ ప్రగల్భాలు పలకడమే తప్ప నియోజకవర్గంలో సొంత నిధులతో చేసిన అభివృద్ధి పనులు చూపించాలని సవాల్ విసిరారు. సోషల్ మీడియాలో హల్ చల్ తప్ప అభివృద్ధిలో శూన్యం అన్నారు. టికెట్ ఇచ్చి గెలిపించిన పార్టీనే మోసం చేసిన మహోన్నత వ్యక్తి రాజగోపాల్ రెడ్డి అని విమర్శించారు. కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి చేసిన అభివృద్ధి తప్ప నువ్వు ఏ ఒక్క ఊరిలో అయిన అభివృద్ధి శిలాఫలకము పెట్టినావ అని ప్రశ్నించారు. రాజగోపాల్ రెడ్డి మెప్పుకోసం, పదవుల కోసం తమ స్థాయికి మించి మాట్లాడడం సరికాదని ఎమ్మెల్యే అనుచరులు,కాంగ్రెస్ నాయకులు పై విమర్శ చేశారు. మంత్రి పదవిపై ఉన్న సోయి అభివృద్ధిపై లేదన్నారు. నియోజకవర్గ అభివృద్ధికి మళ్లీ మునుగోడు ఎమ్మెల్యేగా వచ్చేది కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డేనని ధీమా వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో బి ఆర్ ఎస్ మండల ప్రధాన కార్యదర్శి పగిళ్ల సతీష్, మండల సంయుక్త కార్యదర్శి మాదనబోయిన పరమేష్,మారగోని అంజయ్య గౌడ్,పోలగోని సైదులు గౌడ్,ఏరుకొండ శ్రీనివాస్,మేకల శ్రీనివాస్ రెడ్డి,దెందే మల్లేష్, ఎడవెల్లి సురేష్,శరత్ బాబు,సింగం సైదులు, అయితగోని విజయ్, బండారు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## హైదరాబాద్‌లో మరో దుర్ఘటన

### వినాయక విగ్రహం తరలిస్తుండగా విద్యుత్ షాక్ హైటెన్షన్ వైర్ తగలడంతో ఇద్దరు యువకుల దుర్మరణం

**హైదరాబాద్,ఆగస్ట్19( వెలుతురు):**

హైదరాబాద్ రామంతాపూర్‌లో శ్రీకృష్ణాష్టమి వేడుకుల్లో విషాదం మరువకముందే బండ్లగూడలో మరో ఘటన చోటుచేసుకున్నది. వినాయక విగ్రహాన్ని తీసుకెళ్తుండగా విద్యుత్ షాక్‌తో ఇద్దరు యువకులు మృతిచెందారు. కొందరు యువకులు భారీ వినాయక విగ్రహాన్ని తీసుకెళు _న్నారు. ఈ క్రమంలో బండ్లగూడ వద్ద లంబోదరుడి విగ్రహానికి హై టెన్షన్ వైరు తరగలడంతో ట్రాక్టర్‌కు విద్యుత్ షాక్ తగిలింది. దీంతో ఇద్దరు యువకులు అక్కడికక్కడే మరణించారు. మరో వ్యక్తి తీవ్రంగా గాయపడ్డారు. ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు సహాయక చర్యలు చేపట్టారు. గాయపడిని అఖిల్ అనే యువకుడిని దవాఖానకు తరలించారు. మృతులను టోని (21), వికాస్ (20)గా గుర్తించారు. కరెంటు షాక్‌తో ట్రాక్టర్ – టైర్లు పూర్తిగా కాలిపోయాయి. దీంతో క్రేన్ సహాయంతో వినాయక విగ్రహాన్ని అక్కడి నుంచి తరలించారు. ఈ ఘటనపై కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నారు. రామంతాపూర్‌లోని గోఖలేనగర్‌లో శ్రీకృష్ణాష్టమి వేడుకల సందర్భంగా రథంపై శ్రీకృష్ణుడి ఉరేగింపు కోసం ప్రత్యేక రథాన్ని తయారు చేశారు. ఆదివారం రాత్రి స్థానిక వీధుల్లో యాదవ సంఘం భవనం నుంచి శ్రీకృష్ణుడి ఉరేగింపు చేపట్టారు. ఓవైపు వర్షం పడుతుండగా మరోవైపు భక్తిశ్రద్ధలతో శ్రీకృష్ణుడి రథయాత్ర కొనసాగింది. ఉరేగింపు దాదాపు పూర్తయి తిరిగి రథాన్ని యాదవ సంఘ భవనం వద్ద పెట్టేందుకు వెళ్తుండగా రథాన్ని ముందుకు లాగుతున్న జీపు ఆగిపోయింది. మరో వంద అడుగుల దూరం ఉండటంతో చేతులతో తోస్తూ వెళ్లారు. మరో 50 అడుగుల దూరం ఉండగానే ఆకస్మాత్తుగా రథాన్ని



లాగుతున్న వాళ్లు గట్టిగా అరుస్తూ కిందపడి పోయారు. అప్పటికే రథంపై ఉన్న వాళ్లు ఏం జరిగిందో అర్థం కాక పరుగులు పెట్టారు. వేలాడుతున్న విద్యుత్తు తీగ రథానికి తగిలి షాక్ కొట్టింది. దీంతో వెనుక నుంచి తోస్తున్న వాళ్లు 9 మంది అపస్మార స్థితిలో పడిపోయారు. వారిని రక్షించేందుకు స్థానికులు కొందరికి సీపీఆర్ కూడా చేసినా ఫలితం లేకుండాపోయింది. ఐదుగురు అక్కడికక్కడే మృత్యువాత పడ్డారు. మరో నలుగురిని చికిత్స కోసం వివిధ దవాఖానాలకు తరలించారు.



## ఎంపిడిఓ గా జి.యుగంధర్ రెడ్డి బాధ్యతల స్వీకరణ

**మునుగోడు, ఆగస్ట్ 19 ( వెలుతురు):**

మండల పరిషత్ అభివృద్ధి అధికారిగా జి.యుగంధర్ రెడ్డి మంగళవారం బాధ్యతలను చేపట్టారు. జిహెచ్ఎంసి లో పనిచేస్తున్న యుగంధర్ రెడ్డిని మునుగోడు కు నియమించారు. ఇప్పటి వరకు ఇక్కడ ఇంచార్జ్ ఎంపిడిఓ గా పనిచేస్తున్న మేకల విజయభాస్కర్ ను గుర్రంపోడు కు బదిలీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ప్రజలకు అందించే సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు సత్వరమే అందేలా కృషి చేస్తానన్నారు. ఎంపిఓ, పంచాయతీ కార్యదర్శులు, కార్యాలయ సిబ్బంది నూతనంగా వచ్చిన ఎంపిడిఓ కు పూల బొకే ఇచ్చి శాలువాతో సన్మానించి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిఓ ఫర్వేజ్,పంచాయతీ కార్యదర్శులు చిత్రం రమేష్, కే.సరిత, శ్రీనివాస్, లింగస్వామి,భరత్ కార్యాలయ సిబ్బంది తదితరులు ఉన్నారు.

## భద్రాచలం వద్ద పెరుగుతున్న గోదావరి

**భద్రాచలం,ఆగస్టు19( వెలుతురు):**

ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలతో పాటు- ఎగువ ప్రాంతాల నుంచి వస్తున్న వరదనీటి వల్ల భద్రాచలం వద్ద గోదావరి ఉధృతంగా ప్రవహిస్తోంది. మంగళవారంఉదయానికి గోదావరి నీటిమట్టం 37 అడుగులకు చేరింది. స్నాన ఘట్టాల వద్ద చాలా మెట్లు- వరద నీటిలో మునిగాయి. కళ్యాణ కట్ట వరకు వరద నీరు చేరింది. దీంతో నదిలో స్నానాలు ఆచరించే భక్తులు లోపలికి వెళ్లొద్దని అధికారులు ఆదేశాలు జారీ చేశారు. పర్ణశాల వద్ద నార చీరల ప్రాంతం, సీతమ్మ విగ్రహం వరద నీటిలో మునిగాయి.

# జిల్లాలో బీజేపీని తిరుగులేని శక్తిలా బలోపేతం చేస్తాం

- దుర్గాప్రసాద్



**కూకట్ పల్లి ఆగస్టు 19 వెలుతురు :**
భారతీయ జనతా పార్టీ రంగారెడ్డి (అర్బన్) జిల్లా కార్యదర్శిగా నియమితులైన సీనియర్ నాయకులు కళ్యాణి దుర్గాప్రసాద్ నాయకులతో కలిసి మంగళవారం పార్టీ జిల్లా అధ్యక్షులు ఎన్.శ్రీనివాస్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి ఆయనను శాలువాతో సత్కరించి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ జిల్లా స్థాయిలో కొత్తగా పదవులు పొందిన నాయకులు మరింత బాధ్యతగా పని చేస్తూ పార్టీ బలోపేతానికి కృషి చేయాలని సూచించారు. అనంతరం దుర్గాప్రసాద్ మాట్లాడుతూ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అనుబంధ సంస్థల సభ్యులందరినీ కలుపుకుని ముందుకు సాగుతూ జిల్లాలో బీజేపీని తిరుగులేని శక్తిలా బలోపేతం చేసేందుకు కృషి చేస్తామని స్పష్టం చేశారు. రాబోయే ఎన్నికల్లో తెలంగాణ రాష్ట్రంలో బీజేపీని అధికారంలోకి తీసుకురావడమే తమ ప్రథమ కర్తవ్యంగా పని చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో శేరిలింగంపల్లి నియోజకవర్గానికి చెందిన పార్టీ నాయకులు చెన్నమనేని స్రవంతి, మణిభూషణ్ చారి, పలువురు జిల్లా నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## వర్షాలతో ప్రజలకు ఇబ్బందులు లేకుండా

# అధికారులు ప్రత్యేక శ్రద్ధ చూపాలి...

- కార్పొరేటర్ వెంకటేష్ గౌడ్



**కూకట్ పల్లి ఆగస్ట్ 19 వెలుతురు:**
ఇటీవల కురుస్తున్న భారీ వర్షాలతో ఆల్విన్ కాలనీ డివిజన్ ఎల్లమ్మ బండ పరిధిలోని గురుగోవింద్ సింగ్ కాలనీ లో వరద నీరు రోడ్డుపై ప్రవహిస్తూ కాలనీ వాసులకు ఇబ్బందిగా ఉందని తెలుసుకున్న డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ మంగళవారం కాలనీ లో పాదయాత్ర చేసి సమస్యను పరిశీలించారు. వరద నీటి సమస్య గురించి సంబంధిత అధికారులతో ఫోన్లో మాట్లాడి వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ గతంలో ఎన్నడూ లేని విధంగా భారీ వర్షాలు కురవడంతో కాలనీ లలో వరద నీరు రోడ్లపై ప్రవహిస్తూ సమస్యలు వస్తున్నాయని, వాటిని కూడా జిహెచ్ఎంసి, మాన్ సున్, హైడ్రా సిబ్బంది సకాలంలో స్పందించి వెంటనే పరిష్కరిస్తున్నారని అన్నారు. భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో ఎటువంటి ఇబ్బందులు కలిగిన,(ఎలక్ట్రికల్, రోడ్డు, డ్రైనేజీ, మంచి నీటి) వంటి సమస్య లు ఎదురైన, వెంటనే సంబంధిత అధికారులకు గాని, తమకు సంప్రదించాలని తెలిపారు. అదేవిధంగా వర్షాలను దృష్టిలో పెట్టుకొని లోతట్టు ప్రాంతాల పై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని జిహెచ్ఎంసి అధికారులు, మాన్ సున్ ఎమర్జెన్సీ టీమ్స్, డిజాస్టర్ మేనేజ్మెంట్ సిబ్బంది ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండి ప్రజలకు అందుబాటులో ఉంటూ ఎటువంటి ఇబ్బంది లేకుండ చూడాలని తెలిపారు. కార్యక్రమంలో మోజెస్, కె.శ్రీనివాస్, రాజుగౌడ్, షఫీ, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## 22వ తేదీన తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా బంద్



**జహీరాబాద్ వెలుతురు ఆగస్టు 19:**
జహీరాబాద్ పట్టణంలో ఈ రోజు కేఫ్ ఎతనిక్ లో వివిధ కుల సంఘల నాయకులందరూ ఈ నెల 22వ తేదీన జేఏసీ పిలుపు మేరకు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా బంద్ కు పిలుపునివ్వడం జరిగింది. జహీరాబాద్ పట్టణంలో బాహర్ వాలే హటావ్ తెలంగాణ బచావ్ అనే నినాదాలతో బంద్ కి పిలుపు ని ఇవ్వడం జరిగింది.తెలంగాణ తెచ్చుకుంది ఎవరి కోసం అని తెలంగాణ రాష్ట్ర ఉద్యమా కాలంలో ఎంతో మంది బలిదానాలు చేస్తే తెలంగాణ వచ్చింది అని జహీరాబాద్ పట్టణంలో వివిధ కుల సంఘాల నాయకులు అన్నారు.ఈ కారిక్రమంలో తెలంగాణ ఉద్యమకారులు రాములునేత,పెద్ద గోల్ల నారాయణ, తిన్మార్ నర్సిములు,మహమ్మద్ ఇమ్రాన్, మాదినం శివప్రసాద్, దిగ్వాల్ రామేష్,మంగాలి ప్రభు,దత్తు,ఉమేష్,సి. హేచ్ శ్రీనివాస్, ప్యార్ల దశరథ్, తదితరులు పాల్గొన్నాడం జరిగింది.

# కరీంనగర్ పార్లమెంట్ కార్యాలయంలో ఫోటోగ్రాఫర్లకు సన్మానం...

**కరీంనగర్ వెలుతురు ఆగస్టు 19:**



186 వ ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవ సందర్భంగా మంగళవారం రోజున పలువురు సీనియర్ ఫోటో జర్నలిస్ట్ లను ఫ్రెండ్స్ కల్చరల్ అకాడమీ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఫ్రెండ్స్ కల్చరర్ అకాడమీ అధ్యక్షులు, బిజెపి రాష్ట్ర నాయకులు సొల్లు అజయ్ వర్మ ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం సందర్భంగా ఫోటోగ్రాఫర్లకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఫోటోలు సందర్భాన్ని బట్టి కళాత్మకంగా బంధించచడం అంత సులభం కాదన్నారు. ఫొటోలు ఓ తీయని మధుర జ్ఞాపకాలుగా నిలిచిపోతాయన్నారు. మన గతాన్ని, అందుకు సంబంధించిన జ్ఞాపకాలను గుర్తు కు తీసుకువచ్చే ఏకైక ఆధారం ఫోటో చిత్రలేనన్నారు. కళాత్మక నైపుణ్యం క్షణాల్లో ఆలోచించే విధంగా ఫోటోలు ఉంటే , . ఆ ఫోటోలు చిరస్థాయిలో నిలిచిపోతాయని ,అవే మన్న్జపకాలన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నేతలు బండి సంపత్ కుమార్ , శానగోండ వాసు, బండ రమణారెడ్డి , మాజీ కార్పొరేటర్ అనుప్, కమలాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఎం ఈ ఓ కార్యాలయం వద్ద ఉపాధ్యాయుల ఆందోళన...

**కూకట్ పల్లి ఆగస్టు 19 వెలుతురు:**
కూకట్ పల్లి, బాలానగర్ మండల విద్యాధికారుల(ఎం ఈ ఓ ) పంచాయతీ చిలికి చిలికి గాలివానగా మారింది. ఏకంగా మండల విద్యాధికారి కార్యాలయాన్ని తమ ఎం ఈ ఓ కు అప్పగించాలని కూకట్ పల్లి మండల ఉపాధ్యాయులు నిరసన చేపట్టారు. మంగళవారం మధ్యాహ్న భోజన విరామ సమయంలో కూకట్ పల్లి మండలానికి చెందిన ఉపాధ్యాయులు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కూకట్ పల్లి పరిధిలోగల మండల విద్యాధి కార్యాలయం ఎదుట ఆందోళన చేశారు. కూకట్ పల్లి మండలం కు చెందిన మండల విద్యాధికారి కార్యాలయం లో గత కొంత కాలంగా బాలనగర్ ఎం ఈ ఓ తిష్ట వేశారు. దీంతో కూకట్ పల్లి ఎం ఈ ఓ కు కార్యాలయం లేకుండా పోయింది. కూకట్ పల్లి మండలానికి ఎం ఈ ఓ కార్యాలయం ఉండి కూడా లేనట్లే అయింది. కూకట్ పల్లి మండల పరిధిలోగల పాఠశాల విద్యార్థులకు ప్రభుత్వం అందించే యూనిఫామ్స్, పాఠ్యపుస్తకాలు, నోటు పుస్తకాలు, ఉపాధ్యాయులకు అందించే బోధన సామాగ్రి, డిజిటల్ యంత్ర పరికరాలు పెట్టుకోవడానికి కార్యాలయం లేక చాలా ఇబ్బందులకు గురవుతున్నారు. ఉపాధ్యాయులకు సంబంధించిన మెడికల్ బిల్స్ , రిటర్మెంట్ అయిన



ఉపాధ్యాయుల సర్వీస్ బుక్స్ జిల్లా పరిషత్ కార్యాలయం నుంచి కూకట్ పల్లి ఎం ఈ ఓ కార్యాలయానికి పోస్టల్ డిపార్ట్మెంట్ ద్వారా వచ్చి ఎవరు అందుబాటులో లేకపోవడం తో డోర్ లాక్ అంటూ తిరిగి వెళ్లడం జరుగుతుందని ఉపాధ్యాయులు భయాందోళనకు గురవుతున్నారు. అదేవిధంగా మండల విద్యాధికారి విద్యా వ్యవస్థకు సంబంధించిన ఏదైనా ఒక ప్రొసీడింగ్ తీయాలన్నా, మండల పరిధిలో విద్యా వ్యవస్థ పై ఏదైనా ఒక మీటింగ్ పెట్టాలన్న కనీసం కార్యాలయం లేకపోవడంతో ఉపాధ్యాయులు, ఎం ఈ ఓ చాలా ఇబ్బందులకు గురవుతున్నారు. కూకట్ పల్లి మండల పరిధిలో గల ఎం ఈ ఓ కార్యాలయమును కూకట్ పల్లి అధికారులకు అప్పగించాలని మండలంలో ఉపాధ్యాయులు డిమాండ్ చేస్తున్నారు. అయినా ఎవరు స్పందించకపోవడం తో ఉపాధ్యాయులు తమ నిరసనను తెలియజేశారు. ఇకనైనా ఉన్నత అధికారులు బాలానగర్ లోని ఎం ఈ ఓ కార్యాలయానికి సదరు ఎం ఈ ఓ ను పంపించాలని డిమాండ్ చేశారు.

## తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం

# ఆశాలకు వెంటనే పెండింగ్ జీతాలు ఇవ్వాలి...

### సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి ఐలాపురం రాజశేఖర్..

**కూకట్ పల్లి ఆగస్టు 19 వెలుతురు:**
ఆశా వర్కర్లకు జూలై, ఆగస్ట్ నెలల పారితోషికాలు గతంలో చెల్లించినట్లు ఆలస్యం చేయకుండా సకాలంలో వెంటనే ఫిక్సిడ్ వేతనం రూ.18 వేల రూపాయలు చెల్లించాలని సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి ఐలాపురం రాజశేఖర్ డిమాండ్ చేశారు. మంగళవారం బాలానగర్ పి హెచ్ సి మెడికల్ ఆఫీసర్ పద్మజ కీ ఆయన ఆశా వర్కర్లతో కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా రాజశేఖర్ మాట్లాడుతూ 2023 సెప్టెంబర్ అక్టోబర్ నెలల్లో రాష్ట్రవ్యాప్తంగా 15 రోజులు ఆశా వర్కర్లు నిరవధిక సమ్మె చేశారని సమ్మె సందర్భంగా ఆనాటి ఉన్నతాధికారులు ఆశా యూనియన్ (సిఐటియు) రాష్ట్ర కమిటీతో జరిపిన చర్చలు ఇచ్చిన కొన్ని నిర్దిష్టమైన హామీలను ఇప్పటికే అనేక సార్లు రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకువచ్చాం అన్నారు. గత ప్రభుత్వం ఆశా వర్కర్లకు ఇచ్చిన హామీలతో పాటు అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం తన మేనిఫెస్టోలో ఆశా వర్కర్లకు వేతనాలు




పెంచుతామని, ఉద్యోగ భద్రత కల్పిస్తామని ఇచ్చిన హామీలను కూడా అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వానికి అనేక విజ్ఞప్తులు చేశామని పేర్కొన్నారు. సమస్యల పరిష్కారం కోసం కోఠీ వద్ద జరిగిన ధర్నాల సందర్భంగా రాష్ట్ర ఉన్నతాధికారులు రూ.50 లక్షల ఇన్సూరెన్స్ ఇస్తామని, మట్టి ఖర్చులు రూ.50 వేలు ఇస్తామని, రిటైర్మెంట్ బెనిఫిట్స్, సెలవులు ఇస్తామని, టార్గెట్స్ రద్దు చేస్తామని, ప్రమోషన్స్ కల్పిస్తామని నిర్దిష్టమైన హామీలు ఇచ్చారని వెంటనే ఇచ్చిన వాగ్దానాలు అమలు చేయాలి పెండింగ్లో ఉన్న వేతనాలు చెల్లించాలి లేని పక్షంలో ఆందోళన పోరాటాలకు సిద్ధం అవుతామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఆశా వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు అనిత, సబియా, విజయలక్ష్మి, వినోద, మంజుల, అఖిల, సుమలత, రాజేశ్వరి, ధనలక్ష్మి, మేకల మౌనిక, కుమారి, రవళి, సుశీల ,లలిత, స్వాతి, తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు యూరియా అందించడంలో కాంగ్రెస్ సర్కార్ విఫలం...

**- యూరియాను బ్లాక్ మార్కెట్ చేస్తూ, దళారులు రైతులను నిలువు దోపిడీ చేస్తున్నారు.**

**- యూరియా కొరతపై కేంద్ర ప్రభుత్వాన్ని బద్నాం చేయడానికి కాంగ్రెస్ ప్రయత్నిస్తుంది..**

**- బిజెపి అసెంబ్లీ కన్వీనర్ దుబాల శ్రీనివాస్...**

**కరీంనగర్ వెలుతురు ఆగస్టు 19:**
వానాకాలం పంటలకు సాగుకు సరిపడా యూరియా అందించడంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం విఫలమైందని బిజెపి కరీంనగర్ అసెంబ్లీ కన్వీనర్ దూబల శ్రీనివాస్ అన్నారు. మంగళవారం కరీంనగర్లో ఆయన మాట్లాడుతూ యూరియా కోసం రైతులు అర గోస పడుతున్నారన్నారు. కేంద్ర ప్రభుత్వం రాష్ట్రానికి అందించాల్సిన కోటా ప్రకారం సరిపడా ఎరువులను అందిస్తున్న ప్రభుత్వం రైతులకు సక్రమంగా యూరియాను సరఫరా చేయలేకపోతుందన్నారు. ముఖ్యంగా యూరియా ను కొంతమంది బ్లాక్ మార్కెట్ చేస్తుంటే రాష్ట్ర ప్రభుత్వం చూసి



చూడనట్లుగా వ్యవహరించడం వల్ల ఈ పరిస్థితి వచ్చిందన్నారు. దీంతో యూరియాను బ్లాక్ మార్కెట్ చేసే దళారులు రెచ్చిపోతున్నారని , యూరియా విషయంలో తీవ్ర కొరతను సృష్టిస్తూ రైతులను ఇబ్బందులకు గురి చేస్తు, నిలువు దోపిడి చేస్తున్నారన్నారు. ముఖ్యంగా రాష్ట్రంలోని కాంగ్రెస్ రేవంత్ రెడ్డి ప్రభుత్వం యూరియా సరఫరా విషయంలో కేంద్ర ప్రభుత్వాన్ని బద్నాం చేయడానికి శతవిధ ప్రయత్నాలు చేస్తుందని ఆయన ఘాటుగా విమర్శించారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా యూరియా కొరత ఇక్కడ ఎందుకు ఉంటుందని ఆయన ప్రశ్నించారు. ఉమ్మడి జిల్లాలో రామగుండం లాంటి ఎరువుల కర్మాగారాన్ని పునరుద్ధరించి యూరియా కొరత లేకుండా చూడడానికి కేంద్ర ప్రభుత్వం చర్యలు చేపట్టిన విషయాన్ని ముఖ్యంగారైతులు గ్రహించాలన్నారు. యూరియా విషయంలో కేంద్ర ప్రభుత్వంపై కాంగ్రెస్ చేస్తున్న తప్పుడు ప్రచారాన్ని ఎవరు నమ్మవద్దన్నారు. ఇప్పటికైనా రేవంత్ రెడ్డి ప్రభుత్వం యూరియా విషయంలో రాజకీయాలు మానుకొని , రైతులను గోస పెట్టకుండా సరిపడా యూరియాను అన్నదాతలకు అందించడానికి తగిన చర్యలు చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు.

# డాక్టరేట్ సాధించిన మల్కాపురం జెడ్పి ఉన్నత పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ భావన

### ఇస్రో శాస్త్రవేత్త డాక్టర్ వి నారాయణ ఉస్మానియా వైస్ ఛాన్సర్ ప్రొఫెసర్ ఎం కుమార్ చేతులమీదుగా డాక్టరేట్ పట్టా అందుకుంటున్న భావన




**చౌటుప్పల్ మండలం వెలుతురు ఆగస్టు 19:**
చౌటుప్పల్ మండలం దండు మల్కాపురం లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ అనలూరి భావన డాక్టరేట్ సాధించారు. ఉస్మానియా విశ్వవిద్యాలయంలో మంగళవారం నిర్వహించిన 84వ స్నాతకోత్సవంలో ఇస్రో శాస్త్రవేత్త డాక్టర్ వి. నారాయణ, ఉస్మానియా విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సర్ ప్రొఫెసర్ ఎం. కుమార్ ల చేతులమీదుగా ఆమె డాక్టరేట్ పట్టాను స్వీకరించారు. భావన హైదరాబాదులోని ప్రభుత్వ కళాశాలలో బీపీఈడి, ఉస్మానియా విశ్వవిద్యాలయంలో ఎంపీఈడీ పూర్తిచేసి 2000 సంవత్సరంలో వ్యాయామ ఉపాధ్యాయురాలిగా ఉద్యోగంలో చేరారు. తన ఉద్యోగ



జీవితంలో ఇప్పటివరకు 50 మంది హై స్కూలు విద్యార్థులను జాతీయస్థాయి, మరో వంద మంది విద్యార్థులను రాష్ట్రస్థాయి క్రీడాకారులుగా తీర్చిదిద్దారు. తాను సైతం జాతీయస్థాయి క్రీడా పోటీల్లో, జాతీయ, అంతర్జాతీయ సెమినార్లలో పాల్గొని తన ప్రతిభను ప్రదర్శించారు. దండు మల్కాపురం జెడ్పి ఉన్నత పాఠశాలలో ఫిజికల్ డైరెక్టర్ గా పని చేస్తూనే





“విద్యార్థులపై ఆటలు ఎలాంటి ప్రభావాన్ని చూపిస్తాయి” అనే అంశంపై ఉస్మానియా విశ్వవిద్యాలయం డీన్ లక్ష్మీకాంత్ రాథోడ్ మార్గదర్శకత్వంలో పరిశోధన పత్రం సమర్పించి డాక్టరేట్ సాధించారు. ఈమె గతంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చేతుల మీదుగా ఉత్తమ క్రీడాకారిణిగా పురస్కారాన్ని అందుకున్నారు. పీహెచ్డీ సాధించినందుకు సంతోషంగా ఉందని భావన తెలిపారు. తాను చిన్నతనం నుంచి క్రీడల్లో ఆసక్తి చూపించేదాన్ని, వేల మంది విద్యార్థులకు క్రీడల్లో శిక్షణను ఇచ్చానని భావన తెలిపారు. విద్యార్థులను ఉత్తమ క్రీడాకారులుగా తీర్చిదిద్దుతానని తెలిపారు. తన భర్త నారాయణ సహకారం, ప్రోత్సాహంతో తాను మరిన్ని విజయాలు సాధించేందుకు కృషి చేస్తానని చెప్పారు.

# భారీ వర్షాలకు కూలిన ఇల్లు

## - దిక్కు తోచని స్థితిలో కుటుంబీకులు



**వెలుతురు మంచిర్యాల జిల్లా ప్రతినిధి ఆగస్టు 19**

మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి పట్టణంలోని ఇంక్లైన్ బస్సు కి చెందిన శంకర్ అనే నాయి బ్రాహ్మణ వ్యక్తికి చెందిన ఇల్లు గత వారం రోజుల కుడుస్తున్న భారీ వర్షాలకు కూలిపోయింది ఇంట్లో ఉన్న వస్తువులు బియ్యం పప్పులు తడిసి ముద్దాయి దిక్కుతోచని స్థితిలో ఇద్దరు పిల్లలతో సహా కుటుంబీకులు ఎక్కడ ఉండాలో తెలియక వెలుతురు ప్రతినిధి ప్రవీణ్ కుమార్ తో కన్నీరు కార్చారు. ఉన్నంత అధికారులు రెవెన్యూ అధికారులు ప్రజా ప్రతినిధులు తమను ఆదుకోవాలని ఆవేదన వెళ్లబుచ్చుకున్నారు. ప్రస్తుతం శంకర్ కుటుంబం ఆదుకుని దిశగా ప్రభుత్వం అధికారులు ప్రజాప్రతినిధులు ఆదుకోవాలని ఎదురుచూస్తున్నారు

# రానున్న స్థానిక ఎన్నికల్లో మహిళలు సత్తా చాటాలి

## - జహీరాబాద్ నియోజకవర్గ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు అస్మా



**జహీరాబాద్ వెలుతురు ఆగష్టు 19:**

రాజకీయాలలో మహిళల భాగస్వామ్యం సమాజానికి ఎంతో అవసరమని సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ నియోజకవర్గ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు అస్మా అన్నారు. న్యాల్కల్ మండలంలోని మామిడ్గి గ్రామంలో మహిళా కాంగ్రెస్ మండల మైనారిటి మహిళా నాయకురాళ్ల సమావేశంలో వారు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఆమె మాట్లాడుతూ... రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో మహిళలు అధికంగా పాల్గొని సత్తా చాటాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా పాలన ప్రభుత్వంలో ప్రతి ఇంటికి పథకం అందించాలనే ఉద్దేశ్యంతో అనేక ప్రభుత్వ పథకాలను ప్రవేశపెట్టిందని తెలిపారు. అర్హులైన వారికి అందే విధంగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. రాజకీయాలలో మహిళల భాగస్వామ్యం సమాజానికి ఎంతో అవసరం, ఎందుకంటే ఇది ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేస్తుందని, అన్ని రంగాలలో సమానత్వాన్ని ప్రోత్సహిస్తుందని తెలిపారు. మహిళలు రాజకీయాల్లో పరోక్షంగా వస్తున్నప్పటికి ప్రత్యక్షంగా రావడానికి గ్రామీణ నేపథ్యం అడ్డు కాకూడదని అన్నారు. మహిళా కాంగ్రెస్ లో మహిళలు చేరాలని త్వరలో మహిళా మండల కమిటీలు ప్రకటించనున్నట్లు ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో సుమైయ్యా, వసీం బేగం, ఆసియా బేగం, రెహనా బేగం, సమీన్ బేగం, నజమా బేగం, వహీదా బేగం, సల్మా బేగం, మున్నీ బేగం, తస్లీమా బేగం, ఆసియా బీ, అలీమా బేగం, మల్లికా బేగం, రుఖియా బేగం తదితరులు పాల్గొన్నారు.

# సబ్ కలెక్టర్ ను సన్మానించిన అంగన్వాడీ టీచర్లు

**వెలుతురు నారాయణఖేడ్ ఆగస్టు 19 :**

నారాయణఖేడ్ సబ్ కలెక్టర్ ఉమా భారతిని గారిని సన్మానించిన అంగన్వాడీ



టీచర్లు ఈ సందర్భంగా నూతనంగా సబ్ కలెక్టర్ ఏర్పాటు చేయడంతో సబ్ కలెక్టర్ గారిని నారాయణఖేడ్ ప్రాజెక్టు పరిధిలో ఉన్న అంగన్వాడీ టీచర్లు సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ మేడం గారు మాట్లాడుతూ విధుల పట్ల నిర్లక్ష్యం వహించరాదన్నారు అంగన్వాడి పిల్లలను అంగన్వాడీ సెంటర్లో ఆడుతూ పాడుతూ కార్యక్రమాలు నిర్వహించాలన్నారు ఈ కార్యక్రమంలో అంగన్వాడి యూనియన్ నాయకురాలు వీణకుమారి నిర్మల విద్యావతి పుణ్యవతి రాధా సంగీత జ్యోతి విద్యావతి రుక్మిణి ఏఐటీయూసీ జిల్లా ఉప ప్రధాన కార్యదర్శి చిరంజీవి సతీష్ రాము ఆశోక్ తదితరులు పాల్గొన్నారు.

# కంటి ఆపరేషన్లు చేయించుకున్న వారికి మరోసారి పరీక్షలు

**- మర్రిగూడెం మండలంలో కంటి ఆపరేషన్లు చేయించుకున్న 171 మంది కి సెకండ్ రివ్యూ**

**మర్రిగూడెం వెలుతురు ఆగస్టు 19:**

కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో జూలై 13న మర్రిగూడ మండలంలో ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు.. ఈ ఉచిత కంటి వైద్య శిబిరంలో 900 మందికి కంటి పరీక్షలు నిర్వహించగా వారిలో 220 మంది కంటి ఆపరేషన్లకు ఎంపికయ్యారు... ఎంపికైన వారిలో 171 మందికి కంటి ఆపరేషన్లు పూర్తి చేశారు. కంటి ఆపరేషన్లు పూర్తయిన వారి కన్ను పనితీరు ఎలా ఉందనే దాని పై మంగళవారం రోజున మర్రిగూడ లో డాక్టర్లు మరోసారి కండ్లను పరీక్షించారు.. ఆపరేషన్ చేసిన కన్ను పనితీరును



ఎంపిక చేసి వారికి కళ్ళజోళ్ళు అందించారు... మర్రిగూడ మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన 245 మంది కి కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ ఉచితంగా అందించిన కళ్ళజోళ్ల ను స్థానిక నాయకులు పంపిణీ చేశారు. రాజ్ గోపాల్ రెడ్డి దయవల్ల ఉచితంగా అందించిన కళ్ళజోడు పెట్టుకొని పేపర్ క్లియర్ గా చదువుతున్నామని,, రాజగోపాల్ రెడ్డి నాలుగుకాలాలపాటు చల్లగా





కంటిచూపు ను పరిశీలించి సలహాలు సూచనలు అందించారు.. అదేవిధంగా వైద్య శిబిరంలో ఆపరేషన్ అవసరం లేకుండా దూరపు చూపు దగ్గర చూపు సమస్యతో బాధపడుతున్న వారిని బతకాలని ఆశీర్వదించారు దూరపు చూపు దగ్గర చూపుతో బాధపడుతున్న వ్యక్తులు

# ఆశా వర్కర్స్ కు కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలి

**- ఉద్యోగ భద్రత కల్పించాలి...**

**- ఈఎస్ఐ, పి ఏఫ్ ప్రతినెలా వేతనాలు వచ్చేలా చూడాలి...**

**- ఆశ వర్కర్స్ పట్ల కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల చిన్న చూపు తగదు...**

**జహీరాబాద్ వెలుతురు ఆగష్టు 19:**

గ్రామీణ ప్రాంతాలలో పెద్ద ఎత్తున వైద్య సేవలందిస్తున్న ఆశ వర్కర్లకు కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలని తెలంగాణ ఆశ వర్కర్స్ యూనియన్(సిఐటియు) రాష్ట్ర అధ్యక్షులు జయలక్ష్మి డిమాండ్ చేశారు. మంగళవారం జహీరాబాద్ పట్టణంలోని భీంభవన్ ఫంక్షన్ హాల్ లో జరిగిన యూనియన్ జిల్లా మహాసభల సందర్భంగా ఆమె ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఆశ వర్కర్లను చిన్నచూపు చూస్తూ కనీస వేతనాలు అమలు చేయకుండా బడుగు బలహీన వర్గాలైన మహిళలు పనిచేస్తున్నారనే కనీస అంకిత జ్ఞానం లేకుండా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మొండి వైఖరి అవలంబించడం సరైనది కాదని అన్నారు. తక్షణమే కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలని, పని భారం తగ్గించి అనవసరమైన పనులు చేయించరాదని, ఉద్యోగ భద్రత కల్పించాలని, స్పూటమి ఏ ఎన్ సీ టార్గెట్లను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. స్పుటమీ టెస్ట్, ఏఎన్సి టార్గెట్లతో అనేక రకాల వేధింపులకు



గురవుతున్నారని, ఆశ వర్కర్ల ఆరోగ్యాలు పాడవుతున్నాయని పేర్కొన్నారు. అందరి ఆరోగ్య బాగోగులు చూసే ఆశ వర్కర్ల ఆరోగ్యాలు కూడా చూసుకోవలసిన బాధ్యత ప్రభుత్వానికి ఉందని అన్నారు. టార్గెట్లు నెరవేరకపోతే ఉద్యోగాలకు రాజీనామా చేయాలని హెచ్చరిస్తున్నారని అన్నారు. ఈఎస్ఐ, పిఎఫ్ కనీస వేతనాలు ఉద్యోగ భద్రత కోసం భవిష్యత్తులో పెద్ద ఎత్తున ఆందోళన కకార్యక్రమాలు పోరాటాలు నిర్వహిస్తామని అన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న కార్మిక ప్రజావ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా కార్మిక వర్గం ఆశ వర్కర్లు ఐక్యంగా పోరాడాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా కార్యదర్శి సాయిలు, సహాయ కార్యదర్శి ఎస్.మహిపాల్, ఆషా యూనియన్ జిల్లా కార్యదర్శి యశోద, నాయకులు లక్ష్మి, శశికళ, నందమ్మ, శ్యామల, శశిరేఖ, గంగ, ప్రశాంతి , విత్తాబాయి తదితరులున్నారు.

# కాళేశ్వరం కమిషన్‌పై హైకోర్టులో సవాల్

**- నివేదికపై స్టే ఇవ్వాలని కెసిఆర్, హరీష్ రావు పిటిషన్లు**

**- త్వరలో అసెంబ్లీలో చర్చకు రానున్న సమయంలో పిటిషన్లు**

**- హైకోర్టుకు ఎక్కడంతో మరోమారు కాళేశ్వరంపై సర్వత్రా చర్చ**



**హైదరాబాద్,ఆగస్టు19( వెలుతురు):**

కాళేశ్వరంపై జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ నివేదికను సవాల్ చేస్తూ మాజీ సీఎం కేసీఆర్, మాజీ మంత్రి హరీశ్‌రావు హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ప్రస్తుతం ఈ పిటిషన్ హైకోర్టు రిజిస్ట్రీ పరిశీలనలో ఉంది. జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్‌కు విచారణ అర్హత లేదని, కమిషన్ నివేదికను కొట్టివేయాలని కోరారు. జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ తమ విజ్ఞప్తులను పరిగణనలోకి తీసుకోలేదని పిటిషన్‌లో పేర్కొన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టుపై జస్టిస్ పీసీ ఘోష్ ఛైర్మన్‌గా జ్యుడిషియల్ కమిషన్‌ను రాష్ట్ర ప్రభుత్వం విచారణకు నియమించింది. దాదాపు 16 నెలలు ఘోష్ కమిషన్.. నాటి ముఖ్యమంత్రి, అప్పటి సాగునీటి, ఆర్థిక మంత్రులు.. ఐఏఎస్, ఇంజినీరింగ్ అధికారులు, నిర్మాణ సంస్థలు, ప్రజాసంఘాలు, పాత్రికేయులు, ముందుకొచ్చిన ప్రజల నుంచి సమాచారాన్ని సేకరించింది. కేసీఆర్, హరీశ్‌రావు, ఈటలను ప్రశ్నించి... వారి వివరణను విశ్లేషించింది. గత నెల 31వ తేదీన నివేదికను రాష్ట్ర ప్రభుత్వానికి అందజేసింది. కమిషన్ నివేదికను మంత్రివర్గం ఆమోదించిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో కాళేశ్వరం కమిషన్ రిపోర్టుపై హైకోర్టుకు వెళ్లారు. ఈ మేరకు ఇద్దరు హైకోర్టులో వేర్వేరు పిటిషన్లు దాఖలు చేశారు. రాజకీయ కక్ష సాధింపులో భాగంగానే ప్రభుత్వం కాళేశ్వరం కమిషన్ వేసిందని.. కమిషన్ నివేదికపై స్టే ఇవ్వాలని కేసీఆర్, హరీష్ విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వానికి ఏది కావాలో కమిషన్ నివేదిక ఆ రకంగా ఉందని ఆరోపించారు. వీరి పిటిషన్లు 2025, ఆగస్ట్ 20న విచారణకు వచ్చే అవకాశం ఉన్నట్లు– తెలిసింది. కేసీఆర్, హరీష్ రావు పిటిషన్లపై హైకోర్టు ఎలాంటి నిర్ణయం తీసుకుంటుందని ఉత్కంఠ నెలకొంది. గత బీఆర్ఎస్ ప్రభుత్వం నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్ట్‌లో భాగమైన మేడిగడ్డ, సుందిళ్ల, అన్నారం బారాజ్‌ల నిర్మాణంలో జరిగిన అవకతవకలపై విచారణ కోసం కాంగ్రెస్ ప్రభుత్వం కాళేశ్వరం కమిషన్ ఏర్పాటు– చేసిన సంగతి తెలిసిందే. 2024, మార్చి 14న జస్టిస్ పీసీ ఘోష్ నేతృత్వంలో ఏర్పా–టైన ఏకసభ్య న్యాయవిచారణ కమిషన్ దాదాపు 15 నెలల పాటు విచారణ జరిపింది. వీటికి సంబంధించిన డీపీఆర్, డిజైన్లను పరిశీలించిన కమిషన్.. విజిలెన్స్ రిపోర్ట్ ఆధారంగా ఇరిగేషన్ శాఖ అధికారులు, కాంట్రాక్టర్లు, రాజకీయ నాయకులను విచారించింది. విచారణలో భాగంగా అప్పటి సీఎం కేసీఆర్, ఆర్థిక శాఖ మంత్రి ఈటల రాజేందర్, ఇరిగేషన్ మినిస్టర్ హరీష్ రావును కూడా కమిషన్ విచారించింది. అధికారులు, క్రాంటాక్టర్లు, రాజకీయ నాయకులు ఇలా మొత్తం 115 మందిని విచారించి వారి స్టే–టె–÷–మంట్లు– రికార్డ్ చేసింది కమిషన్. వారి వాంగ్మూలాలను విశ్లేషించి తుది రిపోర్టును తయారు చేసి ప్రభుత్వానికి సమర్పించింది. కాళేశ్వరం ఫైనల్ రిపోర్ట్ ప్రభుత్వానికి చేరడంతో అందులో ఏముందనే దానిపై ఉత్కంఠ నెలకొంది. కాళేశ్వరం కమిషన్ రిపోర్ట్ కాపీ ఇవ్వాలని బీఆర్ఎస్ ప్రభుత్వానికి కోరగా.. అందుకు సర్కార్ నో చెప్పింది. కాళేశ్వరం కమిషన్ రిపోర్టును నేరుగా అసెంబ్లీలోనే టేబుల్ చేసి చర్చ జరుపుతామని స్పష్టం చేసింది. ఈ తరుణంలో కాళేశ్వరం కమిషన్ రిపోర్టుపై స్టే ఇవ్వాలని కోరుతూ కేసీఆర్, హరీష్ రావు కోర్టు మెట్లు ఎక్కడం రాష్ట్ర రాజకీయాల్లో హాట్ టాపిక్‌గా మారింది.

# జహీరాబాద్ లో ఘనంగా ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవ వేడుకలు



**జహీరాబాద్ వెలుతురు ఆగష్టు 19:**

ప్రతి క్షణాన్ని శాశ్వత జ్ఞాపకంగా నిలుపగలిగేది ఫోటోగ్రఫీ మాత్రమేనని, అది కేవలం ఒక కళ మాత్రమే కాకుండా సమాజాన్ని ప్రతిబింబించే అద్దమని జహీరాబాద్ నియోజకవర్గం ఫోటో, వీడియోగ్రాఫర్ల యూనియన్ అధ్యక్షులు హన్మంత్ రావు అన్నారు. ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం సందర్భంగా సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ పట్టణంలోని ఓ ప్రయివేట్ ఫంక్షన్ హాల్లో ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ సందర్బంగా యూనియన్ సభ్యులు మాట్లాడుతూ ఫోటో ఒక మధుర జ్ఞాపకాన్ని భవిష్యత్తుకు అందించే అద్భుత సాధనం అని పేర్కొన్నారు. ఈ వేడుకలో రాష్ట్ర, జిల్లా స్థాయి నాయకులు, స్థానిక ప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఉత్సాహాన్ని నింపారు. ఈ వేడుకలో అధ్యక్షులు హన్మంత్ రావు (రాజు), ఉపాధ్యక్షులు ఏల్యా, నవీన్‌కుమార్, మస్తానలి, కార్యదర్శి నర్సింలు,కోశాధికారి నర్సింలు, రాష్ట్ర సభ్యులు చన్నశేఖర్, మోహన్, నాగరాజు మరియు ఇతర ఫోటోగ్రాఫర్లు పాలుపంచుకున్నారు.

# ఉధృతంగా ప్రవహిస్తున్న మంజీర

**- జలదిగ్బంధంలోనే ఏడుపాయల**

**మెదక్,ఆగస్టు19( వెలుతురు):**

సింగూరు ప్రాజెక్టు నుంచి నీటిని దిగువకు విడుదల చేయడంతో మంజీరా ఉగ్రరూపం దాల్చింది. వన దుర్గ ఆనకట్టకు 69,000 వేల క్యూసెక్కుల ప్రవాహం వస్తోంది. దీంతో ఏడుపాయల పుణ్యక్షేత్రం ఆరు రోజులుగా



జలదిగ్బంధంలోనే ఉంది. గర్భగుడినీ మంజీరా ముంచెత్తింది. రాజగోపురంలో ఉత్సవ విగ్రహాన్ని ఏర్పాటు– చేసి అమ్మవారి దర్శనాన్ని కల్పిస్తున్నారు. మంజీరా పరివాహక ప్రాంత రైతులు అప్రమత్తంగా ఉండాలని అధికారులు హెచ్చరికలు జారీ చేశారు. మరోవైపు సింగూరు ప్రాజెక్టుకు వరద ప్రవాహం కొనసాగుతోంది. ఇన్‌ఎ÷–లో 39,009 క్యూసెక్కులు ఉండగా.. ఔట్‌ఎ÷–లో 43,466 క్యూసెక్కులుగా ఉంది. ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటి సామర్థ్యం 29.917 టీ–ఎంసీలు కాగా.. ప్రస్తుతం 19.534 టీఎంసీలుగా నమోదైంది.

# ఆదిలాబాద్ నియోజకవర్గంలో భారీ నష్టం

## ఇన్చార్జ్ మంత్రి కి విన్నవించిన ఎమ్మెల్యే పాయల్ శంకర్











**ఆదిలాబాద్ వెలుతురు ఆగస్టు 19:**
ఆదిలాబాద్ జిల్లాలో గత నాలుగు రోజులుగా కురుస్తున్న భారీ వర్షానికి నియోజకవర్గంలో భారీగా పంట నష్టం ఆస్తి నష్టం జరిగిందని ఎమ్మెల్యే పాయల్ శంకర్ అన్నారు. జిల్లాలో వరద నష్టం పై సమీక్షించేందుకు ఆదిలాబాద్ జిల్లా కేంద్రానికి వచ్చిన జిల్లా ఇన్చార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు తో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈ సందర్భంగా నియోజకవర్గ పరిధిలో నష్టపోయిన పంట వివరాలు.. అదేవిధంగా పలు ఇళ్లల్లోకి వరద నీరు రావడంతో జరిగిన ఆస్తి నష్టం.. ప్రజలు పడ్డ ఇబ్బందులను, రైతులు పడుతున్న ఆవేదనను ఎమ్మెల్యే పాయల్ శంకర్ మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. అంకోలి లో నష్టపోయిన రైతు జక్కుల గంగన్న మచ్చ పోయిన పంటను పరిశీలించడం జరిగింది

## మంగపేటలో 18.6 సెంటీమీటర్ల వర్షపాతం నమోదు

**- పలుచోట్ల నీట మునిగిన పంట చేలు**

**- కల్వర్టులపై నుంచి పారుతున్న నీరు**

**హైదరాబాద్ ఆగస్టు19( వెలుతురు):**
రాష్ట్ర వ్యాప్తంగా వానలు దంచికొడుతున్నాయి. దీంతో వాగులు, వంకలు పొంగి పొర్లుతున్నాయి. పలుచోట్ల రోడ్లు, కల్వర్టులు తెగిపోవడంతో వాహనాల రాకపోకలు నిలిచిపోయాయి. ఇండ్లలోకి నీరు చేరడంతో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. పంట పొలాలు నీట మునగడంతో రైతులకు తీవ్ర నష్టం వాటిల్లింది. రాష్ట్రంలో అత్యధికంగా ములుగు జిల్లా మంగపేటలో 18.6 సెంటీ-మీటర్ల వర్షపాతం నమోదయింది. ఏటూరునాగారం 16.1, వెంకటాపురం (ములుగు)లో 12.1 సెం.మీ., జైనథ్ (ఆదిలాబాద్)లో 11.6, మల్లూరు (ములుగు)లో 11.6 సెం.మీ., వాంకిడి (ఆసిఫాబాద్)లో 11.3, సాత్నాల (ఆదిలాబాద్)లో 11, ములుగు జిల్లా తాడ్వాయిలో 10.4, కన్నాయిగూడెంలో 10.2, ధర్మవరంలో 10.2, మేడారంలో 10.2, ఆదిలాబాద్ జిల్లా సిరికొండ 9.7, రాంనగర్ 8.9, గుడిహత్నూరులో 8.9, జంబుగ (ఆసిఫాబాద్)లో 8.6 సెం.మీ., సర్వాయిపేట (భూపాలపల్లి) 8, ధనోరా (ఆసిఫాబాద్) 7.5, ఆసిఫాబాద్ జిల్లా రెబ్బెనలో 7.5, కెరమెరిలో 7.3, ఆదిలాబాద్ అర్బన్‌లో 7.1, బిక్నూర్ (కామారెడ్డి) 6.8, వాజేడు (ములుగు) 6.7, ఉట్నూరు (ఆదిలాబాద్) 6.5, సిర్పూర్ (టి) (ఆసిఫాబాద్) 6.4, ఇచ్చోడ 6.3, మెదక్ జిల్లా కాగజ్‌మద్దూరులో 6.2 సెంటీ-మీటర్ల చొప్పున వర్షపాతం నమోదయింది.

## ప్రకాశం బ్యారేజి వద్ద కృష్ణమ్మ పరుగులు

**- పరివాహక ప్రాంత ప్రజలకు హెచ్చరిక జారీ**



**విజయవాడ, ఆగస్టు19( వెలుతురు):**
ఎగువ నుంచి చేరుతోన్న వరద నీటి కారణంగా ప్రకాశం బ్యారేజ్ వద్ద కృష్ణమ్మ పరుగులు తీస్తోంది. ప్రస్తుత ఇన్ ఫ్లో, ఔట్ ఫ్లో 3.25 లక్షల క్యూసెక్కులుగా ఉంది. ఇది 5 లక్షల క్యూసెక్కులు వరకు చేరవచ్చని అధికారులు భావిస్తున్నారు. మొదటి ప్రమాద హెచ్చరిక జారీ చేసే అవకాశం కనిపిస్తోంది. కృష్ణమ్మ ఉగ్రరూపం దాల్చే అవకాశం ఉండడంతో.. ప్రభావిత జిల్లా అధికార యంత్రాంగం అప్రమత్తమైంది. కృష్ణానది పరీవాహక ప్రాంత ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలి. లంక గ్రామ ప్రజలు అప్రమత్తంగా ఉండాలి. వాగులు.. కాలువలు దాటే ప్రయత్నం చేయవద్దని విపత్తుల నిర్వహణ సంస్థ ఎండీ ప్రఖర్ జైన్ ఒక ప్రకటనలో ప్రజలను హెచ్చరించారు. వాయుగుండం ప్రభావంతో గడచిన 24 గంటల్లో.. పాడేరులో 16 సెంమీ వర్షపాతం నమోదైంది. రాష్ట్రమంతటా ఇవాళ తేలికపాటి నుంచి ఓ మోస్తరు వానలు, అలాగే కోస్తా జిల్లాల్లో అక్కడక్కడ భారీ వానలు పడతాయని వాతావరణ శాఖ తెలిపింది. తీరం వెంబడి ఈదురు గాలులు కొనసాగుతాయని పేర్కొంది. వాయువ్య బంగాళాఖాతంలో వాయుగుండం మంగళవారం మధ్యాహ్నానికి దక్షిణ ఒడిశా వద్ద తీరం దాటనుంది. ఈ క్రమంలో.. గడిచిన 24 గంటల్లో ఏపిలో కుండపోత వానలు కురిశాయి. నిన్న రాత్రి నుంచి వానలు తగ్గుముఖం పట్టినప్పటికీ.. ఈరోజు అక్కడక్కడ భారీ వానలు కురుస్తాయని విశాఖ వాతావరణ కేంద్రం తెలిపింది.

## హైదరబాద్ బ్రాండ్‌కు తగ్గట్లుగా గణేశ్ ఉత్సవాలు

**- ఉత్సవాలు..ఊరేగింపులకు..నిమజ్జనాలకు భారీగా ఏర్పాట్లు**

**- ప్రజలు, ఉత్సవ సమితి సంఘాలు పూర్తిగా సహకరించాలి**

**- సమిక్షా సమావేశంలో మంత్రి పొన్నం విజ్ఞప్తి**




**హైదరాబాద్, ఆగస్టు19( వెలుతురు):**
హైదరాబాద్ సహా ఉమ్మడి రంగారెడ్డి జిల్లాల్లో రానున్న గణేష్ ఉత్సవాలను తెలంగాణ, హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్ పెంచేలా వైభవోపేతంగా నిర్వహిస్తామని రాష్ట్ర బీసీ సంక్షేమ, రవాణాశాఖ, జిల్లా ఇంచార్జ్ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. హైదరాబాద్, ఉమ్మడి రంగారెడ్డి జిల్లాల గణేష్ ఉత్సవాలు-2025 ఏర్పాట్ల పై ఎంసిఆర్ హెచ్ఆర్ డి లో రాష్ట్ర బీసీ సంక్షేమ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అధ్యక్షతన సమన్వయ సన్నాహక సమావేశం నిర్వహించారు. సమావేశంలో మేయర్ గద్వాల విజయలక్ష్మి, డీజీపి డా జితేందర్ , ప్రభుత్వ శాఖల ఉన్నతాధికారులు, భాగ్యనగర్, బాలాపూర్, ఖైరతాబాద్ గణేష్ ఉత్సవ సమితి సభ్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ.... ఈ నెల 27 వ తేదీన ప్రారంభమై సెప్టెంబర్ 6 వ ముగియనున్న గణేష్ ఉత్సవాలు-2025 సజావుగా




జరిపేందుకు నిర్వాహకులు,ప్రజలు తమ పూర్తి సహకారం అందించాలనీ ప్రభుత్వం తరపున కోరుతునన్నారు. భక్తి పారవశ్యంతో ఆధ్యాత్మిక ఉట్టిపడేలా ధార్మిక కార్యక్రమాన్ని గతం సంవత్సం కంటే ఘనంగా నిర్వహించేందుకు ప్రభుత్వం అన్ని విధాలుగా సహకారం అందిస్తుందన్నారు. సీఎం రేవంత్ రెడ్డి సూచన, మార్గదర్శనం మేరకు గణేష్ ఉత్సవాల ప్రతిష్టాపన, నిర్వహణ, నిమజ్జనం సజావుగా జరిగేలా పకడ్బందీ ఏర్పాట్లు- చేస్తున్నామన్నారు. శాంతి భద్రతలకు విఘాతం కలగకుండా , ట్రాఫిక్ సమస్యలు ఉత్పన్నం కాకుండా పోలీసులు పటిష్ట చర్యలు చేపట్టాలన్నారు. విద్యుత్, అగ్ని ప్రమాదాలు తలెత్తకుండా చర్యలు చేపట్టలనీ సంబంధిత అధికారులకు సూచించారు. నిర్వహకులు స్వీయ జాగ్రత్తలు తీసుకోవాలని చెప్పారు. ప్రతి మండపం వద్ద విద్యుత్ ప్రమాదం జరగకుండా తీసుకోవాల్సిన చర్యలపై కరపత్రాలను ముద్రించి ప్రజలకు పంపిణీ చేయాలని విద్యుత్ అధికారులకు మంత్రి సూచించారు. ఇప్పటికే రోడ్డు సేఫ్టీ కార్యక్రమం ద్వారా నగరంలో రోడ్లకు మరమ్మతులు చేపడుతున్నట్లు- తెలిపారు. వరుసగా కురుస్తున్న వర్షాల వల్ల రోడ్లు దెబ్బతింటు-న్నాయని చెప్పారు. అదనపు నిధులతో దెబ్బతిన్న రోడ్లకు నార్మల్ కండిషన్ కు తెస్తున్నట్లు- తెలిపారు. ఎండోమెంట్, సాంస్కృతిక శాఖలు ఉత్సవ ప్రాధాన్యాన్ని సమాజానికి ఉపయోగపడేలా విస్తృత ప్రచారం చేయాలన్నారు. సంబంధిత అన్ని ప్రభుత్వ శాఖలకు స్పష్టమైన ఆదేశాలు ఇచ్చాం. గణేష్ ఉత్సవాలలో శాఖలు తమకు ఇచ్చిన భక్తి భావంతో బాధ్యతను నిక్కచ్చిగా నిర్వర్తించాలనీ ఆదేశించారు. నిర్లక్ష్యం చేస్తే బాధ్యులపై చర్యలు తప్పవని హెచ్చరించారు. ఇది అందరి పండుగ. హైదరాబాద్ లో జరిగే బిగ్గెస్ట్ ఫెస్టివల్. అన్ని ప్రభుత్వ శాఖలు, ఉత్సవ సమితి ,ప్రజలు పరస్పర సహకారంతో సక్సెస్ చేద్దామని మంత్రి అన్నారు. మేయర్ గద్వాల విజయలక్షీ మాట్లాడుతూ.... గణేష్ ఉత్సవాల నిర్వహణలో జీహెచ్ఎంసీది అతిపెద్ద బాధ్యత అని అన్నారు. వేడుకల్లో జీహెచ్ఎంసీ చేస్తున్న ఏర్పాట్ల పై కమిషనర్ సమావేశంలో సవివరమైన పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారని అన్నారు. లోటుపాట్లు సమీక్షించుకుంటూ గత సంవత్సరం కంటే వైభవంగా వేడుకలు నిర్వహిస్తామని చెప్పారు. క్షేత్ర స్థాయిలో ఏమైనా సమస్యలు ఉంటే ఉత్సవ సమితి సభ్యులు లిఖిత పూర్వకంగా తనకు గాని, కమిషనర్ కు గానీ తెలిజేస్తే ...వాటిని పరిష్కరిస్తామని అన్నారు. వర్షాలు కురుస్తున్నందున నిర్వాహకులు, ప్రజలు, యంత్రాగం అప్రమత్తంగా ఉంటూ ఉత్సవాలను ఎలాంటి ఆటంకాలు లేకుండా సేఫ్ గా జరుపుకుందామని అన్నారు. డీజీపి డా జితేందర్ మాట్లాడుతూ... గణేష్ ఉత్సవాలలో అన్ని ప్రభుత్వ శాఖల సమన్వయం, సహకారంతో హైదరాబాద్, సైబరాబాద్, రాచకొండ పోలీస్ కమిషనరేట్ పరిధిలో ప్రశాంత వాతావరణంలో వేడుకలు నిర్వహించేందుకు పోలీస్ యంత్రాంగం అన్ని ఏర్పాట్లు- చేస్తుందన్నారు. గత సంవత్సరం కంటే అదనంగా సిబ్బందిని డ్యూటీ కి ఉపయోగిస్తామని చెప్పారు. అన్ని ప్రభుత్వ శాఖలు ఎలాంటి గ్యాప్ లేకుండా సమన్వయం చేసుకుంటే వేడుకలు బాగా జరుగుతాయన్నారు. వర్షం పడుతున్నందున ప్రమాదాలు జరగకుండా నిర్వాహకులు ప్రజలు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని డీజీపి సూచించారు. జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్ వి కర్ణన్ మాట్లాడుతూ... గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో జరిగే గణేష్ ఉత్సవాలలో జీహెచ్ఎంసీ కీలక పాత్ర పోషిస్తుందనీ చెప్పారు. జీహెచ్ఎంసీ అన్ని విభాగాలు, ఇతర శాఖలతో సమన్వయంతో పౌరుల సౌకర్యం, భద్రత దృష్ట్యా నిరంతరం కృషి చేస్తున్నాయని ఆయన చెప్పారు. ఊరేగింపు జరిగే ప్రధాన మార్గాలు , జాతీయ రహదారుల్లో గుంతలు పూడ్చడం ,రోడ్డు మరమ్మత్తు పనులు చేస్తున్నట్లు- తెలిపారు. మౌలిక సదుపాయాలతో పాటు- శుభ్రతా చర్యలు, వీధి దీపాలు, తాగునీటి సౌకర్యం, మొబైల్ టాయిలెట్లు-, వైద్య శిబిరాలు, కృత్రిమ పాండ్ ల నిర్మాణం వంటి ఏర్పాట్లు- చేస్తున్నట్లు- కమిషనర్ తెలిపారు. ఇంజనీరింగ్ బృందాలు హుస్సేన్‌సాగర్‌తో పాటు- ప్రధాన చెరువులు, నిమజ్జన స్థలాల్లో క్రేన్లు, పరికరాలను సిద్ధం చేస్తున్నాయన్నారు. నగర ప్రజలకు 2 లక్షల ఎకో ఫ్రెండ్లీ గణేష్ ల ప్రతిమలను పంపిణీ చేస్తున్నామని చెప్పారు. వేడుకల్లో బడ్జెట్, మౌలిక సదుపాయాల సహకారం అందిస్తున్నామని కమిషనర్ మంత్రికి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు గణేష్ మండపాలకు గత సంవత్సరం లాగే ఉచిత విద్యుత్ అందిస్తామని విద్యుత్ సంస్థ సిఎండి ముషారఫ్ అలీ ఫరూఖీ తెలిపారు. విద్యుత్ ప్రమాదాలు జరగకుండా చూస్తామన్నారు.

# ఒక్క ఫోటో వెయ్యి భావాలకు సమానం

## ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం సందర్భంగా పురస్కారాలు

## ఫోటో జర్నలిస్టుల సంక్షేమానికి కృషి: మంత్రి పొంగులేటి




**హైదరాబాద్,ఆగస్టు19( వెలుతురు):**
ఒక్క ఫోటో వెయ్యి భావాలను తెలియచేస్తుందని, రాష్ట్రంలో ఫోటోజర్నలిస్టుల సంక్షేమానికి వారిలో ప్రొఫెషనలిజం పెంపొందించేందుకు చర్యలు చేపడుతామని రాష్ట్ర సమాచార పౌర సంబంధాలు, రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవాన్ని పురస్కరించుకొని మంగళవారం రాష్ట్ర సమాచార పౌర సంబంధాల శాఖ నిర్వహించిన ఫోటోగ్రఫీ పోటీలలో విజేతలకు నేడు బహుమతి, నగదు పురస్కారం అందించే కార్యక్రమానికి మంత్రి పొంగులేటి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణా రావు, మీడియా అకాడమీ ఛైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి, సమాచారశాఖ స్పెషల్ కమిషనర్ సి.హెచ్. ప్రియాంక, సిఎం కార్యాలయం సీపీఆర్ఓ మల్సూర్‌లు అతిథులుగా హాజరయ్యారు. జ్యోతి ప్రజ్వలన చేసి ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి మాట్లాడుతూ, కాలాన్ని బంధించి మధుర స్మృతులను అందించే శక్తి ఒక్క ఫోటోగ్రఫర్లకే ఉంటుందని, వారిని ప్రోత్సహించే దిశగా ప్రతీ సంవత్సరం వరల్డ్ ఫోటోగ్రఫీడేను అధికారికంగా నిర్వహించి, ఫోటో కాంపిటిషన్లలో విజేతలను నగదు బహుమతులు, మెమెంటోలను ప్రదానం చేస్తున్నామని వెల్లడించారు. మాయని జ్ఞాపకాల, తీయాని కల ఫోటోగ్రఫీ అని పేర్కొంటూ, ఎన్నో దశాబ్దాలు గడిచినా ఒక్క ఫోటో మాయని గత స్మృతుల్ని తెలియ చేస్తుందని అన్నారు. రాజీవ్ గాంధీ హత్యోదంతాన్ని గుర్తు చేస్తూ, ఆ సంఘటనలో ఉన్న ఫోటోగ్రాఫర్ తీసిన చిత్రం ద్వారానే హంతకులను పట్టు-కున్న ఉదంతాన్ని వెల్లడించారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణా రావు మాట్లాడుతూ, ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లేది ఫోటో జర్నలిస్టులని అన్నారు. స్వాతంత్రోద్యమం నుండి ప్రభుత్వ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో ప్రచార మాధ్యమాలు కీలక పాత్ర పోషిస్తున్నాయని, వీటిలో ఫోటోగ్రఫీకి అత్యంత ప్రాధాన్యత ఉందన్నారు. సమాచార పౌర సంబంధాల శాఖ స్పెషల్ కమిషనర్ ప్రియాంక మాట్లాడుతూ, కాలం గడచినా, ఫోటోలు మాత్రం చెక్కుచెదరకుండా గత మధుర స్మృతులను మిగులుస్తాయని పేర్కొన్నారు. ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవాలన్నీ సమాచార శాఖ ఆధ్వర్యంలో గత 28 ఏళ్లుగా నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈసారి 5 విభాగాలకు నిర్వహించిన ఫోటో కాంపిటీషన్‌కు 94 మంది పాల్గొని 744 ఫోటోలను పంపించారని చెప్పారు. ఫోటోగ్రఫీ రంగంలో నిష్ణాత్తు÷నై వారిచే ఏర్పాటు- చేసిన ప్రత్యేక కమిటీ- విజేతలను ఎంపిక చేసిందని వివరించారు. ప్రధానంగా, రైతు భరోసా, ఇందిరమ్మ ఇళ్లు, చేయూత, రాజీవ్ యువ వికాసం, జనరల్ అనే ఐదు విభాగాలుగా ఎంట్రీ-లను ఆహ్వానించి ప్రతీ విభాగానికి 8 బహుమతులను ప్రకటించామని తెలియజేశారు. ఈ సందర్భంగా ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవ పోటీ-లలో పాల్గొన్న విజేతలకు నగదు , శాలువాతో పాటు- మెమెంటోను మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, సి.ఎస్. రామకృష్ణా రావు, సమాచార శాఖ స్పెషల్ కమిషనర్ ప్రియాంక, మీడియా అకాడమీ ఛైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, సీపీఆర్ఓ మల్సూర్‌లు అందచేశారు.



# యూరియా రాజకీయంపై తెలంగాణ ఎంపిల ఆందోళన

- పార్లమెంట్ ముందు నిరసన ప్రదర్శన




**న్యూఢిల్లీ,ఆగస్ట్19( వెలుతురు):**
తెలంగాణ రైతాంగం ఎదుర్కొంటున్న యూరియా సమస్యను పరిష్కరించాలంటూ పార్లమెంట్ ఆవరణలో రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఎంపీలు ఆందోళనకు దిగారు. వారితోపాటు- కాంగ్రెస్ అగ్ర నాయకురాలు ప్రియాంకగాంధీ నిరసనలో పాల్గొన్నారు. కేంద్ర ప్రభుత్వం తెలంగాణ రైతులపై వివక్ష చూపిస్తోందని ఆరోపించారు. తెలంగాణకు న్యాయంగా దక్కాల్సిన యూరియాను సరఫరా చేయకుండా తెలంగాణ రైతాంగాన్ని ఇబ్బంది పెడుతున్నారని ఎంపీలు మండిపడ్డారు. యూరియాను భాజపా పాలిత రాష్ట్రాలకు దారి మళ్లిస్తున్నారని కాంగ్రెస్ పార్టీ ఆరోపించింది. యూరియా పంపిణీ విషయంలో కేంద్ర ప్రభుత్వం తెలంగాణపై వివక్ష చూపుతోందని విమర్శించారు కాంగ్రెస్ ఎంపీలు. మంగళవారం పార్లమెంటు ఆవరణలో యూరియా కొరతపై మాట్లాడారు. బీజేపీ పాలిత రాష్ట్రాలకు యూరియా పంపుతూ.. తెలంగాణపై వివక్ష చూపుతున్నారని మండిపడ్డారు ఎంపీలు మల్లురవి, గడ్డం వంశీకృష్ణ. తెలంగాణపై కేంద్ర వైఖరికి నిరసనగా పార్లమెంటు- ఆవరణలో ఆందోళనకు దిగారు తెలంగాణకు మొత్తం 9 లక్షల టన్నుల యూరియా రావాల్సి ఉండగా 3 నుంచి 4 లక్షల టన్నుల యూరియా మాత్రమే ఇచ్చినట్లు- ఎంపీ గడ్డం వంశీకృష్ణ అన్నారు. ఫెర్టిలైజర్స్ పార్లమెంటరీ కమిటీ- ఛైర్మన్ క్రితీ ఆజాద్ ను సోమవారం ఎంపీలు అంతా కలిసి ఈ అంశంపై వివరించినట్లు- చెప్పారు. మంగళవారం జీరో అవర్ లో దీనిపై ప్రశ్నించనున్నట్లు- చెప్పారు. కూటమి ప్రభుత్వాలున్న రాష్ట్రాలకు యూరియా పంపుతూ.. విపక్ష పార్టీల పాలనలో ఉన్న రాష్ట్రాలపై వివక్ష చూపిస్తున్నట్లు- ఆరోపించారు.

# మద్యంమత్తులో ఆటో డ్రైవర్ దురాగతం

- **తనిఖీ చేస్తున్న మహిళా కానిస్టేబుల్‌ను ఈడ్చుకెళ్లిన డ్రైవర్**

**ముంబై,ఆగస్ట్19( వెలుతురు):**



మహారాష్ట్రలో దారుణ ఘటన వెలుగు చూసింది. మద్యం మత్తులో ఓ ఆటో డ్రైవర్ డ్యూటీలో ఉన్న మహిళా ట్రాఫిక్ కానిస్టేబుల్‌ను దాదాపు 120 మీటర్లు ఈడ్చుకెళ్లాడు. ఈ ఘటన సతారా జిల్లాలో చోటుచేసుకుంది. ఇందుకు సంబంధించిన షాకింగ్ వీడియో ప్రస్తుతం వైరల్ అవుతోంది. వివరాల్లోకి వెళితే.. సతారా నగరంలోని ఓ కూడలి వద్ద సోమవారం ట్రాఫిక్ పోలీసులు వాహనాల తనిఖీలు చేపట్టారు. ఆ సమయంలో అటుగా వచ్చిన ఓ ఆటోని డ్యూటీలో ఉన్న మహిళా కానిస్టేబుల్ భాగ్యశ్రీ జాదవ్ ఆపింది. అయితే, ఆటో డ్రైవర్ మద్యం మత్తులో ఉండటంతో ఫైన్ తప్పించుకునేందుకు ఆపకుండా ముందుకు పోనిచ్చాడు. దీంతో సదరు మహిళా కానిస్టేబుల్ ఆటోకు అడ్డుపడింది. అయినా లెక్కచేయ కుండా డ్రైవర్ ఆమెను ఢీకొట్టి అలాగే ఈడ్చుకుంటూ వెళ్లాడు. అప్రమత్తమైన స్థానికులు ఆటోను వెంబడించి ఆపారు. అనంతరం డ్రైవర్‌ను పట్టు-కుని చితకబాది పోలీసులకు అప్పగించారు. ఈ ఘటనలో మహిళా కానిస్టేబుల్‌కు స్వల్ప గాయాలైనట్లు- తెలిసింది. ఈ మేరకు ఘటనపై కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టారు. డ్రైవర్‌ను దేవరాజ్ కాలేగా గుర్తించారు. ఇందుకు సంబంధించిన దృష్యాలు వైరల్ అవుతున్నాయి.

# గోపాల్ పురం వద్ద తీరం దాటిన వాయుగుండం

- ఉత్తరాంధ్రలో అక్కడక్కడా భారీ వర్షాలు

**విశాఖపట్నం,ఆగస్ట్19( వెలుతురు):**
వాయవ్య పశ్చిమ మధ్య బంగాళాఖాతంలో ఏర్పాడిన వాయుగుండం తీరం దాటింది. ఒడిశాలోని గోపాల్‌పూర్‌కి సమీపంలో తీరం దాటినట్లు- విశాఖ వాతావరణ కేంద్రం వెల్లడించింది. గడిచిన ఆరు గంటల్లో 7కి.మీ వేగంతో వాయుగుండం కదిలినట్లు- అధికారులు వెల్లడించారు. దీని ప్రభావంతో ఉత్తరాంధ్రలో అక్కడక్కడా మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది. గంటకు 35-45 కి.మీ వేగంతో గాలులు వీచే అవకాశమున్నట్లు- వాతావరణ కేంద్రం వెల్లడించింది. మత్స్యకారులు వేటకు వెళ్లొద్దని విపత్తుల నిర్వహణ సంస్థ ఎండీ ప్రఖర్ జైన్ సూచించారు.

# భారీ వర్షాలతో గోదావరికి వరద ఉధృతి

- **పాపికొండల విహారయాత్రకు అధికారుల బ్రేక్**
- **వాగులు,వంకలతో అప్రమత్తంగా ఉండాలని హెచ్చరిక**

**విజయవాడ,ఆగస్ట్19( వెలుతురు):**
ఆంధ్రప్రదేశ్ రాష్ట్రవ్యాప్తంగా ఎడతెరిపి లేకుండా భారీ వర్షాలు కురుస్తున్నాయి. అలాగే ఎగువ ప్రాంతాల్లో కురిసిన భారీ వర్షాలతో రాష్ట్రంలోని దాదాపుగా అన్ని నదులు ప్రమాదకర స్థాయిలో ప్రవహిస్తున్నాయి. అలాగే పాపికొండల విహార యాత్రను సైతం తాత్కాలికంగా నిలిపివేశారు. అల్పపీడన ప్రభావంతో కురుస్తున్న భారీ వర్షాలకు నదిలో వరద నీటి ప్రవాహం పెరుగుతుంది. అల్లూరి జిల్లాలోని విలీన మండలాల్లో సైతం భారీగా వర్షం కురుస్తుంది. దీంతో ఆ ప్రాంతాల్లోని వాగులు, వంకలు ఉధృతంగా ప్రవహిస్తున్నాయి. శబరి, గోదావరితోపాటు- దాని ఉప నది శబరిలో సైతం నీటిమట్టం క్రమక్రమంగా పెరుగుతోంది. కూనవరం వద్ద మొదటి ప్రమాద హెచ్చరిక దాటి గోదావరి నది ప్రవహిస్తోంది. ఎగువ ప్రాంతాల్లో భారీ వర్షాలతో చింతూరు వద్ద శబరి నది ప్రమాదకరంగా మారింది. కూనవరం మండలం కొండ్రాజుపేట వద్ద కాజ్ వేపైకి భారీగా వరద నీరు వచ్చి చేరింది. వరరామచంద్రాపురం మండలం అన్నవరం వాగు, జల్లివారి గూడెం వాగులు పొంగడంతో ఆ ప్రాంతాలోని రహదారులు మునిగాయి. ఇక చింతూరు మండలంలో సోకు లేరు వాగు పొంగడంతో.. వీఆర్ పురం మండలం వైపునకు రాకపోకలు నిలిచి పోయాయి. మరో వైపు భారీ వర్షాలు, వరద నీరు పో-టె-త్తడంతో.. కృష్ణా నదికి వరద ప్రవాహం పెరుగుతోంది. ఈ నేపథ్యంలో ఏపీ విపత్తుల నిర్వహణ సంస్థ స్పందించింది. ప్రకాశం బ్యారేజ్ వద్ద వరద పరిస్థితి ఉధృతంగా ఉంది. దీంతో మధ్యాహ్నం లోపు మొదటి ప్రమాద హెచ్చరిక జారీ చేసే అవకాశం ఉంది. ప్రస్తుత ఇన్ ఎ÷-లో, ఔట్ ఎ÷-లో 3.25 లక్షల క్యూసెక్కులగా ఉంది. ఇది 5 లక్షల క్యూసెక్కులు వరకు చేరే అవకాశం ఉందని అంచనా వేస్తున్నారు. దీంతో ప్రభావిత జిల్లా అధికార యంత్రాంగం అప్రమత్తమైంది. ఆ క్రమంలో కృష్ణానది పరీవాహక ప్రాంత ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించింది. అలాగే లంక గ్రామ ప్రజలు అప్రమత్తంగా ఉండాలి కోరింది. అందులోభాగంగా వాగులు, కాలువలు దాటే ప్రయత్నం చేయ వద్దని సూచించింది. మొత్తంగా రాష్ట్ర వ్యాప్తంగా వివిధ ప్రాజెక్టులు జల కళను సంతరించుకున్నాయి. ఈ నేపథ్యంలో ప్రాజెక్ట్‌ల నుంచి నీటిని ఉన్నతాధికారులు కిందికి విడుదల చేస్తున్నారు. ఆ క్రమంలో పలు జలాశాయాల్లోని నీటి వివరాలు మంగళవారం అధికారులు వివరించారు. విజయవాడలోని ప్రకాశం బ్యారేజ్ వద్ద నీటి వరద ఉధృతి పెరుగుతొంది. ఉదయం 6.00 గంటలకు ప్రకాశం బ్యారేజీ నుంచి 3,22 000 వేల క్యూసెక్కుల నీటిని సముద్రంలోకి విడుదల చేసినట్లు- అధికారులు తెలిపారు. అలాగే కృష్ణ తూర్పు, పశ్చిమ కాలువలకు 3,837 క్యూసెక్కుల నీరు విడుదల చేసినట్లు- వివరించారు. ఇక బ్యారేజ్ వద్ద 10.5 అడుగుల నీటిమట్టాన్ని మెయింటైన్ చేస్తున్నట్లు- అధికారులు స్పష్టం చేశారు. శ్రీశైలం జలాశయానికి మరోసారి వరద ఉధృతి పెరిగింది. దీంతో జలాశయం 10 రేడియల్ క్రస్ట్ గేట్లు-.. 12 అడుగులు మేర ఎత్తివేశారు. ఇన్ ఫ్లో: 3,73,024 క్యూసెక్కులు.. ఔట్ ఎ÷-లో : 3,70,158 క్యూసెక్కులుగా ఉంది. పూర్తి స్థాయి నీటి మట్టం 885 అడుగులు కాగా.. ప్రస్తుతం 881.70 అడుగుల వరకు నీరు చేరుకుంది. పూర్తిస్థాయి నీటి నిల్వ: 215.8070 టీఎంసీలు కాగా.. ప్రస్తుతం: 197.4617 టీఎంసీలు ఉంది. అలాగే కుడి, ఎడమ విద్యుత్ కేంద్రాలలో విద్యుత్ ఉత్పత్తి కొనసాగుతోంది. కర్నూలు జిల్లాలోని సుంకేశుల డ్యామ్‌కు వరద నీరు భారీగా చేరుకుంది. దీంతో డ్యామ్‌లోని 20 గేట్లను అధికారులు ఎత్తివేశారు. ఇన్ ఎ÷-లో 1, 40, 00 క్యూసెక్కులు కాగా.. అవుట్ ఎ÷-లో 1, 36, 587 క్యూసెక్కులుగా ఉంది. డ్యామ్‌లో పూర్తి స్థాయి నీటి నిల్వ సామర్థ్యం 0. 8608 టీ-ఎంసీలు. ఇక కేసీ కెనాల్‌కు 2180 క్యూసెక్కులు నీటిని విడుదల చేశారు. ఏలూరు జిల్లాలోని పోలవరం ప్రాజెక్ట్ వద్ద క్రమంగా వరద ఉధృతి పెరుగుతోంది. స్పిల్ వే వద్ద 31.680 మీ.. అలాగే అప్పర్ కాపర్ డ్యామ్ వద్ద 32.310మీ మేరకు నీటి మట్టం చేరింది. ఇక స్పిల్ వే ద్వారా 7,92,679 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేశారు. రాజమండ్రి సమీపంలోని ధవళేశ్వరం కాటన్ బ్యారేజ్ వద్ద గోదావరి నది వరద ప్రవాహం స్వల్పంగా పెరుగుతోంది. ఇప్పటికే 10.50 అడుగులకు నదిలో నీటిమట్టం పెరిగింది. దీంతో బ్యారేజ్‌లోని 175 గేట్లు- అధికారులు స్వల్పంగా ఎత్తారు. బ్యారేజ్ నుంచి 8.23 లక్షల క్యూసెక్కులు వరద నీరు దిగువకు విడుదల చేశారు. కర్నూలు జిల్లా మంత్రాలయంలోని తుంగభద్ర నది ఉధృతంగా ప్రవహిస్తోంది. మంత్రాలయం ఆలయం సమీపంలోని గంగమ్మ గుడి మెట్ల మీద వరకు వరద నీటి ప్రవాహం వచ్చి చేరింది. దీంతో తుంగభద్రకు తరలి వచ్చిన భక్తులను శ్రీరాఘవేంద్ర స్వామి దేవాలయం అధికారులు అప్రమత్తం చేశారు. ఆ క్రమంలో తుంగభద్రలో నదిలోకి స్నానాలకు వెళ్లొద్దని భక్తులను శ్రీమఠం అధికారులు హెచ్చరించారు. అలాగే తుంగభద్ర నది వద్ద ప్రత్యేక సిబ్బందిని మంత్రాలయం మఠం అధికారులు ఏర్పాటు- చేశారు.



# శక్తి యాప్ మహిళలకు రక్షణ కవచం

- **ఆపదలో ఉంటే శక్తి యాప్‌లో సహాయం కోరవచ్చు**
- **మహిళలు యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకోవాలి**
- **మహిళా కమిషన్ ఛైర్ పర్సన్ డాక్టర్. రాయపాటి శైలజ**




**విజయవాడ,ఆగస్టు19( వెలుతురు):**
శక్తి యాప్ మహిళలకు రక్షణ కవచంలా ఉపయోగపడుతుందని రాష్ట్ర మహిళా కమిషన్ ఛైర్ పర్సన్ డాక్టర్. రాయపాటి శైలజ అన్నారు. విజయవాడ వన్ టౌన్ లోని కేబీఎన్ కళాశాలలో మంగళవారం 'మహిళల సంక్షేమం, భద్రత, రక్షణ మరియు సాధికారతపై జిల్లా స్థాయి అవగాహన సమావేశం' జరిగింది. ఎన్టీయార్ జిల్లా మహిళా అభివృద్ధి, శిశు సంక్షేమ మరియు సాధికారత సంస్థ, ఉమెన్స్ స్టడీ సెంటర్ - కేబీఎన్ కళాశాల సహకారంతో నిర్వహించిన అవగాహన సదస్సుకు రాష్ట్ర మహిళా కమిషన్ ఛైర్ పర్సన్ డాక్టర్ రాయపాటి శైలజ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ రాయపాటి శైలజ మాట్లాడుతూ మహిళలు ఎటువంటి ఆపదలో ఉన్నా శక్తి యాప్ లో సహాయం కోరవచ్చున్నారు. మహిళలు, బాలికలు శక్తి యాప్ ను డౌన్ లోడ్ చేసుకోవాలని కోరారు. ఇటీ-వల సైబర్ నేరాలు అనే కొత్త ముప్పు పొంచి ఉందని, మహిళలు డిజిటల్ భద్రతా చైతన్యం పెంచుకోవాలన్నారు. అవసరమైన సమయంలో ప్రభుత్వ హెల్ప్ లైన్స్, చట్టపరమైన రక్షణను ఉపయోగించుకోవాలన్నారు. సోషల్ మీడియాలో మహిళలపై వేధింపులు జరుగుతున్నాయని, నకిలీ అకౌంట్లు- సృష్టించి అపవాదులు వేయడం, వ్యక్తిగత ఫోటోలు, వీడియోలు దుర్వినియోగం చేయడం వంటి పై అప్రమత్తంగా ఉండాలన్నారు. మహిళలు ప్రత్యేక రక్షణ కోసం 181 హెల్ప్ లైన్ ద్వారా తక్షణ సహాయం పొందాలని డాక్టర్ రాయపాటి శైలజ అన్నారు. మహిళల భద్రతకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పటిష్టమైన చట్టాలు, కార్యక్రమాలు నిర్వహిస్తుందని డాక్టర్ రాయపాటి శైలజ అన్నారు.

ఇప్పటికీ అక్కడక్కడ కొన్ని సంఘటనలు జరుగుతున్నాయని, వాటి నివారణకు క్షేత్రస్థాయి నుండి అవగాహనా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, నిందితులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటు-న్నామని తెలిపారు. ఆడపిల్లలు, మహిళలపై అన్యాయాలు, అక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పది మందికిపైగా ఉద్యోగులు ఉన్న సంస్థల్లో ఐసీసీ(ఇంటర్నల్ కం÷-లపైంట్స్ కమిటీ-) ఉండాలని డాక్టర్ రాయపాటి అన్నారు. పని ప్రదేశంలో మహిళా ఉద్యోగులు గౌరవంగా, భద్రంగా పనిచేసే వాతావరణం కల్పించడం ఆయా సంస్థల యాజమాన్యల బాధ్యత అని తెలిపారు. మహిళల హక్కులపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని చెప్పారు.


మహిళలు, బాలికల కష్ట సమయంలో సురక్షిత ఆశ్రయం, సహాయం పొందడానికి ఆశ్రయ గృహాలు, శక్తి సదన్ లు, సఖి సెంటర్లు, చైల్డ్ హోమ్స్ ఉపయోగపడుతున్నాయన్నారు. సఖీ వన్ స్టాప్ సెంటర్ లో అన్ని సేవలు ఒకే చోట లభిస్తాయన్నారు. విద్యార్థులు తమ చదువు, లక్ష్యాలపై దృష్టి పెట్టాలని ప్రేరణనిచ్చారు. ప్రభుత్వం మహిళా సాధికారత కోసం అనేక పథకాలు అమలు చేస్తోందని, తాజాగా ప్రారంభించిన 'స్త్రీశక్తి పథకం' వాటిలో ముఖ్యమైనదన్నారు. అనంతరం వన్ స్టాప్ సెంటర్, మహిళ పథకాలపై అవగాహన పెంచేలా రూపొందించిన పోస్టర్ ను డాక్టర్ రాయపాటి శైలజ విడుదల చేశారు. కార్యక్రమంలో రాధాకుమారి, జిల్లా మహిళా,శిశు సంక్షేమ మరియు సాధికారత అధికారి షెక్ రుఖ్సానా సుల్తాన్ బేగమ్, మహిళా కమిషన్ కార్యదర్శి అనురాధ, కేబీఎన్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జి.కృష్ణవేణి, కార్యదర్శి,ప్రతినిధి టీ-.శ్రీనివాస్, మహిళలు, విద్యార్థినులు పాల్గొన్నారు.

వెలుతురు

cinema

## ఎఐ ఆధారిత
# హనుమాన్ మూవీ
### భారీ ఎత్తున నిర్మించేందుకు సన్నాహాలు

ఇప్పుడంతా పురాణాల కాలం నడుస్తోంది. పురాణాల ఆధారంగా చిత్రాలకు ఆదరణ పెరుగుతోంది. అలాగే ప్రపంచవ్యాప్తంగా ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) వినియోగం బాగా పెరుగుతోంది. –టెక్నాలజీ రంగం నుంచి హెల్త్, ఎడ్యుకేషన్, బిజినెస్, ఎంటర్‌టెయిన్‌మెంట్ తో పాటు–.. ముఖ్యంగా సినిమా పరిశ్రమలో ఏఐకి డిమాండ్ రోజు రోజుకు పెరుగుతోంది. కథలు రాయడం నుంచి విజువల్ ఎఫెక్ట్స్, యానిమేషన్ సన్నివేశాల వరకు ఏఐ ద్వారా సులభతరం అవుతుంది. ఇప్పటికే కొన్ని షార్ట్ ఫిల్మ్స్, యానిమేటెడ్ క్లిప్స్ మాత్రమే ప్రేక్షకుల ముందుకు రాగా, ఇప్పుడు బాలీవుడ్ నుంచి ఒక భారీ పూర్తి స్థాయి ఏఐ సినిమా రాబోతోందని మేకర్స్ అధికారికంగా ప్రకటించారు. ఈ చిత్రం 'చిరంజీవి హనుమాన్'. పురాణాల్లో అత్యంత శక్తివంతమైన దేవుడిగా, భక్తుడిగా పేరుగాంచిన హనుమంతుని శౌర్యం, భక్తి, అద్భుత గాథను ఏఐ ఆధారిత యానిమేషన్ శైలిలో చూపించబోతున్నారు. ఇది సాధారణ మిథాలజీ సినిమా కాదు, అత్యాధునిక సాంకేతికతతో రూపొందించిన స్పెషల్ ప్రాజెక్ట్. హనుమంతుని ధైర్యం, భక్తి, సాహసాలను ఇప్పటివరకు స్క్రీన్‌పై చూడని విధంగా చూపించాలనే లక్ష్యంతో ఈ ప్రాజెక్ట్‌ని ప్రారంభించారట. ఈ ప్రాజెక్ట్‌ని బాలీవుడ్ ప్రముఖ నిర్మాతలు విక్రమ్ మల్హోత్రా, విజయ్ సుబ్రహ్మణ్యం సంయుక్తంగా నిర్మిస్తుండగా, విజువల్స్, గ్రాఫిక్స్, యాక్షన్ సన్నివేశాలను.. అంతర్జాతీయ స్థాయి టెక్నీషియన్లతో కలసి, ఏఐ సాఫ్ట్‌వేర్‌లను ఉపయోగించి, హనుమంతుని వ్యక్తిత్వాన్ని కొత్త కోణంలో చూపించబోతున్నారని టీమ్ వెల్లడించింది. ఇందులో భాగంగా ఇప్పటికే విడుదలైన ఫస్ట్ లుక్ పోస్టర్ ప్రేక్షకుల్లో భారీ అంచనాలను రేకెత్తించింది. అంతే కాదు ఈ చిత్రం వచ్చే ఏడాది హనుమాన్ జయంతి సందర్భంగా థియేటర్స్‌లో గ్రాండ్‌గా విడుదల కానుంది.







## కాంతారా నుంచి కులశేఖర పాత్ర పరిచయం

కన్నడ నటుడు రిషభ్ శెట్టి స్వీయ దర్శకత్వంలో తెరకెక్కుతున్న తాజాచిత్రం 'కాంతార చాప్టర్ –1బ్లాక్ బస్టర్ మూవీ'కాంతార' సినిమాకు ప్రీక్వెల్ గా ఈ సినిమా రాబోతుంది. ఇప్పటికే షూటింగ్ పూర్తి చేసుకున్న ఈ చిత్రం అక్టోబర్ 2న ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. ఈ సందర్భంగా మూవీ నుంచి ప్రమోషన్స్ షురూ చేశారు మేకర్స్. ఇందులో భాగంగా ఇప్పటికే కథానాయిక రుక్మిణి వసంత్‌ని పరిచయం చేసిన చిత్రయూనిట్ తాజాగా మరో కీలక పాత్రను పరిచయం చేసింది. ఈ సినిమాలో బాలీవుడ్ నటుడు గుల్షన్ దేవయ్య కులశేఖర పాత్రలో కనిపించబోతున్నట్లు ప్రకటించారు. ఈ పోస్టర్ చూస్తుంటే గుల్షన్ ఇందులో విలన్‌గా కనిపించబోతున్నట్లు– తెలుస్తుంది. ంబాలే ఫిల్మ్స్ పతాకంపై విజయ్ కిరంగదూర్ ఈ చిత్రాన్ని నిర్మిస్తుండగా.. అజ్నీశ్ లోకనాథ్ సంగీతం అందిస్తున్నారు. ఇక ఈ చిత్రాన్ని కన్నడతో పాటు– తెలుగు, హిందీ, తమిళం, మలయాళం, బెంగాలీ, ఇంగ్లిష్ భాషల్లో విడుదల చేయనున్నారు.

## కమల్, రజనీలతో లోకేశ్ మల్టీస్టారర్ మూవీ

కూలీ సినిమాతో సూపర్ హిట్‌ని అందుకున్న దర్శకుడు లోకేష్ కనగరాజ్ మరో క్రేజీ ప్రాజెక్ట్‌ని ప్రేక్షకుల ముందుకు తీసుకురాబోతున్నట్లు– తెలుస్తుంది. ఇప్పటికే నటుడు కార్తీతో ఖైదీ 2 సినిమాను లైన్‌లో పెట్టిన లోకేష్.. ఈ సినిమా కంటే ముందే మరో బిగ్ ప్రాజెక్ట్‌ను తెరకెక్కించబో తున్నాడని సమాచారం. సూపర్ స్టార్ రజనీకాంత్,



లోకనాయకుడు కమల్ హాసన్‌లతో కలిసి కలిసి లోకేష్ ఒక భారీ మల్టీస్టారర్ చేయబోతున్నట్లు– కోలీవుడ్ మీడియాలో వార్తలు వస్తున్నాయి. ఈ సినిమా కథ విషయానికి వస్తే.. ఇద్దరు వయసు మళ్లిన గ్యాంగ్‌స్టర్ల కథ అని తెలుస్తుంది. ఇద్దరు లెజెండరీ నటుల ఇమేజ్‌కు తగ్గట్టుగా లోకేష్ కనగరాజ్ ఈ కథను సిద్ధం చేశాడని.. ఈ కథకు ఇద్దరు హీరోలు గ్రీన్ సిగ్నల్ ఇచ్చారని సినీ వర్గాల్లో చర్చ జరుగుతోంది. ఇక ఈ చిత్రాన్ని కమల్ హాసన్ సొంత నిర్మాణ సంస్థ అయిన రాజ్ కమల్ ఫిల్మ్స్ ఇంటర్నేషనల్ నిర్మించనుందని సమాచారం. దీనికి సంబంధించి త్వరలోనే ప్రకటన రాబోతుంది.

## ధురంధర్ మూవీ షూట్‌లో ఫుడ్ పాయిజనింగ్



బాలీవుడ్ నటుడు రణ్‌వీర్ సింగ్ నటిస్తున్న ధురంధర్ మూవీ సెట్స్‌లో అపశృతి చోటుచేసుకుంది. కలుషిత ఆహారం తిని దాదాపు 120 మందికి పైగా సినీ కార్మికులు అస్వస్థత గురయ్యారు. దీంతో వీరిని ఆసుపత్రికి తరలించగా.. కార్మికులందరి ఆరోగ్యం స్థిరంగా ఉన్నట్లు– అధికారులు చెప్పారు. ధురంధర్ మూవీ షూటింగ్ కోసం వీరందరూ లేహ్‌కి వచ్చినట్లు తెలుస్తుంది. ఇక ఈ ఘటన జరిగిన ప్రదేశం నుంచి ఆహార శ్యాంపిళ్లను విశ్లేషణ కోసం సేకరించారు. ఫుడ్ పాయిజనింగ్ జరిగినట్లు– ఆస్పత్రి డాక్టర్లు చెబుతున్నారు. రణ్‌వీర్ ప్రధాన పాత్రలో నటిస్తున్న తాజా చిత్రం 'ధురంధర్'. ఈ సినిమాకు నేషనల్ అవార్డు విన్నర్ ఆదిత్య ధర్ దర్శకత్వం వహిస్తున్నాడు. 'ఉరి: ది సర్జికల్ ÷–టస్ట్రైక్' వంటి బ్లాక్‌బస్టర్ తర్వాత ఆదిత్య ధర్ దర్శకత్వం వహిస్తున్న రెండవ చిత్రం ఇది. ఈ చిత్రం 2025 డిసెంబర్ 5న ప్రపంచవ్యాప్తంగా విడుదల కాబోతుండగా.. ప్రస్తుతం శరవేగంగా షూటింగ్ జరుపుకుంటుంది.


## థగ్ లైఫ్ ఫలితం..
# నాన్నను దెబ్బతీయదు
### నటి శృతి హాసన్ కామెంట్స్

అగ్ర హీరోల సినిమాల్లో నటిస్తూ శ్రుతిహాసన్ హిట్‌లను సొంతం చేసుకుంటున్నారు. తాజాగా 'కూలీ' సినిమాతో ప్రేక్షకులను పలకరించి ఆకట్టుకున్నారు. ఇటీవల విడుదలైన ఈ చిత్రం విజయాన్ని అందుకుంది. ఈసందర్భంగా హాలీవుడ్ మీడియాకు ఇచ్చిన ఇంటర్వ్యూలో శ్రుతి తన తండ్రి కమల్‌హాసన్ గురించి పలు ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఆయన ప్రభావం తనపై ఎంతో ఉందన్నారు. నేను కమల్ హాసన్ కుమార్తెగా పరిచయమయ్యాను. కాబట్టి నాపై ఆయన ప్రభావం చాలా ఉంటుంది. నా నటనను ఆయన యాక్టింగ్‌తో పోలుస్తుంటారు. కానీ దానివల్ల నేనెప్పుడూ ఇబ్బంది పడలేదు. ఆయన ఎప్పుడూ నావెంట ఉండడం నా అదృష్టంగా భావిస్తాను. ఇండస్ట్రీలోని ఎంతోమందిలో ఆయన స్ఫూర్తి నింపారు. నాన్న నుంచి ఎన్నో పాఠాలు నేర్చుకోవచ్చు. ఎంత ఎదిగినా ఒదిగిఉండాలని ఆయన దగ్గర నుంచే నేర్చుకున్నాను' అని తెలిపారు. ఇక కమల్ హాసన్ నటించిన 'థగ్‌లైఫ్' మిశ్రమ ఫలితాలను సొంతం చేసుకున్న విషయం తెలిసిందే. దీనిపై శ్రుతిహాసన్ మాట్లాడుతూ.. బాక్సాఫీస్ నంబర్లు కమల్‌హాసన్‌ను ప్రభావితం చేయలేవని తెలిపారు. 'పదేళ్ల క్రితం ఇండస్ట్రీలో ఈ నంబర్ల ప్రస్తావన ఉండేది కాదు. మా నాన్న తన సొంత డబ్బు పెట్టి సినిమా తీసిన సందర్భాలు కూడా ఉన్నాయి. ఆయనది నంబర్ల గురించి ఆలోచించే మనస్తత్వం కాదు. వాటి గురించి పట్టించుకోకుండా తన పని తాను చేసుకుంటారు' అని శ్రుతి హాసన్ వివరించారు.



## థామా హారర్ మూవీలో రష్మిక

స్త్రీ' 'భేదియా', 'ముంజ్యా' లాంటి హారర్ కామెడీ చిత్రాలను తెరకెక్కించిన బాలీవుడ్ టాప్ ప్రొడక్షన్ మాడ్‌డాక్ ఫిలిమ్స్ మరో క్రేజీ సినిమాతో ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. ఈ హారర్ యూనివర్స్‌లో రాబోతున్న తాజా చిత్రం 'థామా'. ఈ సినిమాకు ఆదిత్య సర్పోత్దార్ దర్శకత్వం వహిస్తుండగా.. నేషనల్ క్రష్ రష్మిక మందన్నా, ఆయుష్మాన్ ఖురానా ప్రధనా పాత్రల్లో నటిస్తున్నారు. నవాజుద్దీన్ సిద్ధిఖీ విలన్ పాత్రలో నటించబోతున్నట్లు తెలుస్తుంది. ఈ సినిమా దీపావళి కానుకగా ప్రేక్షకుల ముందుకు రాబోతుండగా.. మూవీ నుంచి టీజర్‌ను విడుదల చేసింది చిత్రయూనిట్. ఈ టీజర్ చూస్తుంటే.. అతీంద్రియ శక్తులతో కూడిన ఓ రొమాంటిక్ చిత్రంగా రాబోతున్నట్లు– తెలుస్తుంది. ఇక ఈ చిత్రంలో రష్మిక తడకా పాత్రలో కనిపించబోతుండగా.. ఆయుష్మాన్ ఖురానా అలోక్‌గా, నవాజుద్దీన్ సిద్ధిఖీ యక్షసాన్‌గా, పరేశ్ రావల్ రామ్ బజాజ్ గోయెల్‌గా కనిపించబోతున్నారు.




# సందేశ సినిమాల్లో నారాయణమూర్తిదే పైచేయి
### నటుడు బ్రహ్మానందం కితాబు

ఆర్.నారాయణమూర్తి స్వీయ దర్శకత్వంలో రూపొందిన చిత్రం 'యూనివర్సిటీ– పేపర్ లీక్'. ఇది ఆగస్టు 22న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ నేపథ్యంలో టీమ్ ప్రెస్‌మీట్ నిర్వహించింది. ఈ కార్యక్రమానికి బ్రహ్మానందం ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈసందర్భంగా ఆర్.నారాయణమూర్తితో తనకున్న అనుబంధాన్ని పంచుకున్నారు. ఈరోజు మన దేశ విద్యావ్యవస్థ మారిపోయింది. అది ఎలా ఉంది అనే అంశంపై తమ్ముడు నారాయణమూర్తి రూపొందించిన గొప్ప చిత్రమిది. నాకు ఆయన 40 సంవత్సరాలుగా తెలుసు. నిరంతరం ప్రజల గురించే ఆలోచిస్తారు. ఈ సినిమా కూడా పేద ప్రజల కోసమే తీశారని అన్నారు. నారాయణమూర్తి ఎన్నో త్యాగాలు చేశారు. ఆయన జీవితం మీకు అంకితం. చివరిశ్వాస



వరకూ మీకోసం కష్టపడుతూనే ఉండాలని కోరుకుంటున్నాను. ఇది ఎంతో అందమైన సినిమా. ఇందులో నిజాలుంటాయి.. బూతులు ఉండవు, జీవితపు లోతులుంటాయి. 'పెద్ద వాళ్లకు కావాలంటే నాలో అమ్మడానికి చాలా ఉన్నాయి.. కిడ్నీ కూడా ఉంది' అంటూ సాగే కొన్ని డైలాగులు వింటే హృదయం కదిలిపోయింది. ఈ సినిమాను అందరూ చూడాలి. అర్థం చేసుకోవాలి. సమాజం బరువు మోసే వ్యక్తి నారాయణమూర్తి. ఆయన ఒక శక్తి అన్నారు. నారాయణమూర్తి చేసినన్ని మంచి పనులు నేను చేయలేదు. చేస్తానో, లేదో కూడా తెలియదు. నాకు తెలిసినప్పటినుంచి ఆయన ఒకేలా ఉన్నారు. అవే చెప్పులు.. అదే ప్యాంటు–షర్ట్.. అదే ఆటో. ఒక్క సినిమా హిట్ అయితే ఈ రోజుల్లో మనం ఎలా ప్రవర్తిస్తున్నామో అందరికీ తెలుసు. 40 సంవత్సరాల కెరీర్‌లో ఎంతోమంది ఎన్నో ప్రలోభాలు పెట్టినా వాటికి తలొంచలేదు. నాకు వెంకటేశ్వరస్వామి అంటే ఇష్టం.. నారాయణమూర్తి అంటే ఇష్టం' అని అన్నారు. ఇక సినిమాను ఉద్దేశిస్తూ.. ఈ దేశాన్ని మళ్లీ బడిలో వేయాలి అని బ్రహ్మానందం చెప్పారు. నారాయణమూర్తి మాట్లాడుతూ.. 'తెలుగు చిత్ర పరిశ్రమలో బ్రహ్మానందం మహానటుడు, మహా జ్ఞాని. అన్నిటికీ మించి మాస్టారు. అందుకే ఈ సినిమాను ఆయనకు చూపించాను. ఆయన వెంటనే నా విజ్ఞప్తిని మన్నించి 'యూనివర్సిటీ'ని చూశారు. నన్ను ఆశీర్వదించారు. ఆయన స్పీచ్ వింటుంటే నాకు ఆనందబాష్పాలు ఆగలేదు' అంటూ భావోద్వేగానికి గురయ్యారు.

### ఇందిరమ్మ ఇళ్ల అవతవకలపై
# విచారణకు ఆదేశం

**హైదరాబాద్,ఆగస్టు19( వెలుతురు):**



హుజుర్‌నగర్ నియోజకవర్గ పరిధిలోని జానపహాడ్ గ్రామంలో నిర్మించిన ఇందిరమ్మ ఇళ్ల బిల్లుల చెల్లింపులో జరిగిన అవకతవకలపై మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సీరియస్‌గా స్పందించారు. అవకతవకల విషయం తన దృష్టికి వచ్చిన వెంటనే సదరు కార్యదర్శి వెంకటయ్యను సస్పెండ్ చేయడంతో పాటు ఏసీబీ కేసు నమోదు చేయాలంటూ జిల్లా కలెక్టర్‌ను మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆదేశించారు. తక్షణమే రంగంలోకి దిగిన జిల్లా కలెక్టర్ తేజస్ నందాలాల్ పవార్ సదరు కార్యదర్శి వెంకటయ్యను సస్పెండ్ చేయడంతో పాటు- ఏసీబీ అధికారులు కేసు నమోదు చేశారు. ఒకటి, రెండు రోజుల్లో వెంకటయ్య అరెస్ట్ అయ్యే అవకాశాలు ఉన్నాయి.

# రాజమహేంద్రి వద్ద గోదావరి ఉరకలు

**- పోటెత్తి ప్రవహిస్తున్న ఉపనదులు**

**రాజమండ్రి,ఆగస్ట19( వెలుతురు):**

ఎగువ ప్రాంతాల్లో నుండి చేరుతోన్న వరదకు గోదావరి ఉప్పొంగుతోంది. రాజమహేంద్రవరం వద్ద నది ఉరకలేస్తుంది. ధవళేశ్వరం వద్ద 10.5 అడుగుల నీటి మట్టం నమోదైంది. దీంతో అధికారులు డెల్టా కాల్వలకు 2,100 క్యూసెక్కులు, సముద్రంలోకి 8.23 లక్షల క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు. మరోవైపు ... భద్రాచలం వద్ద గోదావరి ఉధృతి పెరిగింది. అక్కడ నీటిమట్టం 37.3 అడుగులకు చేరింది. శ్రీరాంసాగర్ ప్రాజెక్టుకు వరద కొనసాగుతోంది. ప్రాజెక్టు ఇన్‌ఫ్లో 1.45 లక్షల క్యూసెక్కులు కాగా.. ఔట్ ఫ్లో 2 లక్షల క్యూసెక్కులుగా ఉంది. ప్రాజెక్టు పూర్తి స్థాయి నీటిమట్టం 1091 అడుగులకు గానూ.. ప్రస్తుతం 1089 అడుగుల నీటిమట్టం ఉంది. పూర్తి స్థాయి నీటి నిల్వ సామర్థం 80.5 టీ-ఎంసీలకు గానూ.. ప్రస్తుతం 73.37 టీ-ఎంసీల నీరు ఉంది. ప్రధాన గేట్ల ద్వారా 1.73 లోల క్యూసెక్కుల నీటిని గోదావరిలోకి విడుదల చేస్తున్నారు. కోనసీమలో వశిష్ఠ, వైనతేయ, గౌతమి, వృద్ధ గౌతమి నదీపాయలు పోటెత్తి ప్రవహిస్తున్నాయి. బూరుగులంక, అరిగెలవారిపేట, ఉడుముడిలంక, జి.పెదపూడిలంక, పెదమల్లంక, ఆనగారిలంక, అయోధ్యలంక, మర్రిమూల ప్రజలు మర పడవల్లో రాకపోకలు సాగిస్తున్నారు. ఏలూరు జిల్లా పోలవరం ప్రాజెక్టు వద్ద గోదావరి భారీగా ప్రవహిస్తోంది. స్పిల్‌వే ఎగువన 31.68 మీటర్లు, దిగువన 23.07 మీటర్ల నీటిమట్టం ఉంది. 48 రేడియల్ గేట్ల ద్వారా 7,92,679 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు.

# అమరావతిపై వైసిపి విష ప్రచారం

**- వర్షం వస్తే గుంతల్లో నీళ్లు రావా అని ప్రశ్న**

**- అమరావతి ప్రాంతంలో పర్యటించిన మంత్రి నారాయణ**



**అమరావతి,ఆగస్టు19( వెలుతురు):**

జగన్ అండ్ కో విష ప్రచారాలు చేస్తే వైసీపీకి వచ్చే ఎన్నికల్లో ఇప్పుడు వచ్చిన ఆ 11 సీట్లను కూడా ప్రజలు ఇవ్వరని మంత్రినారాయణ అన్నారు. నిర్మాణాలు జరిగేటప్పుడు వర్షం వస్తే గుంతల్లోకి నీళ్లు రావా...? అని ప్రశ్నించారు. గుంతల్లోకి నీరు వస్తే ఐకానిక్ భవనాలు మునిగి పోయినట్లేనా? అని నిలదీశారు. పశ్చిమ బైపాస్‌పై బ్రిడ్జి నిర్మించిన దగ్గర మట్టి అడ్డుగా ఉండటంతో నీరు నిలిచిపోయిందని మంత్రి నారాయణ తెలిపారు. ఈ సందర్భంగా వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డిపై మంత్రి నారాయణ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. అమరావతిపై మీ ఏడుపులు ఇకనైనా ఆపాలని హితవు పలికారు. కొండవీటి వాగు ప్రవావాహానికి ఆటంకం వల్ల నీరు నిలిచిపోయిన నీరుకొండ పరిసర ప్రాంతాలను మంత్రి నారాయణ మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా మీడియాతో మంత్రి నారాయణ మాట్లాడారు. పశ్చిమ బైపాస్ రోడ్డుపై బ్రిడ్జి నిర్మాణంతో కొండవీటి వాగు ప్రవాహానికి ఆటంకం ఏర్పడిందని తెలిపారు. బ్రిడ్జి నిర్మాణ సమయంలో మట్టిని అడ్డు వేసి వదిలేయడంతో వాగు ప్రవాహానికి ఇబ్బందులు వచ్చాయని వివరించారు. అడ్డుగా ఉన్న మట్టిని తొలగించడంతో పాటు- వెస్ట్ బైపాస్ రోడ్డుకు రెండు చోట్ల గండ్లు కొట్టి నీరు వెళ్లేలా చూడాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. అది కూడా కేవలం రెండు గ్రామాల పరిధిలో మాత్రమే పొలాల్లో నీరు నిలిచిందని.. మిగతా గ్రామాల్లో వర్షం పడిన కొన్ని గంటల్లోనే నీరు బయటకు వెళ్లిపోయిందని వెల్లడించారు. కొండవీటి వాగు ప్రవాహానికి అడ్డంగా ఉన్న మట్టిని తొలగిస్తున్నామని అన్నారు. కఐ,ఆఉఈ అధికారులు, ఇంజనీర్లు కలిసి కొండవీటి వాగు ప్రవాహానికి అడ్డంగా ఉన్న మట్టిని తొలగించే పనుల్లో ఉన్నారని చెప్పుకొచ్చారు. ఈరోజు రాత్రికి మొత్తం నీరు బయటకు వెళ్లేలా చర్యలు తీసుకున్నామని తెలిపారు. రాజధాని అమరావతి మునిగిపోతుందంటు-న్న వారు ఇక్కడికి వచ్చి చూడాలని.. కారణాలు తెలియకుండా మాట్లాడవద్దని హితవు పలికారు. వైసీపీ నాయకులు నోటికొచ్చినట్లు- మాట్లాడితే ప్రజలు సహించరని మంత్రి నారాయణ హెచ్చరించారు.

# అమ్మవారికి అగ్గిపెట్టెలో పట్టే పట్టుచీర సమర్పణ

**వేములవాడ,ఆగస్టు19( వెలుతురు):**

వేములవాడ రాజరాజేశ్వర ఆలయంలోని శ్రీ పార్వతి అమ్మవారి కోసం సిరిసిల్ల చేనేత కళాకారుడు నల్ల విజయ్ అగ్గిపెట్టెలో ఇమిడే పట్టు- చీరను తయారు చేశారు. ఈ పట్టు- చీరను మంగళవారం నాడు ఆలయ ఇంచార్జి ఈవో రాధాబాయికి అందజేశారు. ప్రతి సంవత్సరం శ్రావణ మాసంలో ఇలా పార్వతి అమ్మవారికి పట్టు-చీరను సమర్పిస్తుంటానని నల్ల విజయ్ ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ పర్యవేక్షకులు శ్రీనివాస్ శర్మ తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలోని ప్రాజెక్టులకు జలకళ

**- ప్రధాన జలాశయాల్లో గేట్లు ఎత్తివేత**

**- ప్రాజెక్టులడ సందర్శనకు పర్యాటకులు రాక**

**హైదరాబాద్,ఆగస్ట19( వెలుతురు):**



తెలంగాణ రాష్ట్రంలో కురుస్తున్న భారీ వర్షాలకు నదులు, కాలువులు పొంగిపోర్లుతున్నాయి. దీంతో ప్రాజెక్టులకు వరద పోటెత్తింది. ఈ మేరకు పలు ప్రాజెక్టుల గేట్లు ఎత్తి దిగువ ప్రాంతాలకు నీటి విడుదల చేస్తున్నారు. ఈ నేపథ్యంలో ఆయా ప్రాజెక్టుల వద్ద పర్యాటకుల సందడి నెలకొంది. ఆ దృశ్యాన్ని చూడటానికి పర్యాటకులు పెద్ద సంఖ్యలో తరలి వెళు_న్నారు. నాగార్జునసాగర్, శ్రీశైలం,జూరాల, తుంగభద్రస సింగూరు వంటి ప్రాజెక్టులకు ప్రజలు తరలివస్తున్నారు. వివిధ ప్రాజెక్టులకు సంబంధించి నీటి విలువ వివరాలను తాజాగా అధికారులు వెల్లడించారు. శ్రీరాంసాగర్ ప్రాజెక్టులో 39 గేట్లు- ఎత్తివేసినట్లు- అధికారులు తెలిపారు. ప్రాజెక్టు నుంచి దిగవ భాగానికి 1.51లక్షల క్యూసెక్కుల నీటిని విడుదల చేసినట్లు- పేర్కొన్నారు. శ్రీశైలానికి 3.29 లక్షల క్యూసెక్కుల ఇన్‌ఫ్లో ఉందని.. చెప్పారు. ఈ మేరకు శ్రీశైలంలో 10, సాగర్‌లో 26 గేట్లు- ఎత్తినట్లు- అధికారులు ప్రకటించారు. మంచిర్యాల ఎల్లంపల్లి ప్రాజెక్టు 35 గేట్లు- ఎత్తి, లక్షా 83 వేల క్యూసెక్కుల నీరు విడుదల చేపినట్లు- పేర్కొన్నారు. అలాగే నిర్మల్, కడెం ప్రాజెక్టు 2 గేట్లు- ఎత్తి, 16 వేల క్యూసెక్కుల నీరు విడుదల చేశారు. మహబూబ్ నగర్ పరిధిలోని జూరాల ప్రస్తుత నీటిమట్టం 317.370 మీటర్లకు చేరుకుందని చెప్పుకొచ్చారు. పూర్తిస్థాయి నీటిమట్టం 318.516 మీటర్లుగా ఉందని పేర్కొన్నారు. దేవరకద్ర మండలం కోయిల్ సాగర్ ప్రాజెక్టుకు వరద తగ్గినట్లు- తెలిపారు. ఒక గేట్ ఎత్తి 750 క్యూసెక్కుల నీటిని విడుదల చేసినట్లు- వెల్లడించారు. నల్లగొండ జిల్లాలోని మూసీ ప్రాజెక్టుకు వరద ప్రవాహం కొనసాగుతున్నట్లు- అధికారులు తెలిపారు. ఈ మేరకు 8 గేట్లు- ఎత్తి దిగువకు 10,279 క్యూసెక్కుల నీటిని విడుదల చేసినట్లు- చెప్పుకొచ్చారు. ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటి మట్టం 642.79 అడుగులుగా ఉందని, ప్రస్తుతానికి 642.79 అడుగుల నీటిమట్టానికి చేరుకుందని చెప్పారు. అలాగే.. పులిచింతల ప్రాజెక్టుకు కూడా భారీగా వరద ప్రవాహం ఉందని పేర్కొన్నారు. 14 గేట్లు- ఎత్తి దిగువకు 4,18,092 క్యూసెక్కులు నీటిని విడుదల చేసినట్లు- వివరించారు. పూర్తిస్థాయి నీటి మట్టం 175 అడుగులు కాగా ప్రస్తుత నీటి మట్టం 167.485 అడుగులుగా ఉందని వెల్లడించారు. జిల్లాలోని మరో భారీ ప్రాజెక్టు అయిన నాగార్జున సాగర్‌కు భారీ వరద కొనసాగుతున్నట్లు- అధికారులు తెలుపుతున్నారు. ఈ నేపథ్యంలో 26 గేట్లు- ఎత్తి దిగువకు 3,98,660 క్యూసెక్కులు నీటిని విడుదల చేసినట్లు- వెల్లడించారు. ప్రాజెక్టు పూర్తి స్థాయి నీటి నిల్వ సామార్థం 312.0450 టీ-ఎంసీలుగా ఉంటే..ప్రస్తుతం 298.12 టీ-ఎంసీలకు చేరుకుందని స్పష్టం చేశారు. సంగారెడ్డి సింగూరు ప్రాజెక్టులోకి కూడా వరద కొనసాగుతుంది. ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటి నిల్వ సామర్థం 29.917 టీ-ఎంసీలుగా ఉంటే.. ప్రస్తుతం 19.534 టీ-ఎంసీలుగా నీటి నిల్వ ఉందని అధికారులు వెల్లడించారు. ఇకపోతే అధిక వర్షాల కారణంగా పెద్దపల్లి జిల్లా అంతర్గాం మండలం శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్టుకు భారీగా వరదనీరు వచ్చి చేరుతుంది. ఎస్.ఆర్.ఎస్.పి ప్రాజెక్టు నుండి అధికంగా వరద నీరు రావటంతో ప్రాజెక్టుకు ఇన్ ఫ్లో పెరిగింది. ఎస్.ఆర్.ఎస్.పి ప్రాజెక్టు నుండి అధికంగా 1,73,578 క్యూసెక్కుల వరద నీరు ప్రాజెక్టుకు వచ్చిచేరుతుంది. కడెం ప్రాజెక్టు నుండి 11 వేల క్యూసెక్కుల వరద నీరు, వర్షం ద్వారా 71 వేల క్యూసెక్కుల నీరు ప్రాజెక్టుకు చేరుతుంది. ఎల్లంపల్లి ప్రాజెక్టు ఇన్ ఎ÷-లో 2,55,707 క్యూసెక్కులు కాగా అధికారులు 35 గేట్లు- తెరిచి 3,46,846 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. ప్రాజెక్టులో 16.7912 టీ-ఎంసీల నీరు నిల్వ ఉంది. గోదావరి పరీవాహక ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచించారు.

# ఎన్టీఆర్ కుటుంబంలో విషాదం

**- జయకృష్ణ భార్య పద్మజ మృతి**

**- నివాళి అర్పించిన చంద్రబాబు తదితరులు**



**హైదరాబాద్,ఆగస్టు19( వెలుతురు):**

నందమూరి వారి ఇంట విషాదం నెలకొంది. ప్రముఖ నటుడు, మాజీ ముఖ్యమంత్రి ఎన్టీఆర్ తనయుడు నందమూరి జయకృష్ణ సతీమణి పద్మజ మరణించారు. మంగళవారం ఉదయం ఆమె మరణించారు. దగ్గుబాటి వెంకటేశ్వరరావుకు పద్మజ స్వయాన సోదరి అవుతారు. పద్మజ మరణ వార్త విని ఏపీ సీఎం చంద్రబాబు నాయుడుతోపాటు- ఆయన కుటుంబం తీవ్ర దిగ్భ్రాంతికి గురయ్యారు. నందమూరి ఫ్యామిలీకి చెందిన వారంతా ఒకొక్కరుగా జయకృష్ణ నివాసానికి చేరుకొంన్నారు. నందమూరి పద్మజ భౌతికకాయానికి ఏపీ సీఎం చంద్రబాబు నివాళులర్పించారు. ఎన్టీఆర్ పెద్ద కుమారుడు నందమూరి జయకృష్ణ సతీమణి పద్మజ అనారోగ్యంతో బాధపడుతూ ఉదయం కన్నుమూశారు. మంగళవారం సాయంత్రం హైదరాబాద్‌లోని జయకృష్ణ నివాసానికి వెళ్లిన సీఎం చంద్రబాబు.. పద్మజ కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా వారితో ఉన్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. మా పెళ్లి విషయంలో జయకృష్ణ, పద్మజ పెద్ద దిక్కుగా ఉండి అన్నీ చూసుకున్నారు. ఇంట్లో అందరూ యంగ్‌స్టర్స్‌గా ఉంటే మా అత్తగారి తర్వాత ఆవిడే కుటుంబ పెద్దగా అందరితో కలుపుగోలుగా ఉండేవారు. అనారోగ్యంతో ఆమె మృతి చెందడం చాలా బాధేస్తోంది. అందరికంటే జయకృష్ణ గారికి తీరని లోటు-. ఎన్టీఆర్ కుటుంబంలో మొదట నాకు పరిచయం జయకృష్ణగారితోనే. నేను సినిమాటోగ్రఫీ మంత్రిగా ఉన్నప్పుడు.. ఎగ్జిబిటర్‌గా ఆయన నా దగ్గరికి వచ్చే వారు. ఆ తర్వాత ఎన్టీఆర్ గారిని కలవడం.. అవన్నీ జరిగాయి. అన్ని విషయాలు ముందుండి ఆలోచించింది జయకృష్ణే. ఆయన కుటుంబానికి అందరం అండగా ఉంటాం అని చంద్రబాబు తెలిపారు. మంత్రి నారాలోకేశ్, భువనేశ్వరి, బాలకృష్ణ ఇక కటుఉంబ సభ్యులంతా నివాళి అర్పించారు.

# తక్షణమే కేబుల్ వైర్లు కట్ చేయండి

**- ప్రమాదకారక కేబుళ్లను లేకుండా చూడాలి**

**- అధికారులకు డిప్యూటి సిఎం భట్టి ఆదేశం**

**హైదరాబాద్,ఆగస్టు19( వెలుతురు):**



విద్యుత్ స్తంభాలపై కేబుల్ వైర్లను యుద్ధప్రాతిపదికన తొలగించాలని ఉపముఖ్య మంత్రి భట్టి విక్రమార్క అధికారులను ఆదేశించారు. ఇటీవల రాష్ట్రంలో పలుచోట్ల టీవీ, ఇంటర్నెట్ కేబుళ్ల (వైర్లు) ఏర్పాటులో నిర్లక్ష్యంతో విద్యుత్ ప్రమాదాలు చోటుచేసుకున్నాయి. తాజాగా హైదరాబాద్ రామంతాపూర్‌లో ఐదుగురి మృతికి రోడ్డుకు అడ్డంగా లాగిన కేబుల్ తెగి విద్యుత్‌లైనుపై పడటమే కారణమని విద్యుత్ పంపిణీ సంస్థ (డిస్కం) అధికారులు ప్రభుత్వానికి నివేదిక ఇచ్చారు. దీంతో మంగళవారం విద్యుత్ శాఖ ఉన్నతాధికారులతో భట్టి సమీక్షా నిర్వహించారు. అనుమతులు లేకుండా ఎలాంటి విద్యుత్ కనెక్షన్లు ఉన్నా వెంటనే తొలగించాలన్నారు. కేబుల్ వైర్లు తొలగింపునకు ఏడాది సమయం ఇచ్చినా ఆపరేటర్లు స్పందించలేదన్నారు. వారి నిర్లక్ష్యం వల్ల ప్రజల ప్రాణాలు పోతున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ క్రమంలో అధికారులతో సమీక్షించిన భట్టి వరుస ఘటనలపై ఆందోళన వ్యక్తం చేశారు. ప్రమాదాలకు కారకంగా ఉన్న కేబుల్ వైర్లను కట్ చేయాలన్నారు.

# పెట్రో,డీజిల్ పైపన్నులు ఎత్తేయాలి

**- గ్యాస్ ధరలను వెంటనే తగ్గించాలి**

**- చేనేతపై 5శాతం జిఎస్టీ పూర్తిగా ఎత్తేయాలి**

**- జిఎస్టీ కౌన్సిల్ భేటీ సందర్భంగా కెటిఆర్ బహిరంగ లేఖ**

**హైదరాబాద్,ఆగస్టు19( వెలుతురు):**




ఈ నెల 20న జీఎస్టీ కౌన్సిల్ సమావేశం జరగనున్న నేపథ్యంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కేంద్రానికి బహిరంగ లేఖ రాశారు. జీఎస్టీ స్లాబ్ రద్దు లేదా మార్పు అంటూ కేంద్రం గత వారం రోజులుగా ప్రచారం చేసుకుంటుంది. వీటి ద్వారానే ప్రజల జీవితాల్లో నిజమైన దీపావళి వస్తుంది అంటూ ప్రాపగాండ చేస్తుంది. గత పుష్కరకాలంగా లక్షల కోట్ల రూపాయలు పెంచిన పెట్రోల్, డీజిల్, ఎల్పిజి రేట్ల రూపంలో ప్రజల నుంచి దోచుకుంది. ఒక వైపు ప్రతి నెల వేలాది రూపాయాలు పెట్రోల్, ఎల్పిజి, డీజిల్ రూపంలో భారం మోపుతూ.. జిఎస్టి స్లాబ్ మార్పు వలన కేవలం పదుల రూపాయల భారం తగ్గిస్తామంటూ ప్రచారం చేసుకుంటున్నారు. ధరల తగ్గింపుపైన చిత్తశుద్ధి ఉంటే.. దానికి ప్రాథమిక కారణమైన పెట్రో ధరలను తగ్గించాలి అని కేటీఆర్ డిమాండ్ చేశారు. పెట్రోల్, డీజిల్ తగ్గితే రవాణా భారం తగ్గి.. దాదాపు అన్ని వస్తువుల ధరలు తగ్గుతాయి. పెట్రోల్, డీజిల్, ఎల్పిజిపైన పన్నులు తగ్గించి.. సెస్సులను పూర్తిగా ఎత్తివేసి మీ చిత్తశుద్ధి నిరూపించుకోండని అన్నారు. చేనేతపై జీఎస్టీని పూర్తిగా రద్దు చేయాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. జీఎస్టీ కౌన్సిల్ సమావేశం సందర్భంగా కొన్ని కీలకమైన ప్రజా సమస్యలను మీ దృష్టికి తీసుకురావాలన్న ఉద్దేశంతో ఈ బహిరంగ లేఖ రాస్తున్నానని అన్నారు. గతంలో తెలంగాణ రాష్ట్ర మంత్రిగా, ఇప్పుడు బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా ప్రజల పక్షాన మా వాదనను వినిపించడం మా కర్తవ్యంగా భావిస్తున్నాను అని కేటీఆర్ పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రంలో నేతన్నల సంక్షేమానికి కేసీఆర్ గారి నేతృత్వంలోని బీఆర్ఎస్ ప్రభుత్వం ఎనలేని ప్రాధాన్యత ఇచ్చింది. ప్రజల అభిప్రాయాలను ఏ కోశానా పట్టించుకోని మోడీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం చేనేత వస్త్రాలపై 5శాతం జీఎస్టీ విధించింది. చేనేత వస్త్రాలపై ఇప్పుడున్న 5 శాతం జీఎస్టీని కూడా పూర్తిగా రద్దు చేయాలని మరోసారి నేను బీఆర్ఎస్ పక్షాన డిమాండ్ చేస్తున్నాను.జీఎస్టీలోని 12 శాతం స్లాబ్‌ను రద్దు చేసి, పేద, మధ్యతరగతి ప్రజలకు ఏదో మేలు చేస్తున్నట్లు- కేంద్ర ప్రభుత్వం ప్రచారం చేసుకోవడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాము. ఇది ప్రజలను మభ్యపెట్టే మరో 'జుమ్లా' తప్ప మరొకటి కాదు. మొత్తం జీఎస్టీ పరిధిలోని 22 లక్షలకోట్లకు పైగా వచ్చే ఆదాయంలో ఈ 12 శాతం స్లాబ్ వాటా కేవలం 5 శాతం మాత్రమే. ఇంత నామమాత్రపు వాటా ఉన్న స్లాబ్‌ను రద్దు చేసి,అందులోని వస్తువులను వేరే స్లాబుల్లోకి మార్చి దేశ ప్రజలందరినీ ఉద్ధరించినట్లు- మోడీ ప్రభుత్వం చెప్పుకోవడం హాస్యాస్పదంగా కనిపిస్తుంది. గత దశాబ్ద కాలంగా పాలు, పెరుగు, పప్పు, ఉప్పు లాంటి నిత్యావసరాలపై కూడా జీఎస్టీ విధించి సామాన్యుడి నడ్డి విరిచింది మీ బీజేపీ ప్రభుత్వం. ఇంతేకాదు పెట్రోల్, డీజిల్, ఎల్పీజీ ధరలను అడ్డగోలుగా పెంచి లక్షల కోట్ల రూపాయల భారాన్ని ప్రజలపై మోపింది. ఈ పాపాలను కప్పిపుచ్చుకోవడానికే ఇప్పుడు స్లాబ్ రద్దు అంటూ లీకులు ఇస్తూ ప్రచారం చేసుకుంటున్నారని మండిపడ్డారు. గత పన్నెండేళ్లుగా బీజేపీ పాలనలో విపరీతంగా పెరిగిన ధరలతో దేశ ప్రజలు అల్లాడిపోతున్నారు. పేదలు, మధ్యతరగతి ప్రజల సంపదను లూటీ చేస్తున్న ఈ భారాన్ని తగ్గించకుండా, జీఎస్టీలో నామమాత్రపు మార్పులు చేయడం తో ప్రజలకు ఒరిగే ప్రయోజనం శూన్యం. పెంచిన పెట్రో, ఎల్పీజీ ధరలను తగ్గిస్తేనే రవాణా భారం తగ్గి ఆటోమెటిక్ గా ధరాభారం తగ్గుతుంది. ఇక పెట్రో ధరలను పన్ను రూపంలో కాకుండా సెస్సుల రూపంలో పెంచడం మీరు తీసుకున్న మరో అప్రజాస్వామిక నిర్ణయం అనడంలో ఎలాంటి సందేహం లేదు. పన్నుల రూపంలో పెంచితే వచ్చిన ఆదాయంలో రాష్ట్రాలకు వాటా ఇవ్వాల్సి వస్తుందన్న అక్కసుతో పెట్రో రేట్లను సెస్సుల రూపంలో పెంచి మీరు రాష్ట్రాలను ఆర్థికంగా దెబ్బకొట్టాలని చూశారు. బలమైన రాష్ట్రాలు ఉంటేనే బలమైన కేంద్రం ఉంటుందన్న సమాఖ్య స్ఫూర్తిని మరిచి మీరు వ్యవహరించారు. అందుకే పెట్రో, ఎల్పీజీ రేట్లను తక్షణమే తగ్గించడంతో పాటు- సెస్సులను పూర్తిగా ఎత్తివేయాలని డిమాండ్ చేస్తున్నట్లు పేర్కొన్నారు.

Edited, Printed, Published and Owner by BAKKA YADAIAH, Published & Printed at SRI SHANTHI PUBLICCATIONS H.No. 7-2-31/221/2, S.V. Colony, Bairamalaguda, Saroornagar, Mdl.R.R. DIST, Telangana-79. EDITORG BAKKA YADAIAH, R.N.I. TEL TEL /2019 / 78609. Cell:91773 87328, Email: velthurunewspaper@gmail.com